మన సమగ్ర ప్రజావాణి

RNI NO:TGTEL/25/A5443

తెలుగు డైలీ

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY








రాజన్న సిరిసిల్ల | శుక్రవారం | 22.05.2026 | సంపుటి : 01 | సంచిక : 136 | పేజీలు : 12 | వెల : 2/-

RAJANNA SIRICILLA | FRIDAY | 22.05.2026 | Volume : 01 | Issue : 136 | Pages : 12 | Cost : 2/-


# ఎబోలా వైరస్ విజృంభణ

- ఇండియా-ఆఫ్రికా సమిట్ వాయిదా
- ఎయిర్‌పోర్ట్‌లో అడ్వయిజరీ జారీ



**న్యూఢిల్లీ, మే 21:** ఆఫ్రికాలో ఎబోలా వైరస్ విజృంభిస్తోంది. ముఖ్యంగా కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ వంటి దేశాల్లో పరిస్థితి తీవ్రంగా ఉంది. ఈ పరిణామాల నడుమ దిల్లీ వేదికగా ఈ నెల 28-31 తేదీల మధ్య జరగాల్సిన 'ఇండియా- ఆఫ్రికా ఫోరమ్ సమిట్' వాయిదా పడింది. భారత్, ఆఫ్రికన్ యూనియన్ మిగతా2లో...

# కార్మికులకు ప్రభుత్వం శుభవార్త

● కనీస వేతనాలు అమలుకు నిర్ణయం ● కేబినేట్ సబ్‌కమిటీ నిర్ణయాలకు ఆమోదం ● లబ్దిపొందనున్న 1.11 కోట్ల మంది కార్మికులు ● బండి తనయుడు భగీరథను పోలీసులే అరెస్ట్ చేశారు ● కెటిఆర్ ఇంకా ప్రభుత్వంలోనే ఉన్నాడన్న భ్రమలో ఉన్నారు ● మీడియా సమావేశంలో సిఎం రేవంత్



**హైదరాబాద్, మే 21:** కార్మికులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. కనీస వేతనాలను పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర సచివాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి కీలక విషయాలను వెల్లడించారు. కార్మికుల కనీస వేతనాలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని సీఎం రేవంత్ తెలిపారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో 1.11 కోట్ల మంది కార్మికులు నష్టపోయా రని.. అందుకే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో కేబినెట్ సబ్ కమిటీని నియమించామని అన్నారు. సబ్ కమిటీ నివేదించిన అంశాలపై చర్చించి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం తరఫున శుభాకాంక్షలు. కార్మికులను నాలుగు కేటగిరీలుగా చేశాం. అన్‌స్కిల్డ్, సెమీ స్కిల్డ్, స్కిల్డ్, హైలీ స్కిల్డ్‌గా విభజించాం. వర్క్ జోన్లను మూడు భాగాలుగా విభజించాం. జోన్-1లో మున్సిపల్ కార్పొరేషన్స్, మిగతా2లో...



# తెలుగు రాష్ట్రాల్లో నిప్పుల వాన

**ఎండల తీవ్రతతో రికార్డు ఉష్ణోగ్రతలు**

**పిడుగురాళ్లలో 48.1 ముత్తారంలో 46.5 డిగ్రీలు నమోదు**

**హైదరాబాద్/విజయవాడ, మే 2:** ఎండలు ఠారెత్తిస్తున్నాయి. ఎండల తీవ్రతతో తెలుగు రాష్ట్రాలు నిప్పుల కుంపటిని తలపిస్తున్నాయి. ఏపీ, తెలంగాణలో ఉష్ణోగ్రతలు మరింత పెరిగాయి. అంతకంతకూ ఎండ తీవ్రత పెరిగిపోయి రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ప్రజలు బయటకు అడుగుపెట్టాలంటేనే బాబోయో ఎండ అనే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఆకాశం నుంచి నిప్పుల వర్షం కురిపిస్తున్నాడా అన్నట్లుగా ఉష్ణోగ్రతలు మిగతా2లో...

# కొనుగోలు కేంద్రాల్లో మరణమృదంగం

రైతులు పిట్టల్లా రాలుతున్నా ధాన్యం కొనరా

ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడండి సిఎం గారు

23న జరిగే కేబినేట్ భేటీలో అయినా చర్చించండి

సిఎం రేవంత్‌కు కెటిఆర్ బహిరంగ లేఖ



2లో

# మణుగూరు-రామగుండం రైల్వే లైన్‌కు ఆమోదం

● రూ. 5,818.45 కోట్ల భారీ అంచనా వ్యయంతో నిర్మాణం

● మారుమూల గిరిజన పల్లెలకు పట్టనున్న మహర్దశ


● రైల్వే ప్రాజెక్టులపై అశ్వినీ వైష్ణవ్‌తో కిషన్ రెడ్డి చర్చ



**న్యూఢిల్లీ, మే 21** తెలంగాణలో రవాణా రంగాన్ని సరికొత్త ఎత్తుకు తీసుకెళ్లేలా కేంద్ర ప్రభుత్వం మరో శుభవార్త చెప్పింది. రాష్ట్రంలో ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న కీలకమైన మణుగూరు-రామగుండం కొత్త రైల్వే లైన్ ప్రాజెక్టుకు ప్రధాని నరేంద్ర మోదీ సర్కార్ అధికారికంగా ఆమోదముద్ర వేసింది. దాదాపు రూ. 5,818.45 కోట్ల భారీ అంచనా వ్యయంతో నిర్మించతలపెట్టిన ఈ ప్రాజెక్టును పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యం పద్ధతిలో చేపట్టనున్నారు. ఈ కొత్త లైన్ అందుబాటులోకి వస్తే తెలంగాణలోని మారుమూల గిరిజన ప్రాంతాలకు రైల్వే సౌకర్యం మిగతా2లో...

# రూపాయి పతనంపై ఆర్‌బిఐ దిద్దుబాటు

అధికారులతో గవర్నర్ మల్హోత్రా మంతనాలు



2లో

# ఘనంగా సరస్వతీ పుష్కరాలు ప్రారంభం

**కాళేశ్వరం, మే 21:** సరస్వతీ నది అంత్య పుష్కరాలు వైభవంగా ఆరంభమయ్యాయి. గురువారం ఉదయం కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీశంకర విజయేంద్ర సరస్వతి స్వామి, మంత్రులు శ్రీధర్‌బాబు, కొండా సురేఖ పుష్కరాలను ప్రారంభించారు. వీరంతా తొలుత పుష్కరస్నానం ఆచరించి ప్రారంభంచారు. పుష్కరాలకు వచ్చే భక్తుల కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున ఏర్పాట్లు చేసింది. ప్రభుత్వం ప్రత్యేక

మిగతా2లో...

కంచి పీఠాధిపతి విజయేంద్రసరస్వతి రాక

పుణ్యస్నానాలు ఆచరించిన మంత్రులు సురేఖ, శ్రీధర్ బాబు



# విజయ్ కేబినేట్‌లో కొత్తగా 23మందికి చోటు

- ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు మంత్రి యోగం

**చెన్నై, మే 21:** తమిళనాడు ముఖ్యమంత్రి, టీవీకే పార్టీ అధినేత విజయ్ తన కేబినెట్‌ను విస్తరించారు. కొత్తగా 23 మంది ఎమ్మెల్యేలు నేడు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. 21 మంది టీవీకే ఎమ్మెల్యేలతో పాటు మిత్రపక్షం కాంగ్రెస్‌కు చెందిన మిగతా2లో...



# దేశం కోసం ప్రాణాలర్పించిన మహానేత

● సాంకేతికతను దేశానికి పరిచయం చేసిన రాజీవ్

● రాజీవ్‌కు నివాళి అర్పించిన సిఎం రేవంత్



**హైదరాబాద్, మే 21:** దేశం కోసం ప్రాణాలర్పించిన మహా నాయకుడు రాజీవ్‌గాంధీ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా సచివాలయం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి సీఎంతో పాటు కాంగ్రెస్ నేతలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. సాంకేతిక విప్లవాన్ని దేశానికి అందించిన గొప్ప దార్శనికుడు అని కొనియాడారు. 'కంప్యూటర్, ఐటీ, టెలికామ్‌లను దేశానికి తీసుకువచ్చింది ఆయనే. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు తెచ్చారు. రాహుల్‌గాంధీ కుటుంబం దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసింది.

మిగతా2లో...



# బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు

- 119 నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జిల నియామకం

**హైదరాబాద్, మే 21** బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కోసం కేసీఆర్ ఇన్‌ఛార్జిలను ప్రక టించారు. డిజిటల్ పక్రియలో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు జరగనుంది. 119 నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జిలను బీఆర్ఎస్ అధినేత నియమించారు. నియోజకవర్గాల ఇన్‌ఛార్జిలకు తెలంగాణ భవన్‌లో ఐటీ నిపుణులతో డిజిటల్ శిక్షణ మిగతా2లో...

# హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా గోవధ

● గోవధ నిషేధ చట్టాలు ఉల్లంఘనలు కోకొల్లలు

● బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు



**హైదరాబాద్, మే 21:** తెలంగాణలో గోవధ నిషేధ చట్టాలు ఉల్లంఘనకు గురవుతున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా హైదరాబాద్‌లో గోవుల అక్రమ రవాణా, వధ జరుగుతోందని అన్నారు. చట్టాలు ఉన్నప్పటికీ కొందరు కావాలనే వాటిని ఉల్లంఘిస్తున్నారని ఆయన మండిపడ్డారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా గోవధ జరుగుతోందని రాంచందర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

మిగతా2లో...

# తెలుగు రాష్ట్రాల్లో నిప్పుల వాన

(మొదటి పేజీ తరువాయి)

రోజురోజుకూ రికార్డు స్థాయిలో పెరుగుతున్నాయి. గురువారం రాష్ట్రంలో పలుచోట్ల రికార్డు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఏపీలో అత్యధికంగా పిడుగురాళ్లలో 48.1, తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా ముత్తారంలో 46.5, సూర్యాపేట జిల్లా మునగాలలో 46.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మార్కాపురం జిల్లా కనిగిరిలో అత్యధికంగా 48.3 డిగ్రీలు నమోదు కాగా, కృష్ణా జిల్లా కంకిపాడులో 47.7 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఏలూరు జిల్లా చింతలపూడిలో 47.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు, పల్నాడు జిల్లా అచ్చంపేటలో 47.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు, ఎన్టీఆర్ జిల్లా నందిగామలో 47.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు, ఎన్టీఆర్ జిల్లా కంచికచర్లలో 46.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు, బాపట్ల జిల్లా ఇంకొల్లులో 46 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యాయి. ఏపీలోని వేటపాలెం (బాపట్ల), నందివాడ (కృష్ణా)ల్లో 47.6 డిగ్రీలు, ఎన్టీఆర్ జిల్లా తొర్రగుడిపాడు, ప్రకాశం జిల్లా అద్దంకిలో 47.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఏలూరు జిల్లా అల్లిపల్లిలో 47.3 డిగ్రీలు, నందనమారెళ్ల (మార్కాపురం)లో 46.6, కూనవరం (పోలవరం)లో 46.5, కావలి (శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు)లో 46.4, తెనాలి (గుంటూరు)లో 46 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

రాష్ట్రంలోని 18 జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణశాఖ అధికారులు తెలిపారు. 20 జిల్లాల్లోని 200 మండలాల్లో 44 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సోమవారం వరకు ఎండల తీవ్రత కొనసాగనుందని అధికారులు తెలిపారు. తెలంగాణ లోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లిలో 46.4, మహబూబాబాద్ జిల్లా కురవిలో 46.3, ఆదిలాబాద్ జిల్లా జైనథ్‌లో 46.2, సిద్దిపేట జిల్లా అక్కన్నపేట్‌లో 46.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలోని 20 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 46 డిగ్రీలు దాటాయి. భానుడి భగభగలతో జనం ఇంటి నుంచి కాలు బయట పెట్టడానికి భయపడుతున్నారు. ఏమైనా అత్యవసర పరిస్థితి ఎదురైనా ఎండలకు హడలిపోతున్నారు. గత వారం నుంచి ఉదయం మొదలు కొని సాయంత్రం వరకూ తీవ్రమైన ఉక్కపోతతో పాటు సెగలు కక్కే ఎండే కనిపిస్తూ ఉండటంతో సాధారణమైన పనులు చేసుకోవడానికి ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. వృద్ధులు, అనారోగ్య సమస్యలు ఉన్నవారు ఈ ఎండలకు ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారు. ఏసీలు ఉన్న వారు ఏసీ చాటను, ఫ్యాన్లు ఉన్నవారు ఫ్యాన్ల మాటునే సేద తీరుతూ ఊపిరి పీల్చుకుంటున్నారు. సాయంత్రం ఆరు దాటితే గానీ ఎండ తీవ్రత తగ్గకపోవడంతో ఈ ఎండల నుంచి ఎప్పుడు ఉపశమనం పొందుతామా అని ఎదురుచూస్తున్నారు ప్రజలు.

# కొనుగోలు కేంద్రాల్లో మరణమృదంగం

**హైదరాబాద్, మే 21:** పంట కొను గోళ్ల సంక్షోభంపై ఎన్నాళ్లీ మొద్దునిద్ర ముఖ్యమంత్రి గారూ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. కేబినెట్ మీటింగ్‌లోనైనా కళ్లు తెరవండి అని హితవు పలికారు. రైతుల ప్రాణాలు పోతున్నా.. పంటలు కొనరా..? కొనుగోలు కేంద్రాల్లో కుప్పకూ లుతున్నా కనికరించరా అని మండిపడ్డారు. ధాన్యం తగలబెట్టుకుంటున్నా తండ్లాట తీర్చరా అని ప్రశ్నించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. కొనుగోలు కేంద్రాల్లో ఈ మరణమృదంగ మేంటని సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. రాష్ట్రంలో రోడ్డెక్కని రైతు లేడు.. రాస్తారోకో జరగని రహదారి లేదని అన్నారు. ఇవాళ బూతులు తిడుతున్న రైతులే.. రేపు వాతలు పెడతారని హెచ్చరించారు. కాంటా పెట్టని కాంగ్రెస్ సర్కారుకు రైతు చేతిలోనే కౌంట్ డౌన్ మొదలైందని అన్నారు. రైతుకు రక్షణగా కేసీఆర్ అమలుచేసిన ఒక్కో పథకానికి గత రెండేన్నరేళ్లుగా పాతరేసిన మీరు మీ చేతకాని తనంతో అన్నదాత వెన్నువిరిచారు. ఇవాళ మీ అరాచక పాలన ఆనవాళ్లు పరాకాష్టకు చేరాయి. అష్టకష్టాలు పడి పండించిన పంటను కొనే దిక్కులేక రెండునెలలుగా రైతులు కొనుగోలు కేంద్రాల్లో ఆర్తనాదాలు చేస్తున్నారు. చేతకాని మీ సర్కారు నిర్వాకం వల్ల తెలంగాణ వ్యాప్తంగా ఏ మూలన చూసినా ఈరోజు రైతులు నిత్యం ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలతో హోరెత్తిస్తున్నారు. పంట అమ్ముకుందామనే ఆశతో వచ్చిన రైతులు రోజుల తరబడి పడిగాపులు పడలేక కొనుగోలు కేంద్రాల్లోనే గుండెపగిలి కుప్పకూలుతున్నా మీ సర్కారుకు చీమకుట్టినట్టు కూడా లేదు. 70 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టడంలో మీకున్న శ్రద్ధలో ఒక్క శాతం రైతులపై పెట్టి ఉంటే ఈ దుస్థితి వచ్చేది కాదన్నారు. మీ కుర్చీని కాపాడుకోవడానికి ఢిల్లీకి మూటలు మోయడం తప్ప రైతులు తెచ్చిన ధాన్యాన్ని కొనాలన్న సోయి మాత్రం మీలో కనిపించడం లేదు. ఇప్పటికే కొనుగోలు కేంద్రాల వద్ద దాదాపు పదిమంది రైతులు వడదెబ్బకు తోడు సర్కారు చేసిన ద్రోహానికి తమ నిండు ప్రాణాలు కోల్పోయారు.

ధాన్యం కుప్పలు మీ అసమర్థతకు ప్రత్యక్ష సాక్ష్యాలు. విలువైన భూములను తెగనమ్మి వేలకోట్లు దోచుకోవాలన్న ఉత్సాహం తప్ప రైతుల పంటలను కొనాలన్న ధ్యాస మీలో ఏమాత్రం కనిపించడం లేదు. వరంగల్ నుంచి ఖమ్మం దాకా అనేక జిల్లాల్లోని కొనుగోలు కేంద్రాల్లో రోజుకు కనీసం ఒక్కటంటే ఒక్క లారీ లోడ్ కూడా ఎత్తడం లేదు. చివరికి గన్నీ బ్యాగు కోసం రైతులే 50 రూపాయల చొప్పున డిపాజిట్ చేసే దుస్థితి తెచ్చినందుకు మీరు, మీ ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలి. అన్నదాతలు అడుగడుగునా పడిగాపులు పడుతుంటే వాటిని వదిలేసి, పర్యాటక వారోత్సవాలు నిర్వహించాలన్న మీ సర్కారుకు ప్రాధాన్యతలే కాదు, చివరికి పోయి కూడా లేదని తేలిపోయింది. కేసీఆర్ హయాంలో మూడు నెల ముందు నుంచే పంటల కొనుగోలు ప్రణాళికలను పకడ్బందీగా అమలుచేసేవారు.

గన్నీ బ్యాగుల నుంచి మొదలుకుని రైతుల ఖాతాల్లో పంట డబ్బులు సకాలంలో జమ అయ్యేదాకా నిరంతర సమీక్షలతో పర్యవేక్షించేవారు.

కొనుగోలు కేంద్రాల్లో అకాల వర్షాల నుంచి తమ పంటను కాపాడుకునేందుకు చివరికి టార్పాలిన్లు కూడా సమకూర్చలేని మీ కాంగ్రెస్ సర్కారు ఉండి రైతులకు ఏం ప్రయోజనం అన్నారు.

రాష్ట్రమంతా రైతుల నిరసనలు హోరెత్తుతున్న ఈ తరుణంలో 23న నిర్వహించే కేబినెట్ సమావేశంలోనైనా లెంపలేసుకుని దిద్దుబాటు చర్యలు చేపట్టండని కెటీఆర్ తన లేఖలో కోరారు.

# కార్మికులకు ప్రభుత్వం శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

జోన్-2లో మున్సిపాలిటీలు, జోన్-3లో గ్రామీణ ప్రాంతాలను తీసుకుని కనీసవేతనం నిర్ణయించాం అన్నారు. అన్‌స్కిల్డ్ కేటగిరీలో కనీస వేతనాన్ని రూ.12,750 నుంచి రూ.16 వేలకు పెంచాం. సెమీ స్కిల్డ్ కేటగిరీలో రూ.13,152 నుంచి రూ.17 వేలకు.. స్కిల్డ్ కేటగిరీలో రూ.13,772 నుంచి రూ.18,500కు పెంచాం. హైలీ స్కిల్డ్ కేటగిరీలో రూ.14,607 నుంచి రూ.20 వేలకు పెంచాం. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో 1.11 కోట్ల మంది కార్మికులకు మేలు జరుగుతుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం జూన్ 1, 2026 నుంచి అమలవుతుందని అన్నారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత మొదటిసారిగా కార్మికుల సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయం ఇది. గత ప్రభుత్వం తన బాధ్యతను వదిలేసింది. మా ప్రభుత్వం బాధ్యతతో వారి ప్రయోజనం కోసం నిర్ణయం తీసుకుంది. కార్మిక నాయకుడంటే వెంకటస్వామి గుర్తొస్తారు. ఆయన వారసుడిగా మంత్రి వివేక్ వెంకటస్వామి.. కార్మికుల సంక్షేమం కోసం మంచి నిర్ణయం తీసుకున్నారు. యువతకు నేను ఒకటే సూచన చేస్తున్నా. ఐటీ, అమెరికా అనే ఆలోచనను వీడండి. ఉద్యోగాలు రాని, ఉపాధి అవకాశాలు లేని చదువులు వ్యర్థం. సాంకేతిక నైపుణ్యంతో జర్మనీ, జపాన్, సింగపూర్ లాంటి ఇతర దేశాల్లో అనేక అవకాశాలు ఉన్నాయి. అందుకే రాష్ట్ర ప్రభుత్వం స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి యువతను ప్రోత్సహిస్తోంది. ఆ దిశగా యువత దృష్టి సారించాలని సూచించారు. ప్రజా సమస్యలను, దేశాల మధ్య యుద్ధాన్ని బీజేపీ, ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం రాజకీయ కోణంలో చూస్తోంది. అందుకే ఎన్నికలు అయిపోగానే పెట్రోల్, డీజిల్ ధరలను రోజుకోసారి పెంచుతున్నారు. మా ప్రభుత్వం ప్రతి అంశాన్నీ దీర్ఘకాలిక దృష్టితో చూస్తుంది. అందుకే కార్మికుల కనీస వేతనం పెంపుపై నిర్ణయం తీసుకున్నాం. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ 80 శాతం పూర్తయింది. ఇంకా 20 శాతం మిగిలి ఉంది. ఆ పక్రియ కూడా త్వరలోనే పూర్తి చేస్తాం. బీఆర్ఎస్ నేతలు మానవత్వం మరిచిపోయి వ్యవహరిస్తున్నారు. రైతుల విషయంలో శవ రాజకీయాలు చేయాలని చూస్తున్నారు. రాజకీయాల కోసం మరీ ఇంత దిగజారి వ్యవహరిస్తారా?. నిజంగా రైతులపై ప్రతిపక్షాలకు చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు.

పోక్సో కేసులో బండి భగీరథ్‌ను పోలీసులే అరెస్ట్ చేశారని స్పష్టం చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ తన కుమారుడిని అప్పగించి ఉంటే తమ ఇంట్లోనే అప్పగించి ఉండేవారు. పోక్సో కేసులో ఏదో సాధించినట్లు బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారు. రాజకీయాలు చేయాలనుకుంటే ఎన్నికల్లో ఓడించాలి.. అంతేకాని దిగజారి ప్రవర్తించొద్దు. కేటీఆర్ బావమరిది ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్ దొరికినా నోటీసు ఇచ్చి విచారించాం. బండి భగీరథ్ విషయంలోనూ నోటీసులు ఇచ్చి విచారణ చేస్తున్నాం. పోక్సో కేసులో పోలీసులు ప్రొసీజర్ ప్రకారమే వ్యవహరిస్తున్నారు. కేటీఆర్ ఇంకా కల్వకుంట రాజ్యాంగంలోనే ఉన్నానని అనుకుంటున్నారని అంటూ ఎద్దేవా చేశారు.

# మణుగూరు-రామగుండం రైల్వే లైన్‌కు ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

దక్కడంతో పాటు, ప్రముఖ పుణ్యక్షేత్రాలకు వెళ్లే భక్తులకు పెద్ద ఉపశమనం లభించనుంది. మొత్తం 207.8 కిలోమీటర్ల పొడవున నిర్మించనున్న ఈ సరికొత్త రైల్వే లైన్ మంథని, భూపాలపల్లి, తాడ్వాయి, గోపాలరావుపేటలతో పాటు ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర జరిగే మేడారం మీదుగా వెళ్లనుంది. ప్రస్తుతం మణుగూరు నుండి రామగుండం వెళ్లాలంటే భద్రాచలం రోడ్ (కొత్తగూడెం), కాజీపేట మీదుగా చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోంది. కానీ, ఈ కొత్త లైన్ పూర్తయితే మణుగూరు-రామగుండం మధ్య ఏకంగా 90 కిలోమీటర్ల దూరం తగ్గనుంది. దీనివల్ల ప్రయాణికులకు సమయం, డబ్బు భారీగా ఆదా అవుతాయి. మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరతో పాటు, భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి వెళ్లే భక్తులకు కనెక్టివిటీ మరింత సులభతరం కానుంది. ఈ ప్రాజెక్ట్ ముఖ్యంగా ములుగు, పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని వెనుకబడిన మారుమూల గిరిజన ప్రాంతాలకు ఒక పెద్ద వరంగా మారబోతోంది. దశాబ్దాలుగా రైలు ముఖం చూడని ఎన్నో గ్రామాలకు ఈ లైన్ ద్వారా రైల్వే కనెక్టివిటీ లభిస్తుంది. కేవలం ప్రయాణికులకు మాత్రమే కాకుండా, ఈ ప్రాంతంలో లభించే బొగ్గు, ఖనిజాలు, ఎరువులు , ఇతర పారిశ్రామిక సరుకు రవాణాకు ఈ రైల్వే లైన్ అత్యంత కీలకంగా మారనుంది. దీనివల్ల సింగరేణి బొగ్గు గనుల రవాణా మరింత వేగవంతం కానుంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు పనులను వేగంగా పూర్తి చేసేందుకు రైల్వే శాఖ సరికొత్త ప్లాన్ సిద్ధం చేసింది. డీపీఆర్ తయారీ, భూసేకరణ, వివిధ ప్రభుత్వ శాఖల నుండి అనుమతులు తీసుకునే బాధ్యతలను రైల్వే శాఖ చూసుకుంటుంది. అయితే, ప్రాజెక్ట్ నిర్మాణం , నిధుల సమీకరణ పనులను ప్రైవేట్ భాగస్వామ్య సంస్థకు అప్పగిస్తారు. ఈ ప్రాజెక్ట్ టైమ్‌లైన్ ప్రకారం.. మొదటి ఏడాదిలో పూర్తిగా భూసేకరణ పక్రియను పూర్తి చేసి, ఆ తర్వాత నాలుగు సంవత్సరాల్లో అంటే మొత్తం ఐదేళ్ల వ్యవధిలో ఈ కొత్త రైల్వే లైన్‌ను అందుబాటులోకి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇదిలావుంటే కేంద్ర రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్‌ను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గురువారం ఢిల్లీలో కలిశారు.

# హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా గోవధ

(మొదటి పేజీ తరువాయి)

గోమాత రక్షణ కోసం శాంతియుతంగా పనిచేస్తున్న గోరక్షకులు, బీజేపీ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేస్తున్నారని రాంచందర్ రావు ఆరోపించారు. గోరక్షకులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, అరెస్టు చేసిన కార్యకర్తలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తమ కార్యకర్తలపై విధించిన బైండోవర్ చర్యలను వెంటనే రద్దు చేయాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో గోవుల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ప్రత్యేక తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా రాంచందర్ రావు సూచించారు. గోవధకు పాల్పడే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

పక్షపాత ధోరణిని విడిచిపెట్టి చట్టాన్ని అందరికీ సమానంగా అమలు చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు విజ్ఞప్తి చేశారు. గోమాత హిందువుల జీవన విధానంలో పవిత్రమైన భాగమని, పండుగల పేరుతో గోవధ చేస్తే సహించబోమని హెచ్చరించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే శక్తులపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని కోరారు.

ఈ సందర్భంగా తెలంగాణలో గోవధ నిరోధక చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టయిన తమ కార్యకర్తలను వెంటనే విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

# ఎబోలా వైరస్ విజృంభణ

(మొదటి పేజీ తరువాయి)

కలిసి ఈమేరకు నిర్ణయం తీసుకున్నట్లు విదేశాంగశాఖ వెల్లడించింది. కొత్త తేదీలను పరస్పర సంప్రదింపుల ద్వారా ఖరారు చేస్తామని తెలిపింది. ఆఫ్రికాలోని కొన్ని ప్రాంతాల్లో ప్రజారోగ్యానికి సంబంధించి విపత్కర పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సమస్య పరిష్కారానికి ఆఫ్రికా సీడీసీ, సంబంధిత సంస్థలకు మద్దతు ఇచ్చేందుకు భారత్ సిద్ధంగా ఉందని విదేశాంగశాఖ పేర్కొంది. మరోవైపు.. ఎబోలా వైరస్ వ్యవహారంలో దిల్లీ ఎయిర్‌పోర్టు అధికారులు కీలక అడ్వైజరీ జారీ చేసిన విషయం తెలిసిందే. కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ నుంచి వచ్చే ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జ్వరం, తలనొప్పి, నీరసం, కండరాల నొప్పులు తదితర సమస్యలు కనిపిస్తే వెంటనే ఎయిర్‌పోర్టు వైద్యసిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎబోలా కారణంగా ఇప్పటివరకు 139 మంది మృతి చెందారు. దాదాపు 600 అనుమానిత కేసులను గుర్తించారు. కాంగోలో వైరస్ వ్యాప్తిని ఎదుర్కొనేందుకు తమకు మరింత సామగ్రి, సిబ్బంది అవసరమని అధికార వర్గాలు, సహాయక బృందాలు కోరాయి. మొదటి మరణం నమోదైన బునియా ప్రాంతానికి దాదాపు 20 టన్నుల సహాయ సామగ్రిని తరలించినప్పటికీ.. ఐసొలేషన్ గదుల కొరత కారణంగా వైద్యులు సాధారణ వార్డుల్లోనే ఎబోలా అనుమానిత రోగులకు చికిత్స అందిస్తున్నారు.

# రూపాయి పతనంపై ఆర్‌బిఐ దిద్దుబాటు

**ముంబయి, మే 21:** రూపాయి విలువను స్థిరీకరించడానికి, వడ్డీ రేట్ల పెంపుతో సహా అందుబాటులో ఉన్న అన్ని ప్రత్యామ్నాయ మార్గాలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) పరిశీలిస్తోందని సంబంధిత అధికారులను ఉద్దేశించి 'బ్లూమ్‌బెర్గ్' గురువారం ఒక నివేదికలో వెల్లడించింది. రూపాయి పతనాన్ని అడ్డుకునేందుకు, తదుపరి కార్యాచరణపై చర్చించేందుకు గవర్నర్ సంజయ్ మల్హోత్రాతో సహా ఆర్‌బీఐ ఉన్నతాధికారులు వరుస అంతర్గత సమావేశాలు నిర్వహించినట్లు ఈ నివేదిక పేర్కొంది. గడిచిన బుధవారం నాటి ట్రేడింగ్‌లో రూపాయి అంతర్గతంగా 96.95 వద్ద రికార్డు స్థాయి కనిష్టానికి పడిపోయింది. ఆ తర్వాత కోలుకుని డాలర్‌తో పోలిస్తే 96.86 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్లో డాలర్ ఇండెక్స్ బలంగా ఉండటం, ముడి చమురు ధరలు అధికంగా కొనసాగడంతో డాలర్లకు డిమాండ్ విపరీతంగా పెరిగింది. ఈ పరిణామాల వల్లే రూపాయి విలువ చారిత్రక కనిష్ట స్థాయికి పడిపోయి, కొత్త ముగింపు రికార్డును నమోదు చేసింది. అయితే, గురువారం ఉదయం ట్రేడింగ్‌లో రూపాయి తన సర్వకాలిక కనిష్ట ముగింపు స్థాయి నుండి 41 పైసలు పుంజుకుని అమెరికా డాలర్‌తో పోలిస్తే 96.45కు చేరుకుంది. ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్‌లో డాలర్‌తో పోలిస్తే రూపాయి 96.25 వద్ద బలంగా ప్రారంభమై, ఆ తర్వాత స్వల్పంగా తగ్గి 96.45 వద్ద ట్రేడయ్యింది. బుధవారం నాటి ముగింపు ధర 96.86తో పోలిస్తే ఇది 41 పైసల రికవరీని సూచిస్తోంది.

# విజయ్ కేబినేట్‌లో కొత్తగా 23మందికి చోటు

(మొదటి పేజీ తరువాయి)

ఇద్దరు ఎమ్మెల్యేలకు మంత్రివర్గంలో చోటుదక్కింది. జాతీయ మీడియా కథనాల ప్రకారం, తనకు మద్దతిచ్చిన కాంగ్రెస్‌తో పాటు ఐయూఎమ్ఎల్, వీసీకే పార్టీలకు కూడా సీఎం విజయ్ కేబినెట్ బెర్తు ఆఫర్ చేశారు. అయితే, మరికొంతకాలం తరువాత ఐయూఎమ్ఎల్, వీసీకేలు కేబినెట్‌లో చేరే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. సీపీఐ, సీపీఎంలను కూడా సీఎం విజయ్ మంత్రివర్గంలోకి ఆహ్వానించినట్టు మంత్రి ఆధవ్ అర్జున తెలిపారు. వీసీకే చీఫ్ తోల్ తిరుమావళన్ మంత్రివర్గంలో చేరాలని తాము ఆశిస్తున్నట్టు కూడా పేర్కొన్నారు. మే 10న జరిగిన ప్రమాణస్వీకారంలో విజయ్‌తో పాటు 9 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన విషయం తెలిసిందే. ఇక తమిళనాడు కేబినెట్‌లో గరిష్ఠంగా 35 మంది మంత్రులకు అవకాశం ఉంది. తాజాగా 23 ఎమ్మెల్యేలు మంత్రులుగా చేరడంతో మంత్రి వర్గం సంఖ్య 32కు చేరింది. దీంతో, మరో ముగ్గురు ఎమ్మెల్యేలకు మంత్రివర్గంలో చోటుదక్కే ఛాన్స్ ఉంది.

# దేశం కోసం ప్రాణాలర్పించిన మహానేత

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ సమాజం సోనియాగాంధీ కుటుంబానికి ఎంతో రుణపడి ఉంది. సోనియా సాహసోపేత నిర్ణయంతోనే తెలంగాణ సాకారమైంది. మహిళా రిజర్వేషన్ల అమలు బిల్లులో మోదీ సర్కార్ కుయుక్తులు పన్నింది. మహిళా రిజర్వేషన్ల బిల్లుకు డీలిమిటేషన్‌తో లింక్ పెట్టారు. ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి.. మహిళా బిల్లును ఎన్డీఏ ప్రభుత్వం మళ్లీ పార్లమెంట్‌లో పెట్టాలని సీఎం డిమాండ్ చేశారు. దేశంలో సాంకేతికతను తీసుకొచ్చిన గొప్ప దార్శనీకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. దేశంలో మహిళా రిజర్వేషన్లు తీసుకొచ్చారని తెలిపారు. సరళీకృత విధానాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లిన గొప్ప దార్శనీకుడు రాజీవ్ అని చెప్పు కొచ్చారు. సోనియా గాంధీ సాహసోపేత నిర్ణయంతోనే తెలంగాణ కల సాకారమైందని సీఎం అన్నారు. తెలంగాణకు గాంధీ కుటుంబంతో అవినాభావ సంబంధం ఉందన్నారు. అది కుటుంబ సంబంధం కంటే ఎక్కువని తెలిపారు. తెలంగాణ ఉన్నంత వరకు ప్రజలు గాంధీ కుటుంబాన్ని గుర్తు చేసుకుంటారని అన్నారు. రాజీవ్ గాంధీ స్ఫూర్తితో చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లు తీసుకురావాలన్నారు. మహిళా రిజర్వేషన్ల ముసుగులో రాజకీయాలు చేయాలనుకుంటే సహించేది లేదని హెచ్చరించారు. రాజీవ్ గాంధీ స్ఫూర్తితో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సీఎంతో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు... రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు దానం నాగేందర్, అంజన్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వనున్నారు. సభ్యత్వ నమోదు కోసం డిజిటల్ యాప్‌ను రూపొందించారు. తెలంగాణ భవన్‌లో శిక్షణ తర్వాత.. పార్టీ జిల్లా కార్యాలయాల్లో పార్టీ ప్రధాన కార్యదర్శులు, నియోజకవర్గాల ఇన్‌ఛార్జిల ఆధ్వర్యంలో శిక్షణ శిబిరాలను నిర్వహించనున్నారు. పోలింగ్ బూత్‌కు ఇద్దరు చొప్పున వారం రోజుల పాటు శిక్షణ శిబిరాలు నిర్వహించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. డిజిటల్ సభ్యత్వ నమోదు శిక్షణ పూర్తయిన తర్వాత.. సభ్యత్వ పునరుద్ధరణను కేసీఆర్ ప్రారంభించనున్నారు.

# ఘనంగా సరస్వతీ పుష్కరాలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

చొరవ చూపి తొలిసారి అంత్య పుష్కరాలు నిర్వహిస్తోంది. వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని అసౌకర్యం కలగకుండా భారీ టెంట్లు, కూలర్లు సైతం ఏర్పాటు చేశారు. సరస్వతీ ఘాట్‌తోపాటు ప్రధాన ఘాట్ వద్ద స్నానాలు ఆచరించేవారు దుస్తులు మార్చుకొనేందుకు తాత్కాలిక గదులను 300కు పైగా ఏర్పాటు చేశారు. నదిలో లోతులోకి వెళ్లకుండా భద్రతా చర్యల్లో భాగంగా తాళ్లతో హద్దులు ఏర్పాటు చేశారు. జూన్ 1 వరకు ప్రతిరోజు సాయంత్రం హారతి ఉంటుంది. అంత్య పుష్కరాలకు భక్తులు పెద్దసంఖ్యలో వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు ఒడిశా, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి భక్తులు వస్తారని అధికారులు చెబుతున్నారు. ప్రాణహిత, గోదావరి నదుల్లో అంతర్వాహిణిగా సరస్వతి నది ప్రవహిస్తున్న ప్రాంతంగా కాళేశ్వరం ప్రసిద్ధి చెందింది. దేశంలో సరస్వతి నది ఉన్నది ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్, రెండోది కాళేశ్వరంలోనే. అక్కడ కుంభమేళా నిర్వహించటం ఆనవాయితీ. కాగా, తెలంగాణలో తొలిసారి అంత్య పుష్కరాలకు సైతం ప్రాధాన్యమిచ్చి ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయటం విశేషం. ఆది పుష్కరాల్లో నది స్నానం ఆచరించటం.. పితృతర్పణాలు ఇవ్వడం ఎలా ఫలితాలొస్తాయో.. అంత్య పుష్కర సమయంలోనూ ఆయా కార్యక్రమాలతో అవే ఫలితాలుంటాయని పండితులు చెబుతున్నారు.

# ఘనంగా ప్రారంభమైన సరస్వతి అంత్య పుష్కరాలు

- భక్తులతో కిటకిటలాడిన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర క్షేత్రం
- పుష్కర స్నానాలకు తండోపతండాలుగా తరలివస్తున్న భక్తజనం





**మంథని నియోజక వర్గం, మే 21 ప్రజావాణి:**పుష్కరాల తొలి రోజు గురువారం ఉదయం 5.43 గంటలకు పవిత్ర సంగమంలో తొలి పుష్కర స్నానం నిర్వహించబడింది. ఈ పుణ్యస్నానాన్ని కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వాములు, ఐటి పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దంపతులు, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ధార్మిక సలహాదారు గోవింద హరి తదితరులు ఆచరించారు. అలాగే భూపాలపల్లి, రంగారెడ్డి నియోజకవర్గాల శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, మల్ రెడ్డి రంగారెడ్డి పుష్కర స్నానంలో పాల్గొన్నారు. పుష్కరాల సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చి పవిత్ర స్నానాలు ఆచరిస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేపట్టింది. భద్రత, పారిశుధ్యం, తాగునీరు, వైద్య సేవలు, రవాణా వంటి అన్ని సదుపాయాలు ఏర్పాటు చేశారు. ఈ పుణ్యకాలంలో భక్తులు సౌకర్యవంతంగా, సురక్షితంగా పుష్కర స్నానాలు నిర్వహించుకునేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నా యని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.

# పెద్దపల్లి రైల్వే స్టేషన్‌లో యూరియా బస్తాల అన్‌లోడింగ్ పరిస్థితులను పెద్దపల్లి డిసిపి బి.రామ్ రెడ్డి పరిశీలించారు




**మన సమగ్ర ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి మే 21:**వరి, మొక్కజొన్న రవాణా కోసం లారీలు ఎక్కువగా వినియోగించబడుతున్నందున యూరియా రవాణాకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని గుర్తించారు. రైతులకు యూరియా సరఫరా ఆగకుండా ఉండేందుకు రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు మరియు లారీ అసోసియేషన్ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ధాన్యం రవాణా మరియు యూరియా సరఫరా రెండూ సమన్వయంతో కొనసాగించాలని సూచించారు. హమాలీల కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రారంభించారు. అయితే “ఏది సత్యం” అనే ప్రశ్నకు వస్తే --- ఈ ప్రకటనలో చెప్పిన విషయాలు అధికారిక పోలీస్ పత్రికా ప్రకటన రూపంలో ఉన్నాయి. కానీ ఇందులో పేర్కొన్న సమస్యలు (లారీ కొరత, యూరియా రవాణా ఇబ్బందులు) నిజంగా ఎంత తీవ్రంగా ఉన్నాయో తెలుసుకోవాలంటే రైతులు, లారీ యజమానులు, వ్యవసాయ శాఖ అధికారులు చెప్పే వివరాలు కూడా చూడాలి. రవాణా ఇబ్బందులు ఉన్నాయనే విషయం పరిస్థితుల ఆధారంగా ఉండొచ్చు, ఎందుకంటే కొనుగోలు సీజన్‌లో లారీ డిమాండ్ పెరగడం సాధారణమే.

# అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తాం

- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి






**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**ప్రతి అర్హులైన పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించే దిశగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం సత్తుపల్లిలోని ఎంఆర్ గార్డెన్స్‌లో సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి మండలా లకు సంబంధించి రెవెన్యూ, గృహ నిర్మాణం, అటవీ భూముల సమస్యల అంశాలపై నిర్వహించిన రెవెన్యూ సదస్సు కార్యక్రమం లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అండగా నిలిచే ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలు ఎన్నుకున్నారని అన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావిస్తూ ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, గురుకులాల్లో డైట్ ఛార్జీలు, కాస్మొటిక్ ఛార్జీల పెంపు వంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చెప్పారు. గత పాలకులు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టినా, సంక్షేమాన్ని ఆపకుండా రైతును రాజుగా చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం వచ్చిన మొదటి సంవత్సరంలోనే 72 వేల ఉద్యోగాలు కల్పించామని, త్వరలో కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేస్తామని పేర్కొన్నారు. 22 వేల 500 కోట్ల రూపాయ లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, ఇప్పటివరకు 1.25 లక్షల ఇండ్లు పూర్తయ్యాయని, జూన్ నాటికి మరో లక్ష ఇండ్లు పూర్తవుతాయని తెలిపారు. జూన్ 2న ఇందిరమ్మ ఇండ్ల రెండవ విడత ప్రారంభమవుతుందని వెల్లడించారు. ఇల్లు నిర్మించుకుంటున్న పేదల ఖాతాల్లో నేరుగా ఐదు లక్షల రూపాయల సహాయం జమ చేస్తున్నామని, ప్రతి సోమవారం నిర్మాణ పురోగతి ఆధారంగా నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు. పాలేరు ప్రజాదర్బార్‌లో వచ్చిన 22 వేల దరఖాస్తుల్లో 9,500 దరఖాస్తులు గృహాలకు సంబంధించినవేనని చెప్పారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పాలన కొనసాగిస్తున్నామని తెలిపారు. అటవీ-రెవెన్యూ సరిహద్దు వివాదాలు, రెవెన్యూ శాఖలో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. ధరణి కారణంగా ఏర్పడిన భూములకు సంబంధించిన సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. బేతుపల్లి, నారాయణపురం పరిసర గ్రామాల్లోని భూములను అధికారులు సర్వే చేసి, పొజిషన్‌లో ఉన్న అర్హులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందించాలని ఆదేశించారు. రుద్రాక్షపల్లి, బుగ్గపాడు, వెంకటగిరి, తదితర గ్రామాల్లో ఉన్న అటవీ-రెవెన్యూ సరిహద్దు వివాదాలను వర్షాకాలం లోపు జాయింట్ సర్వే ద్వారా పరిష్కరించాలని సూచించారు. ఇసుక, మట్టి వంటి చిన్న చిన్న కారణాలతో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఇబ్బందు లకు గురిచేయవద్దని అధికారులను ఆదేశించారు. ముల్కపల్లిలో కొత్త ఇసుక రీచ్ మంజూరు చేశామని, అక్కడి నుంచి నాణ్యమైన ఇసుక సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ప్రభుత్వ అధికారులు ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించే విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని, న్యాయబద్ధమైన ప్రతి సమస్య పరిష్కారం తన బాధ్యత అని మంత్రి హామీ ఇచ్చారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో గ్రామాలకు కనీస స్థాయిలో కూడా ఇండ్లు మంజూరు కాలేదన్నారు. గతంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు కూడా రోడ్లు, విద్యుత్, డ్రైనేజీ వంటి మౌళిక వసతులకు ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాతే కల్పించామని తెలిపారు. మొదటి విడతలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి, వాటిలో 1,500 ఇండ్ల గృహప్రవేశాలు నిర్వహించామని, రాష్ట్రం లోనే ఇందిరమ్మ పథకం అమలులో సత్తుపల్లి నియోజకవర్గం ముందంజలో ఉందన్నారు. జూన్ 2 నుంచి ఇందిరమ్మ ఇండ్ల రెండవ విడత ప్రారంభమవుతుందని చెప్పారుఅటవీ శాఖ అధికారులు చిన్న, చిన్న అంశాలకు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఈ విధానం మారాలని అన్నారు. చంద్రాయపాలెం, బుగ్గపాడు, రామచంద్రపురం, ఏరుగట్ల గ్రామాలలో అటవీ-రెవెన్యూ శాఖలు సంయుక్త సర్వే నిర్వహించి రైతులకు పట్టాలు అందించాలని, నారాయణపురం గ్రామంలోని ఆర్ఎస్ఆర్ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసిపి వసుంధర యాదవ్, సత్తుపల్లి ఎఫ్.డి.ఓ. స్నేహలత, సత్తుపల్లి మునిసిపల్ చైర్ పర్సన్ రెహానా బేగం, ఏఎంసి లు నీరజా ప్రభాకర్, ఆనంద్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచు లు, వార్డు మెంబర్లు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిర నిర్వహణ





**మన ప్రజావాణి మే 21 తొర్నల్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి**సంగారెడ్డి జిల్లా మనూర్ మండల్ తొర్నల్ గ్రామ పరిధిలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామానికి చెందిన వృద్ధులు, మహిళలు, యువకులు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. వైద్య సిబ్బంది కంటి సంబంధిత సమస్యలను పరిశీలించి అవసరమైన వారికి సూచనలు అందించారు. శిబిరంలో పాల్గొన్న వారికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన మందులు కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంగమేశ్వర్ పాటిల్, ఉప సర్పంచ్ వినోద అంబోజి, మాజీ సర్పంచ్ సంగారెడ్డి పాటిల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లికార్జున్ పాటిల్ మైనార్టీ నాయకులు ఖాలేద్, కేకే నర్సింలు, హోటల్ శివరాజ్, నిజంధర్ రెడ్డి, హఫీజ్ పుండ్లిక్, శర్మప్ప, నూర్ మియా గ్రామ ప్రజలు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ ఇలాంటి వైద్య శిబిరాలు తరచుగా నిర్వహించాలని కోరారు. గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు మరియు వైద్య సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కన్నాల జెడ్పీహెచ్ఎస్‌లో అంగన్‌వాడీ, మాతృ కమిటీల ఉమ్మడి సమావేశం



**మంథని నియోజక వర్గం, మే 21, ప్రజావాణి:** కన్నాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం అంగన్‌వాడీ మరియు మాతృ కమిటీ సభ్యుల ఉమ్మడి అవగాహన సమావేశం జరిగింది. ప్రధానోపాధ్యాయులు ఎన్. హరి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సర్పంచ్ జి. గట్టయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇన్‌ఛార్జ్ హెచ్ఎం కె. శ్రీనివాస్ పర్యవేక్షణలో సమావేశం నిర్వహించారు. విద్యార్థుల సంఖ్య పెంపు, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యపై గ్రామస్థుల్లో అవగాహన పెంపు అంశాలపై చర్చించారు. కొత్త అడ్మిషన్లు పెంచేందుకు సమిష్టిగా కృషి చేయాలని, డిజిటల్ విద్య, వసతులు, మధ్యాహ్న భోజన పథకం గురించి ప్రతి ఇంటికి తెలియజేయాలని నిర్ణయించారు. పిల్లల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది, తల్లులు సమన్వయంతో పని చేసి పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది, మాతృ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పినపాక ఎమ్మెల్యే పాయం.వెంకటేశ్వర్లు గారిని మర్యాదపూర్వం కలిసిన ఉప్పుసాక రెవిన్యూ గ్రామపంచాయతీ సర్పంచ్ వరస.మంగమ్మ గారు, ఉప సర్పంచ్ పోదాం సుధాకర్ గారు



**బూర్గంపహాడ్ మండలం/ప్రజావాణి ప్రతినిధి/మే 21,.**బూర్గంపాడు మండలం ఉప్పుసాక గ్రామపంచాయతీ సర్పంచ్ వర్ష మంగమ్మ గారు తన పాలకవర్గం సభ్యుల బృందం తో కలిసి ఎమ్మెల్యే పాయం గారిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం కలిశారు. ఈ సందర్భంగా పంచాయతీలో నెలకొన్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని సర్పంచ్ ఎమ్మెల్యేగారి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే పినపాక పట్టినగర్ నుండి ఉప్పుసాక మరియు పాండురంగాపురం వెళ్లే ప్రధాన రహదారి బీటీ రోడ్డు సమస్యను పరిష్కరించాలని కోరారు. పంచాయతీలో రోడ్లు మరియు డ్రైనేజీ వ్యవస్థనకు సంబంధించి నిధులు మంజూరు చేయాలని సర్పంచ్ కోరారు. అలాగే పంచాయతీలోని అన్ని గ్రామాలలో మిగిలిన పోడు భూమి సమస్యను పరిష్కరించాలని, సాగుదారులకు పట్టాలు ఇప్పించడంలో చొరవ చూపాలని కోరారు. పూర్తిగా గిరిజన ప్రాంతమైన ఉప్పుసాక గ్రామపంచాయతీకీ నిధులు మరింత పెంచాలని కోరారు. సర్పంచ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గారిని శాలువాతో ఘనంగా సత్కారించరు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ త్వరలోనే ఈ సమస్యలన్నీటికి పరిష్కరిస్తానాని ప్రజా ప్రభుత్వంలో ఎవరు కూడా అధైర్య పడవద్దు అని సర్పంచ్ గారికి హామీ యిచ్చి, భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వర్ష మంగమ్మ గారు, ఉపసర్పంచ్ పోదాం సుధాకర్ గారు, బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వరస లక్ష్మయ్య గారు వార్డ్ మెంబర్లు కొరస.వెంకటేశ్వర్లు గారు, అజ్మీరా బాబురావు గారు, బొల్లి రామకృష్ణ గారు,, మడకం.అరుణ గారు, మడవి భీమరాజు గారు తదితరులు పాల్గొన్నారుద

# ఉపాధి హామీ కూలీలకు ఓ ఆర్ ఎస్ పాకెట్ల పంపిణీ

- గ్రామ సర్పంచ్ ఎరవెల్లి కృష్ణవేణి నరేష్ రావు.



**మన ప్రజావాణి. మంతిని ప్రతినిధి.** మంతిని మండలం దుబ్బ పల్లి గ్రామంలోని ఉపాధి హామీ కూలీలకు ఈరోజు గ్రామ సర్పంచ్ ఎరవెల్లి కృష్ణవేణి నరేష్ రావు ఓ ఆర్ ఎస్ పాకెట్లను అందజేశారు సర్పంచ్ మాట్లాడుతూ ఎండలు బాగా దంచి కొడుతున్నాయి మీరు ఉదయము ఆరు గంటలకు వచ్చి 10 గంటల ఇళ్లలోకి వెళ్లిపోవాలని అన్నారు ఎండల కారణంగా వడ దెబ్బ తగిలి ప్రాణాలు పోయే పరిస్థితి ఉందని అన్నారు ప్రాణాలు కాపాడుకోవాలని ఇంటికి వెళ్లిన తర్వాత బయటకు వెళ్లకూడదని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎరవెల్లి నరేష్ రావు మేటు రాజేందర్ ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు

# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి

- రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి నివాళులర్పించారు



**మన ప్రజావాణి మే 21 జోగిపేట్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** ఈరోజు మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి వర్ధంతి సందర్భంగా అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో జోగిపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో రాజీవ్ గాంధీ చిత్ర పటానికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో అందోల్ జోగిపేట మున్సిపల్ చైర్మన్ సోమిరెడ్డి కృష్ణారెడ్డి వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు) మాజీ ఎంపీటీసీ డాకూరి వెంకటేశం, మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లయ్య కౌన్సిలర్లు జ్యోతి ప్రదీప్ గౌడ్, రామకృష్ణ, మాజీ కౌన్సిలర్ సురేందర్ గౌడ్, కౌన్సిలర్ శశిరేఖ అనిల్, ఊర్మిళ దుర్గేష్, మేఘరాణి సైలని, కల్పన నాగరాజు, కోఆప్షన్ సభ్యులు జీషన్ పిట్ల భాగ్య లక్ష్మి లక్ష్మన్, ప్రవీణ్ కుమార్, ముంతాజ్ భేగం అక్బర్, ఆత్మ కమిటి సభ్యులు తుడుం యాదయ్య, చిట్యాల మధు, మాజీ కౌన్సిలర్ రంగ సురేష్, శరత్ బాబు, సునీల్ కుమార్, డాకూరి శ్రీనివాస్ గుర్రం కృష్ణ లక్ష్మి నారాయణ, వీరేష్, అశోక్, చోటుఖాన్, నజీర్ భాయ్, రాజు, బండల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# నాచుపల్లి సొసైటీలో జీలుగ విత్తనాలు పంపిణీ.

**నసురుల్లాబాద్ మే 21 (ప్రజావాణి)** నస్రుల్లాబాద్ మండల పరిధిలో నాచుపల్లి గ్రామంలో గురువారము వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ ఆవరణంలో రైతులకు జిలుగ విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఈవో ఆయన మాట్లాడుతూ. జిలుగ విత్తనాలు కావలసిన రైతులు ఆధార్ కార్డు. పట్టా పాస్ బుక్ సొసైటీ కి తీసుకువచ్చి సబ్సిడీ జిలుగ విత్తనాలకు తీసుకోవాలని సూచించారు. ఉదయం 10 గంటల నుండి విత్తనాలు ఇవ్వడం జరుగుతుంది. 50% సబ్సిడీ కింద 30 కేజీల బ్యాగు రూపాయలు2462. ఒక్క బ్యాగు మూడు ఎకరాలకు సరిపోతుంది.. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు సీఈఓ రైతులు తదితరులు పా,ల్గొన్నారు

శుక్రవారం,
మే 22, 2026
ప్రజావాణి
తెలుగు డైలీ



# అంగరంగ వైభవంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు జరపాలి ఉద్యమకారుల ఫోరం



**ప్రజావాణి మిర్యాలగూడ మే 21:** మిర్యాలగూడ:జూన్ 2వ తేదీన నిర్వహించనున్న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా జరపాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు కోరారు.గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఉద్యమకారుల ఫోరం నాయకులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారుఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు ఖాజా హామీదుద్దీన్, తెలంగాణ ఉద్యమ నాయకులు మారం శ్రీనివాస్, మహమ్మద్ అస్లాం, మాలోతు దశరథ నాయక్, బంటు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రతినిధులు ఎమ్మెల్యేతో ఆవిర్భావ వేడుకలపై చర్చించారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున ఉద్యమంలో పాల్గొన్న ముఖ్య నాయకులను, ఉద్యమకారులను సన్మానించాలని వారు కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను, ఉద్యమంలో పాల్గొన్న నాయకుల త్యాగాలను నేటి తరానికి గుర్తు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఉద్యమ ఫోరం నాయకులు మంద సైదులు, చీదళ్ల సత్యనారాయణ, ఇక్బాల్, లింగయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధనతి వేడుకలు



**మన సమగ్ర ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 21** భారతరత్న, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా పెద్దపల్లి పట్టణంలో ఘనంగా నివాళులర్పించారు. దేశ యువతకు ఆదర్శప్రాయుడిగా నిలిచిన రాజీవ్ గాంధీ భారతదేశంలో ఐటీ రంగానికి పునాదులు వేసి సాంకేతిక విప్లవానికి నాంది పలికారని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.గురువారం పెద్దపల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద గల గాంధీ విగ్రహం సమీపంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు కలిసి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన ఆశయాలను స్మరించుకుంటూ సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో భూతగడ్డ సంపత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, సయ్యద్ మస్రత్, కౌన్సిలర్లు అమరేష్, పాగాల శ్రీకాంత్, తూముల సుభాష్ రావు, నదీమ్, మంథని నర్సింగ్, మూలుగురి కమల్, ఆదిల్ ఖాన్, సల్మాన్, పూదరీ మహేందర్, క్రాంతి కుమార్, అమీరిశెట్టి సతీష్, మందల సత్యనారాయణ, శ్రీమాన్, నరేంద్ర చారి, దేవరకొండ రాజు, దేవనంది దేవరాజు, తిరి రాజు, ముంజ రమేష్, సతీష్, భాష తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు.



**ముదిగొండ మే 21 ప్రజావాణి:** ముదిగొండ మండల పరిధిలోని కమలాపురం గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇలవల పుల్లారెడ్డి మాతృమూర్తి ఇలవల రోశమ్మ గారి దశ దిన కర్మ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొని, వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రానైట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పాటిబండ్ల యుగేంధర్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పల్లిపాటి క్రిష్ణ, వల్లూరి భద్రారెడ్డి స్థానిక కమలాపురం గ్రామ సర్పంచ్ పందిరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# అందోల్ జోగిపేట్ మున్సిపల్ కమిషనర్ ను కలిసిన కౌన్సిలర్ ఊర్మిళ దుర్గేష్

- 14వ వార్డు లో ఉన్నటువంటి పనుల నిర్మాణా భాగంలో నిధుల మంజూరు కొరకు



**మన ప్రజావాణి మే 21 జోగిపేట్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** అందోల్ మండల్ జోగిపేట పట్టణంలో 14వ వార్డు లో పలు అభివృద్ధి పనుల మరియు నిర్మాణ దిశలో భాగంగా ఈ రోజు వార్డు కౌన్సిలర్ అందోల్ జోగిపేట్ మున్సిపల్ కమిషనర్ రవీందర్ కు మూడు ప్రాముఖ్యమైన పనుల నిర్మాణశీ గురుంచి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. 1. నల్ల పోచమ్మ దేవాలయ నిర్మాణం మరియు అంబేద్కర్ రాజనర్సింహా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మారమ్మత్తులు 2. బాబా నగర్ కాలనీలో మూడు బోర్లు మరియు సత్యసాయి కాలనీలో ఒక బోరు వేయడం 3. కాలనీలో 35 విద్యుత్ స్తంభాలు వేసి లైటింగ్ ఏర్పాటు చేయడం. కాలనీలో ఇట్టి సమస్యలను గుర్తించి త్వరలోనే నిధులు మంజూరు చేయాలని కోరారు.

# షాబాద్ మండలంలో సొంత ఖర్చులతో 33 కెవి వైర్ల తొలగింపు చేపట్టిన సర్పంచ్ గుండాల అశోక్

- గత 50 ఏళ్లుగా ప్రజలకు ఇబ్బందిగా ఉన్న కరెంటు తీగలు తొలగింపు
- హర్షం వ్యక్తం చేసిన గ్రామ ప్రజలు



**షాబాద్//మే 21( ప్రజావాణి):** షాబాద్ మండల పరిధిలో గ్రామ ప్రజలకు ప్రమాదకరంగా మారిన 33 కెవి విద్యుత్ తీగలను సొంత ఖర్చులతో తొలగించి సర్పంచ్ గుండాల అశోక్ ప్రజల ప్రశంసలు అందుకున్నారు. గత 50 ఏళ్లుగా గ్రామ మధ్యలో వేలాడుతూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న ఈ హైటెన్షన్ విద్యుత్ తీగలను తొలగించాలని ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాలేదని గ్రామస్థులు తెలిపారు.ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని సర్పంచ్ గుండాల అశోక్ స్వయంగా ముందుకు వచ్చి అవసరమైన ఖర్చులను భరించి విద్యుత్ శాఖ సహకారంతో వైర్ల తొలగింపు పనులను పూర్తి చేయించారు. దీంతో గ్రామంలో ప్రమాద భయం తొలగిపోయిందని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ, ఎన్నో ఏళ్ల సమస్యను పరిష్కరించిన సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి, ప్రజల భద్రత కోసం ఎప్పటికప్పుడు కృషి చేస్తున్న ఆయనను పలువురు అభినందించారు.

# స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి వేడుకలు

- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ శంకర్ నాయక్

**ప్రజావాణి మిర్యాలగూడ మే 21:** స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం(రాజీవ్ భవన్ నందు ప్రజా ప్రతినిధులతో కలిసి నివాళులు అర్పించారు అనంతరం పట్టణంలోని రాజీవ్ చౌక్ నందుగలవిగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ 21వ శతాబ్దపు ఆధునిక భారతదేశ నిర్మాణానికి రాజీవ్ గాంధీ పునాది వేశారు అని దేశంలో నేడు మనం చూస్తున్న కంప్యూటర్, టెలికాం విప్లవాలు ఆయన దూరదృష్టి ఫలితమే అని అంతేకాదు దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందనే నమ్మకంతో,



ఓటు హక్కు వయస్సును 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలకు తగ్గించి యువతకు రాజకీయ భాగస్వామ్యం కల్పించిన గొప్ప నాయకుడు ఆయన అని అన్నారు అలాగే 73, 74వ రాజ్యాంగ సవరణల ద్వారా పంచాయతీ రాజ్, నగరపాలక సంస్థలకు విస్తృత అధికారాలు కల్పించి, గ్రామ స్వరాజ్యానికి ఆయన నిజమైన రూపం ఇచ్చారని అన్నారు దేశ సమగ్రత, శాంతి కోసం ఆయన చేసిన త్యాగం అమూల్యమైనది. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాలి అని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ , వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ , కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణు గోపాల్ రెడ్డి , స్థానిక ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, సర్పంచ్ లు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులు అర్పించారు.

# విప్లవ నేత జలగం జనార్ధన్ కు జోహార్లు

**గరిడేపల్లి ప్రజావాణి మే 21 గరిడేపల్లి మండలం :** వెలిదండ గ్రామంలో సిపిఐ యమ్ యల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ జలగం జనార్ధన్ (జన్నుసార్) 5 వ, వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ గ్రామ కార్యదర్శి మేకల కనకారావు పాల్గొని మాట్లాడుతూ అణగారిన వర్గాల పక్షాన పోరాడిన విప్లవకారుడు కామ్రేడ్ జలగం జనార్ధన్ అని తెలియజేశారు. దోపిడీ, పీడన,అణిచివేత, అసమానతలకు వ్యతిరేకంగా ప్రజలను సంఘటిత పరిచాడని, గ్రామాలలో భూస్వాముల ఆగడాలు అరికట్టేందుకు పెత్తందారుల దౌర్జన్యాలకు గోరి కట్టేందుకు దండుగట్టి సాగిన సమర నేత అని గుర్తు చేశారు. ఎన్ని నిర్బంధాలు ఎదురైనా ఏనాడూ వెనకడుగు వేయకుండా ఉద్యమ బాటలో కొనసాగాడని, పార్టీ క్యాడర్ కు భరోసా అందిస్తూ నమ్మిన సిద్ధాంతం వెలుగులో తుది వరకు



పయనించిన ప్రజా పోరు కెరటం అని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం దేశభక్తిని మాటల్లో వల్లిస్తూ అన్ని రకాల వస్తువులపై ధరలు పెంచి ప్రజలను దగా చేస్తుందని దేశ సంపదను పెట్టుబడిదారులకు దోచిపెడుతుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను మరిచిపోయిందని రాష్ట్రంలో రైతాంగం పండించిన ధాన్యం కొనే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కామ్రేడ్ జలగం జనార్ధన్ లాంటి అమరులు అందించిన స్ఫూర్తితో పోరాడాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చనగాని సాంబయ్య, నారాయణ, గండు నాగేష్, చనగాని లక్ష్మయ్య, గండు మల్లయ్య, పర్వతాలు, కామల్ల శ్రీను, వల్లపు దాసు లచ్చయ్య, జిలకర ముత్తయ్య, వల్లపు దాస్ ఎంకటి, పోటు శ్రీహరి, సువార్త, సంతోష, చిన్న లక్ష్మీ, పెద్ద లక్ష్మి, మంగమ్మ ,నాగేంద్ర, మల్లమ్మ,నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# జీడి పిక్కలు మద్దతు ధర కోసము ఎమ్మెల్యే గౌతు శిరీష కు వినతి పత్రము ఇచ్చిన రైతు సంఘము

**పలాస ప్రజావాణి ప్రతినిధి:** ఉద్దానములో నీ జీడి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ను కోరిన రైతు సంఘం నేతలు.. రైతాంగ సమస్యల సాధన కమిటీ మాట్లాడుతూ ఉద్దాన ప్రాంతం పరిధిలో ఎక్కువ కుటుంబాలు జీడి పంటపై ఆధారపడి బ్రతుకుతున్న విషయము మీకు తెలియనిది కాదు జీడి పంటకు సరైన గిట్టుబాటు ధర కల్పించాలని అనేకసార్లు మీ దృష్టికి తేవడం జరిగింది మీరు కూడా దబ దబాలుగా శాసనసభలో ప్రస్తావించి ఉన్నారు ఎన్నికల సందర్భంలో పలాస వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కూడా స్పష్టమైన హామీ ఇచ్చినప్పటికీ ఇంతవరకు ఎటువంటి ఫలితం లభించలేదు మీరు చొరవ తీసుకొని జీడిపంటకు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి సరైన గిట్టుబాటు ధర కల్పిస్తారని కోరుచున్నాము ..జీడిపంటకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 80 కేజీల బస్తా 18000 /- రూ లకు కొనుగోలు చేయాలి అలాగే,జీడి కొబ్బరి బోర్డులను ఏర్పాటు చేయాలి.. ఎనర్జీఎస్ ని వ్యవసాయానికి అను సంధానం చేసి 300 రోజులు పని దినాలు కల్పించాలి కార్యక్రమంలో రైతాంగ సమస్యల సాధన కమిటీ అధ్యక్షులు మామిడి మాధవరావు , కార్యదర్శులు గొర్ల చలపతిరావు , మహేంద్ర సంఘం అధ్యక్షులు బెస్త కామేశ్వరరావు గారు టెక్కలి డివిజన్ రైతాంగ కమిటీ మాజీ అధ్యక్షులు దాసరి శ్రీరాములు , మద్దిల ధర్మారావు , బొడ్డు సింహాద్రి , పోతనపల్లి ఆనంద ,పోతనపల్లి త్రినాథ్ , బొడ్డు పాపారావు , హేమలయ్య బత్తిని వాసుదేవు డోక్కరి వీరాస్వామి వంశధార జన సాధన కమిటీ అధ్యక్షులు మార్పు మన్మధ రావు, తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు రేగొండ ఎమ్మార్వో కి వినతి పత్రం...

**రేగొండ మే 21 (ప్రజావాణి ):-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం వరి,మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో నెలకొన్న తీవ్ర జాప్యం మౌలిక వసతుల లేమి. తరుగు. తేమ. పేరుతో జరుగుతున్న దోపిడిని అరికట్టి యుద్ధ ప్రాతిపదికన రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేపట్టాలని భారతీయ జనతా పార్టీ రేగొండ మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక రేగొండ ఎమ్మార్వో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది కార్యక్రమానికి బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య మరియు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పోల్సాని తిరుపతిరావు హాజరైనారు వెన్నంపల్లి పాపన్న మాట్లాడుతూ .. ఆరుగాలం చెమటోడ్చి. కంటికి రెప్పలా కాపాడుకుంటున్న పంట పండించిన రైతన్న పరిస్థితి రోజురోజుకి దయనీయంగా మారుతుంది అని తమ పండించిన పంటను అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాల చుట్టూ వారాలు తరబడి తిరుగుతూ రైతులు నరకయాతన అనుభవిస్తున్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం మరియు ముందస్తు ప్రణాళిక లోపం కారణంగా అన్నదాతలు రోడ్డుపై కూర్చునే పరిస్థితి నెలకొందని వారు పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తక్షణమే కాంటాలు గన్ని బ్యాగులు, హమాలీలు లారీలను పూర్తిస్థాయిలో అందుబాటులోకి







తెచ్చి ప్రతి గింజను వెంటనే కొనుగోలు చేయాలని. తరుగు. తేమ. మరియు తాలు .పేరుతో రైతులను ఇబ్బంది పెట్టే దళారులపై కొనుగోలులో అవకతవకలకు పాల్పడుతున్న అధికారులపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చట్టపరమైన. చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాలకు దాన్యం వచ్చిన నెల రోజులు గడుస్తున్నా తినకపోవడం దురదృష్టకరమని. ఇకనైనా కానీ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు మెతుకుపల్లి బుచ్చిరెడ్డి, గన్ రెడ్డి లింగారెడ్డి, వెంకట్ రెడ్డి, ఎంఎఎ జిల్లా నాయకులు కనిపర్తి ఉప సర్పంచ్ గుర్రం రమేష్, కౌడగానే రాకేష్, ఎస్టీ మోర్చా నాయకులు బానోతు రాజేందర్, ఆయా గ్రామాల భూత్ అధ్యక్షులు పొన్నగంటి శ్రీను, పగడాల మనోహర్, గువ్వ సురేష్, పున్నం రఘు, తదితరులు పాల్గొన్నారు

# రెండు బైకులు ఢీ...ఒకరు మృతి

- మరొకరికి తీవ్ర గాయాలు
- బోడంపహాడ్ గ్రామంలో ఘటన







**షాబాద్//మే 21(ప్రజా వాణి ):** షాబాద్ మండల పరిధిలోని బోడం పహాడ్ గ్రామ రహదారిపై ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనీ వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది.ఈ ప్రమాదంలో సబ్బంగారి చిన్నయ్య అక్కడికక్కడే మృతి చెందగా, తిమ్మక్క చంద్రయ్య కు తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పెద్ద ఎత్తున సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.స్థానికుల సమాచారం మేరకు రహదారి పూర్తిగా గుంతలమయంగా మారడం, అలాగే వాహనదారులు అతివేగంగా ప్రయాణించడం ఈ ప్రమాదానికి ప్రధాన కారణాలని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. తరచూ ఈ రహదారిపై చిన్న చిన్న ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. గాయపడిన వ్యక్తిని స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించి సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు.హెల్మెట్ ధరించి ఉంటే ప్రాణనష్టం జరిగేది కాదని పోలీసులు పేర్కొంటున్నారు. ప్రమాద వార్త తెలిసిన వెంటనే గ్రామ ప్రజలు, బంధువులు ఆసుపత్రికి చేరుకుని కన్నీరుమున్నీరయ్యారు. చిన్నయ్య మృతి పట్ల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.గ్రామ పెద్దలు మాట్లాడుతూ బోడం పహాడ్ రహదారిని తక్షణమే మరమ్మతులు చేయాలని, గుంతలను పూడ్చాలని, వేగ నియంత్రణ బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను డిమాండ్ చేశారు.రోడ్డు భద్రతపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు ప్రమాదానికి గల పూర్తి కారణాలపై దర్యాప్తు ప్రారంభించారు.

# పందిళ్ళపల్లిమత్స్య సొసైటీ కార్యదర్శి పై దౌర్జన్యం...!


- ప్రాణ హాని ఉందంటూ... ఖమ్మం సిపికి ఫిర్యాదు చేసిన సంఘం అధ్యక్ష కార్యదర్శులు
- సానుకూలంగా స్పందించిన ఖమ్మం సిపి
- మన ప్రజావాణి ప్రత్యేక కథనం...11

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**ఖమ్మం జిల్లా చింతకాని మండలం పందిళ్ళపల్లి మత్స్య సొసైటీలో గత కొన్ని సంవత్సరాలుగా మత్స్యకారులే కాంట్రాక్టర్లుగా మారి పందిళ్ళపల్లి పెద్ద చెరువుతోపాటు మరో రెండు కుంటలను తమ కబంధహస్తాలలో బందీగా చేసుకొని ప్రతి ఏడాది మత్స్యకారులపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నట్లు పలు ఆరోపణలు విమర్శలు గత కొన్ని సంవత్సరాలుగా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో గత సంవత్సరం నూతన సభ్యులను చేర్చుకుంటామంటూ మాజీ అధ్యక్షుడు సుమారు మూడు లక్షల అరవై వేల రూపాయలు నిధులు దుర్వినియోగం జరిగిన వ్యవహారం తెలిసిందే. ఇది ఇలా ఉండగా మాజీ అధ్యక్షుడు సమీప బంధువులు కాంట్రాక్టర్ గా మారి గత నాలుగైదు సంవత్సరాలుగా చేపల చెరువును నిబంధనలకు విరుద్ధంగా లీజుకు తీసుకోని పందిళ్ళపల్లి బొప్పారం మత్స్యకారులపై దౌర్జన్యకాండ కు దిగుతూ మత్స్యకారుల జీవనోపాధిని తీవ్రంగా నష్టపరుస్తున్నట్లు గత రెండు నెలల క్రితం సర్వసభ్య సమావేశం నిర్వహించి ఈ మేరకు తీర్మానం చేసి జిల్లా కలెక్టర్ కు మత్స్యశాఖసహాయ సంచాలకులకు వినతి పత్రం అందజేశారు. కాగా ఈ ఏడాది జూన్లో ప్రభుత్వం నుండి ఇచ్చే చేప పిల్లలను పెద్ద చెరువుతోపాటు మరో రెండు కుంటలలో వదులుకొని జీవనోపాధి పొందుతామని తీర్మానించి అనేక దరఖాస్తులు అందించిన నేపథ్యం. అయినప్పటికీ అవినీతి అక్రమాలకు దౌర్జన్యాలకు రుచి మరిగిన సదరు కాంట్రాక్టర్ తో పాటు అతని అనుచరులు గత రెండు నెలలుగా మత్స్యకారులపై దౌర్జన్యకాండ కు బెదిరింపులకు దిగుతున్నట్లు మత్స్యకారులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం పందిళ్లపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో మత్స్య సొసైటీ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సర్వసభ్య సమావేశం కు మత్స్య శాఖ సహాయ సంచాలకులు హాజరై ప్రభుత్వ నిబంధనల ప్రకారం పందిళ్ళపల్లి మత్స్య సొసైటీలో ఊరకుంట మరో రెండు కుంటలు పెద్ద చెరువు ఉన్నట్లు అంగీకరించి ఆ మేరకు ప్రకటన చేయటంతో చేపల కాంట్రాక్టర్ మాజీ అధ్యక్షుడు తో పాటు అతని అనుచరులు సంఘం కార్యదర్శి పై దౌర్జన్యానికి దిగి దాడులు చేసేందుకు తీవ్ర ప్రయత్నం చేసి చంపేస్తాం అనుకూలంగా తీర్మానం చేయకపోతే ఊరకుంట మాది చేపల చెరువుల దగ్గరకు వస్తే అంతు చూస్తాం అంటూ సాక్షాత్తు మత్స్యశాఖ సంచాలకుల ముందు దౌర్జన్యానికి దిగటం విశేషం. ఆంధ్ర ప్రాంతం నుండి తెలంగాణకు వలస వచ్చిన ఓ మత్స్య కార్మికుడు మరికొందరిని బెదిరిస్తూ అంతం చేస్తామంటూ బెదిరింపులకు దిగటం పట్ల మత్స్యకారులు స్థానిక రైతులు అసహనం వ్యక్తం చేశారు. కాగా జరుగుతున్న పరిణామాలు తీవ్ర రూపం దాల్చడంతో ప్రాణహాని ఉందంటూ మత్స్య సొసైటీ అధ్యక్షుడు రహీం కార్యదర్శి సైదా జానీ తో పాటు మరి కొందరు ఖమ్మం సిపి సునీల్ దత్తుకు వినతి పత్రం అందించారు. ఈ మేరకు స్పందించిన సిపి తగిన చర్యలు తీసుకుంటామంటూ సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది. బెదిరింపులకు దౌర్జన్యాలకు పాల్పడుతున్న కాంట్రాక్టర్ మత్స్య సొసైటీలో ఉపాధ్యక్షుడిగా చలామణి అవుతున్నట్లు తెలిసింది. ఈ మత్స్య సొసైటీ సమావేశాలకు కాంట్రాక్టర్ పథకం ప్రకారం సభ్యత్వం లేని వారిని సమీకరించి గొడవలు సృష్టిస్తున్నట్లు మత్స్యకారులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ఉపాధ్యక్షుడు అతని అనుచరులతో పాటు మాజీ అధ్యక్షుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని సింగారపు వీరమల్లు సింగారపు వీరభద్రం లింగం నాగేశ్వరరావు తదితరులు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

అక్షర సత్యాలుగా నిలిచిన మన ప్రజావాణి వార్త కథనాలు...

పందిళ్ళపల్లి మత్స్య సొసైటీలో గతంలో జరిగిన అవినీతి అక్రమాలపై మన ప్రజావాణి ఖమ్మం బ్యూరో ప్రతినిధి వీరభద్రం సమగ్ర ఆధారాలతో వార్తా కథనాలు ప్రచురితమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో గత కొన్ని రోజులుగా వరుస కథనాలు అందిస్తూ మత్స్యకారులకు అండగా నిలవడం పట్ల మత్స్యకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా మే మే 10వ తేదీన మళ్లీ కాంట్రాక్టు పొందేందుకు మత్స్యకారుల సమావేశం నిర్వహించాల ని అధ్యక్ష కార్యదర్శులు పై తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చి నగదును పంపిణీ చేసి అగ్రిమెంట్ చేసుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేసిన నేపథ్యంలో ఆ ప్రదేశానికి వెళ్లిన మత్స్యకారులపై దౌర్జన్యానికి దిగిన వ్యవహారం పై మే 11న "మత్స్యకారులపై కాంట్రాక్టర్ దౌర్జన్యకాండ"అనే శీర్షిక న మన ప్రజావాణి తెలుగు దినపత్రిక వార్త కథనం ప్రచురించిన సంగతి తెలిసిందే.



మళ్లీ కాంట్రాక్టర్ రాయభేరాలు...?



# యాంటీ నార్కోటిక్స్ స్నిఫర్ డాగ్‌తో ఆకస్మిక తనిఖీలు



**మంథని నియోజక వర్గం, మే 21, ప్రజావాణి:** మంథని పోలీస్ స్టేషన్ పరిధిలో పెద్దపల్లి నార్కోటిక్ బృందం, మంథని పోలీసులు సంయుక్తంగా యాంటీ నార్కోటిక్స్ స్నిఫర్ డాగ్ స్క్వాడ్‌తో కలిసి గురువారం మంథని బస్టాండ్ పరిసర ప్రాంతాలు, పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. బస్టాండ్‌లోని ప్రయాణికుల బ్యాగులను క్షుణ్ణంగా పరిశీలించారు. బైక్ పార్కింగ్ ప్రాంతాలు, ఆటో స్టాండ్లు, హోటళ్లు,పాన్ షాపులు, అనుమానాస్పద ప్రదేశాల్లో తనిఖీలు చేపట్టారు. ఎవరైనా గంజాయి, మత్తు పదార్థాలు విక్రయించినా, సేవించినా,రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని మంథని ఎస్ఐ రమేష్ హెచ్చరించారు. యువత మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడడమే లక్ష్యంగా ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

# అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటికి రావద్దు

- ఎస్ఐ బి. శ్రీకాంత్ గౌడ్



**గరిడేపల్లి ప్రజాస్ఫూర్తి మే 21:**గరిడేపల్లి మండలంలో తీవ్రంగా ఎండలు వడగాల్పులు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై బి శ్రీకాంత్ గౌడ్ సూచించారు అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం సమయంలో బయటకి రావద్దు అని ఆయన తెలిపారు తగినంత నీరు తాగుతూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని చిన్న పిల్లలు వృద్ధులు ఎండలో ఎక్కువసేపు తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి సూచించారు వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని ప్రజలకు సూచించారు

# పోలీస్ శిక్షణ కేంద్రం డీటీసీ లో నూతన బోరుబావి..



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,మే18:** వికారాబాద్ జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రం (డీటీసీ)లో జిల్లా ఎస్పీస్నేహ మెహ్రా, ఐపీఎస్ నూతన బోరు బావి తవ్వక పనులకు ప్రారంబించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, శిక్షణ కేంద్రంలో మౌలిక వసతులను కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం అధికారులతో సమావేశమై, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిటిసి డిఎస్పీ శ్రీనివాసులు, డిసిఆర్బి డిఎస్పీ జానయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అభిలాష్ తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ప్రజావాణి శాయంపేట :**భారత దేశానికి సాంకేతికతను పరిచయం చేసి, ప్రపంచములో గుర్తింపు తెచ్చిన మహనీయుడు రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. గురువారం రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక నాయకులతో కలసి ఆయన చిత్రపటానికి మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ... దేశంలో సాంకేతిక విప్లవానికి ఆజ్యం పోసి, కంప్యూటర్ యుగానికి నాంది పలికారని అన్నారు. దూరదృష్టితో సైన్స్ అండ్ టెక్నాలజీ అభివృద్ధి, ఆర్థిక వ్యవస్థను సరళీకృతం చేయడం, పరిశ్రమలకు రాయితీలు, పంచాయతీరాజ్ వ్యవస్థ పటిష్టం చేయడం వంటి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారని కొనియాడారు. మహిళా రిజర్వేషన్లు తీసుకొచ్చిన ఘనత ఆయనకే చెందుతుందన్నారు. ప్రధాని పీఠాన్ని అధిరోహించి, దేశ భవిష్యత్తుకు నాడు నాటిన మొక్కలు నేడు వృక్షాలై ఫలాలు అందిస్తున్నాయన్నారు. యువతలో శక్తివంతమైన మార్పును కోరుకున్నారని గుర్తు చేశారు. నేడు ప్రజా ప్రభుత్వం రాజీవ్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిందం రవి, ఏరుకొండ శంకర్, బాసని మార్కండేయ, కొమ్ముల విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# ఆరుగాలం కష్టపడి పండించిన రైతును దోచుకుంటున్నారు వరి, మొక్కజొన్న కొనుగోళ్లు, అధిక తూకాలు, గ్రేడింగ్ అక్రమాలు, మట్టి--ఇసుక దందాలపై

- మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం



**మన సమగ్ర ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి మే 21:**పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి నిర్వహించిన ప్రెస్ మీట్‌లో వరి, మొక్కజొన్న రైతుల సమస్యలు, కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న అధిక తూకాలు, ధాన్యం గ్రేడింగ్‌లో అక్రమాలు, బార్దాన్ కొరత, మట్టి--ఇసుక దందాలు, ప్రజాప్రతినిధుల వ్యవహార శైలి వంటి అనేక అంశాలపై తీవ్ర స్థాయిలో స్పందించారు. రైతులు "ఆరుగాలం కష్టపడి" పండించిన పంటను నెల రోజులుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి "రాత్రి పగలు అనకుండా అక్కడే తింటూ, అక్కడే పడుకుంటూ" కాపలా కాస్తున్న పరిస్థితిని ఆయన వివరించారు. రాబోయే రోజుల్లో వర్షాలు పడే అవకాశం ఉన్నందున, అధికారులు మరియు ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. "వర్షం వస్తే ఒక్కో రైతు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి" అంటూ రైతుల ఆందోళనను వ్యక్తం చేశారు. అధిక తూకాల వ్యవహారంపై మాట్లాడుతూ, ఎన్నికల ముందు "40 కిలోల 650 గ్రాముల కంటే ఒక్క గ్రాము కూడా ఎక్కువ తూకం వేయనివ్వం" అని చెప్పిన ప్రజాప్రతినిధులే ఇప్పుడు 41 నుంచి 42 కిలోల వరకు తూకం వేయిస్తున్నారని ఆరోపించారు. "40.650 కంటే ఎక్కువ జోకితే దొంగతనమే" అని వ్యాఖ్యానించారు. రైతుల నుంచి అదనంగా తీసుకుంటున్న ప్రతి కిలో వెనుక రైస్ మిల్లర్లు, కొందరు నాయకులు ఉన్నారని ఆరోపించారు. ప్రతి సంచిపై తరుగు పేరిట మరో అర కిలో నుంచి ఒక కిలో వరకు తగ్గిస్తున్నారని, మొత్తం మీద ప్రతి క్వింటాల్‌కు రైతు 4 నుంచి 5 కిలోల వరకు నష్టపోతున్నాడని పేర్కొన్నారు. ధాన్యం గ్రేడింగ్ అంశంపై మాట్లాడుతూ, తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు సూపర్ ఫైన్, ఫైన్ రకాల ధాన్యాన్ని గ్రేడ్-1గా గుర్తించి ప్రతి క్వింటాల్‌కు అదనంగా ?20 రైతులకు అందేలా చేశామని గుర్తు చేశారు. ప్రస్తుతం అన్ని రకాల ధాన్యాన్ని "కామన్ రకం" కింద చూపిస్తూ రైతులకు రావాల్సిన అదనపు డబ్బును కట్ చేస్తున్నారని ఆరోపించారు. "లక్షల క్వింటాళ్లకు రావాల్సిన ఆ ఇరవై రూపాయలు ఎక్కడికి పోతున్నాయి?" అని ప్రశ్నించారు. మొక్కజొన్న రైతుల పరిస్థితిని ప్రస్తావిస్తూ "నెల పదిహేను రోజులుగా రైతులు కల్లాల్లో మొక్కజొన్న కుప్పలు పోసి ఎప్పుడెప్పుడు తూకం వేస్తారా అని ఎదురుచూస్తున్నారు" అన్నారు. మొక్కజొన్న తడిస్తే "బూజు ఎక్కుతుంది, ఫంగస్ వస్తుంది, దేనికీ పనికిరాదు" అని తెలిసినా ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం చేస్తోందని ప్రశ్నించారు. రైతులకు అవసరమైన బార్దాన్ సంచులు కూడా ప్రభుత్వం అందించలేకపోతూ "సంచులు కొనుక్కోండి రైతులారా" అని చెప్పడం అన్యాయమని అన్నారు. రైతు ఒక సంచి 30 నుంచి ?35 వరకు కొనుగోలు చేస్తే ప్రభుత్వం మాత్రం 21 మాత్రమే చెల్లిస్తోందని పేర్కొన్నారు. "ప్రభుత్వానికే దొరకని సంచి రైతుకు ఎక్కడ దొరుకుతుంది?" అని ప్రశ్నించారు. హమాలీలు లేరనే పేరుతో రైతులనే "మీరు పది మందిని తెచ్చుకుని, మీరే నిప్పుకోండి" అని చెప్పడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. ఓదెల కొనుగోలు కేంద్రంలో లారీలు రావడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తే నిర్లక్ష్యంగా స్పందించడం సరికాదన్నారు. మార్క్‌ఫెడ్ కొనుగోళ్లను కొత్తగా ప్రచారం చేస్తున్నారని, కానీ గతంలో కూడా డీసీఎంఎస్ ద్వారా ఇదే విధంగా కొనుగోళ్లు జరిగాయని గుర్తు చేశారు. శ్రీరాంపూర్, ఓదెల, సుల్తానాబాద్, జూలపల్లి, పెద్దపల్లి ప్రాంతాల్లో గతంలో కూడా రైతులు మొక్కజొన్నను ప్రభుత్వ కేంద్రాల్లో అమ్ముకున్నారని పేర్కొన్నారు. ప్రెస్ మీట్‌లో వ్యక్తిగత దూషణల అంశాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. తనపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడం ప్రజాప్రతినిధులకు తగదని అన్నారు. "నువ్వు మనిషివైతే ఎదుటివాడు మనిషిలా కనిపిస్తాడు" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. "కుక్కలు, నక్కలు, లుచ్చాలు, దొంగలు" వంటి పదజాలం ఉపయోగించడం సరైంది కాదని విమర్శించారు. మట్టి వ్యవహారంపై స్పందిస్తూ, తాను చెరువు మట్టిని పొలాల్లో వేయడం "మిషన్ కాకతీయ" అసలు ఉద్దేశానికి అనుగుణంగానేనని చెప్పారు. చెరువులు లోతు కావాలి, మట్టి పొలాల్లో పడాలి, భూసారం పెరగాలి అనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకువచ్చిందని గుర్తు చేశారు. 2009లో అధికారంలో ఉన్న సమయంలోనే అనుమతులు లేకుండా చెరువులు తవ్వించారని, ఇటుకబట్టీలకు మట్టి తరలింపులు జరిగాయని ప్రత్యర్థులపై ఆరోపించారు. "ఈ మట్టి దొంగతనానికి ఆద్యుడివి నువ్వే" అని విమర్శించారు. ఇసుక అక్రమాల అంశంలో కూడా తీవ్ర ఆరోపణలు చేశారు. స్థానిక అవసరాల కోసం ఉచిత ఇసుక విధానం తానే తీసుకొచ్చానని, కానీ ఇప్పుడు అదే పేరుతో అక్రమ రవాణా జరుగుతోందని అన్నారు. పిట్టలఎల్లయ్యపల్లి, నారాయణపూర్, సుగ్లంపల్లి ప్రాంతాల్లో ఇసుక డంపులు వేసి రాత్రిళ్లు హైదరాబాద్‌కు లారీలు పంపుతున్నారని ఆరోపించారు. "ఒక్క ఇసుక లారీ కూడా తిరగకుండా ఆపితేనే నిజాయితీ అని నమ్ముతాం" అన్నారు. ఇసుక లారీలను పట్టుకున్న అధికారులను బదిలీ చేసిన ఘటనలను కూడా ప్రస్తావించారు. తనపై వచ్చిన ఆరోపణలను ఖండిస్తూ, "నేను ఒక్క రూపాయి తినలేదు" అని స్పష్టం చేశారు. అవసరమైతే ప్రతి గ్రామ దేవాలయంలో ప్రమాణం చేయడానికి సిద్ధమని అన్నారు. "రైస్ మిల్లర్ల వద్ద, ఇటుకబట్టీ యజమానుల వద్ద పైసలు తీసుకున్నారని నేను ప్రతి గుడిలో ప్రమాణం చేస్తా" అంటూ ప్రత్యర్థులపై ఆరోపణలు చేశారు. అధికారం శాశ్వతం కాదని హెచ్చరిస్తూ, "ఇంకో రెండున్నర సంవత్సరాలు తర్వాత సినిమా చూస్తావు" అన్నారు. "పిల్లిని గదిలో వేసి కొడితే పులి అవుతుంది" అనే సామెతను ఉపయోగిస్తూ ప్రజల సహనాన్ని పరీక్షించవద్దని హెచ్చరించారు. ఎన్నికల్లో తప్పుడు హామీలు, అబద్ధాలతో గెలిచారని ఆరోపిస్తూ, ఇప్పుడు వాటిని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. రైతులకు ప్రకటించిన రుణమాఫీ పూర్తిగా అందలేదని, సుల్తాన్‌పూర్ వంటి గ్రామాల్లో సీడ్ కంపెనీలు ఎక్కువ ధరకు కొనుగోలు చేస్తామని చెప్పినా, బోనస్ ఇప్పిస్తామని చెప్పి ఐకెపి ద్వారా కొనుగోలు చేయించిన రైతులకు ఇప్పటికీ బోనస్ రావాల్సి ఉందని తెలిపారు. ఇప్పటికీ ఎంతమందికి బోనస్ ఇవ్వాల్సి ఉందో బహిరంగంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు. తాను మాట్లాడిన ప్రతి అంశం స్థానిక పత్రికల్లో వచ్చిన కథనాలు, రైతుల ఫిర్యాదుల ఆధారంగానేనని, వ్యక్తిగత ద్వేషంతో మాట్లాడలేదని స్పష్టం చేశారు. రైతులకు న్యాయం చేయడం, వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడమే తన ఉద్దేశమని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజకుమార్, మండల అధ్యక్షుడు మర్కు లక్ష్మణ్, మాజీ ఎంపీపీలు నూనేటి సంపత్ యాదవ్, స్రవంతి మోహన్ రావు, మాజీ జడ్పీటీసీ వంగల తిరుపతిరెడ్డి, కౌన్సిలర్ వెన్నం సుజాత రవీందర్, పేస్ మాజీ చైర్మన్ సందీప్ రావు, సుల్తానాబాద్ పట్టణ అధ్యక్షుడు పారుపల్లి గుణపతి, సర్పంచులు, బి ఆర్ ఎస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీఆర్ఎస్ జెండా పండుగ బాధ్యుడిగా సలేంద్ర కొమురయ్య యాదవ్



**మన సమగ్ర ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, మే 21**తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జెండా పండుగ కార్యక్రమాల సందర్భంగా పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జ్‌గా సలేంద్ర కొమురయ్య యాదవ్‌ను పార్టీ అధిష్టానం నియమించింది. పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా మే 20 నుంచి జూన్ 20 వరకు నెల రోజుల పాటు ప్రతి గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 33 జిల్లాలు, 119 శాసనసభ నియోజకవర్గాలకు రాష్ట్ర, జిల్లా స్థాయి పర్యవేక్షకులు మరియు బాధ్యులను నియమించారు. ఈ క్రమంలో పెద్దపల్లి జిల్లా బాధ్యతలను సలేంద్ర కొమురయ్య యాదవ్‌కు అప్పగించారు. తనపై నమ్మకంతో ఈ కీలక బాధ్యతను అప్పగించిన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు, అలాగే సహకరించిన పార్టీ పెద్దలు, నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను పూర్తి నిబద్ధతతో నిర్వహిస్తూ, జిల్లాలోని పార్టీ నాయకులు, ఉద్యమకారులను సమన్వయంతో ముందుకు తీసుకెళ్తానని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో పార్టీ జెండా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించి, జిల్లాలో తెలంగాణ రక్షణ సేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని సలేంద్ర కొమురయ్య యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి వేడుకలు

**షాబాద్,మే21( ప్రజావాణి ):**భారతదేశ మాజీ ప్రధాని డాక్టర్ రాజీవ్ గాంధీ 35 వ వర్ధంతి సందర్భంగా షాబాద్ మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ మాట్లాడుతూ...దేశ అభివృద్ధి కోసం,నవ భారత నిర్మాణం కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో షాబాద్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు ఈగ ప్రభాకర్ రెడ్డి,సర్పంచులు కర్రోళ్ల శాంతమ్మ యాదయ్య ,కుమ్మరి లావణ్య చెన్నయ్య ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,శ్రీనివాస్,నరసింహ, కృష్ణ,శేఖర్,రవి,సంజీవ, సూర్య ,రాజు,సుభాష్ రెడ్డి, టేకులపల్లి రాఘవేంద్ర స్వామి తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

● కూలీలకు ఎండదెబ్బ తగలకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేసిన సర్పంచ్ యాట సుధాకర్



**చెన్నారావుపేట మే 21 ప్రజావాణి** :మండల పరిధిలోని జల్లి గ్రామంలో తీవ్ర భానుడి భగభగలకు ఉపాధి హామీ కూలీలు అల్లాడిపోతున్నారు. ఈ నేపథ్యంలో గురువారం జల్లి గ్రామ సర్పంచ్ యాట సుధాకర్ ఆధ్వర్యంలో కూలీలకు ఎండదెబ్బ తగలకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. కూలీలు ఎండల పట్ల జాగ్రత్తలు వహించాలని, తగినన్ని నీరు, ఓఆర్ఎస్ ద్రావణం తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మెరుగు బాబు, ఫీల్డ్ అసిస్టెంట్ మరి సురేష్, నాయకులు కొర్ర మోహన్, మెరుగు రాజు, సముద్రాల భిక్షం, ఆశా కార్యకర్తలు పద్మ, లలిత, సునీత, గ్రామ సిబ్బంది రాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై జిల్లా స్థాయి సమావేశం



**సంగారెడ్డి ప్రతినిధి మే 21. ప్రజావాణి** :అధికారులకు, ప్రజాప్రతినిధులకు కలెక్టర్ ప్రతీక్ జైన్ కీలక ఆదేశాలు ప్రతీక్ జైన్ ఆదేశాల మేరకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక అమలు, అభివృద్ధి కార్యక్రమాల సమీక్ష కోసం జిల్లా స్థాయి కీలక సమావేశం ఈ నెల 22వ తేదీన నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ సమావేశం కంది ప్రాంతంలోని లక్ష్మీనరసింహ గార్డెన్లో ఉదయం 11 గంటలకు జరగనుంది.జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజాపాలన కార్యక్రమాల పురోగతి, గ్రామ స్థాయి సమస్యల పరిష్కారం తదితర అంశాలపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించనున్నట్లు సమాచారం. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా గురువారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్ ప్రతీక్ జైన్, సమావేశ నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి శాఖ తమ విభాగానికి సంబంధించిన ప్రగతి నివేదికలను సిద్ధం చేసుకోవాలని, ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనులను వేగవంతం చేయాలని సూచించారు.ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సమర్థవంతంగా అందించడమే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామాలు, పట్టణాల్లో పెండింగ్ సమస్యలను గుర్తించి వేగంగా పరిష్కరించేందుకు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు ఈ సమావేశానికి హాజరయ్యే అధికారులు సమయపాలన పాటించాలని, సంబంధిత వివరాలతో సిద్ధంగా రావాలని జిల్లా యంత్రాంగం సూచించింది.

# సబ్సిడీపై జీలుగ విత్తనాల పంపిణీ

**చెన్నారావుపేట మే 21ప్రజావాణి** :చెన్నారావుపేట మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో వానకాలం సీజన్‌కు గాను 50 శాతం సబ్సిడీపై పచ్చిరొట్ట (జీలుగ) విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు వ్యవసాయ విస్తరణ అధికారి శశికుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రూ.4,905 విలువ గల 30 కిలోల బ్యాగును సబ్సిడీ పోను రూ.2,452 లకే అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కావలసిన రైతులు పట్టాదార్ పాస్‌బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులతో విత్తనాలు పొందవచ్చన్నారు. వరికి ముందు ఈ పంట సాగు చేసి భూమిలో కలియదున్నడం వల్ల భూసారం పెరిగి, చౌడు సమస్య తగ్గుతుందని, యూరియా వాడకం తగ్గి నాణ్యమైన దిగుబడి వస్తుందని వివరించారు. మండల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఎండల తీవ్రతపై అప్రమత్తంగా ఉండాలి

● మండల ఎన్హెచ్ఆర్సీ ప్రతినిధులు మంద నరేష్, నూనె తిలక్





**చెన్నారావుపేట మే 21 ప్రజావాణి**:ప్రస్తుతం ఎండల తీవ్రత విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని జాతీయ మానవ హక్కుల కమిటీ ఎన్‌ఎచ్ ఆర్ సి మండల అధ్యక్షులు మంద నరేష్, ప్రధాన కార్యదర్శి నూనె తిలక్ కోరారు. ఉదయం నుంచే ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉంటున్నందున అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం వేళల్లో బయటకు రావద్దన్నారు. రోజుకు తగినంత నీరు తాగుతూ.. పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, బయటకు వెళ్లేటప్పుడు గొడుగు, టోపీలు వాడాలని సూచించారు. మజ్జిగ, కొబ్బరి నీళ్లు, పండ్లు తీసుకోవాలని, నీరసం, వాంతులు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. అలాగే మానవతా దృక్పథంతో ఇళ్ల ముందు నీటి తొట్టెలు ఏర్పాటు చేసి, పశుపక్ష్యాదుల దాహార్తిని తీర్చాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఈ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయం : ఎమ్మెల్యే జారె



**అశ్వారావుపేట, ప్రజావాణి న్యూస్ మే 21**:అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో ఈరోజు భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ దేశాన్ని ఆధునిక సాంకేతిక రంగంలో ముందుకు తీసుకెళ్లడంలో రాజీవ్ గాంధీ గారి పాత్ర ఎంతో గొప్పదని పేర్కొన్నారు. కంప్యూటర్ మరియు టెలికాం రంగాల అభివృద్ధికి పునాది వేసి భారతదేశాన్ని సాంకేతిక విప్లవ దిశగా నడిపించిన దూరదృష్టి గల నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు.గ్రామీణ భారత అభివృద్ధి, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం, యువతకు అవకాశాల కల్పన, సమాచార సాంకేతిక రంగానికి బలమైన పునాది వేయడంలో ఆయన విశేష కృషి చేశారని తెలిపారు. దేశ సమైక్యత, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఆయన చేసిన సేవలు, త్యాగాలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు.

# మహిళా కమిషన్ సభ్యులుగా పదవి చేపట్టిన శ్వేతకు సత్కారం





**రాయపోల్. మే 21.( ప్రజావాణి)**రాష్ట్ర ప్రభుత్వం మహిళా కమిషన్ చైర్ ర్సన్, సభ్యులను నియమించగా వారిలో కమిషన్ సభ్యులుగా చిట్యాల శ్వేతను నియమించారు.గురువారం బుద్ధ భవన్ హైదరాబాద్ మహిళా కమిషన్ కార్యాలయంలో వారు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మహిళ కమిషన్ సభ్యులుగా పదవి బాధ్యతలు స్వీకరించిన చిట్యాల శ్వేతకు స్వచ్ఛభారత్ పితామహుడు గాడ్గే బాబా చిత్రపటం అందజేసి అభినందనలు తెలుపుతూ సత్కారం చేయడం జరిగిందని బి సి ఎ కులాల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్య దర్శి ముత్యాల నర్సింలు, రిటైర్డ్ ఏసిపి తుమ్మలపల్లి నారాయణ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి వారికి పదవులు ఇవ్వడం అభినందనీయమని పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో క్రియాశీలక పాత్ర పోషించి భూమికోసం భుక్తి కోసం భూస్వాములపై పోరాటం చేసిన చాకలి ఐలమ్మ కుటుంబంలో ఒకరైన చిట్యాల శ్వేతకు మహిళా కమిషన్ సభ్యులుగా అవకాశం కల్పించడం హర్షించదగ్గ విషయం అన్నారు. అలాగే మలిదశ తెలంగాణ తొలి అమరవీరుడు శ్రీకాంత్ చారి మాతృమూర్తి శంకరమ్మ కు కూడా మహిళా కమిషన్ సభ్యులుగా అవకాశం కల్పించడం పట్ల ఉద్యమకారులను గుర్తించి గౌరవించుకోవడం అన్నారు. ఇలాంటి ఉద్యమకారులకు పదవులు ఇచ్చినందుకు సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. అలాగే మహిళల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం ఆమె మరింత కృషి చేసి మహిళా సాధికారతకు తోడ్పడాలని ఆకాంక్షించారు. చిట్యాల శ్వేత రాష్ట్ర మహిళా కమిషన్‌లో కీలక బాధ్యతలు స్వీకరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఆకారం సత్యం, సుద్దాల రాజు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ సత్య శారద

■ రైతులకు ఇబ్బందులు కలిగితే సహించేది లేదు
■ మిల్లుల్లో ధాన్యం దించడంలో ఆలస్యం చేయవద్దు
■ సదుపాయాలు కల్పించాలని అధికారులకు ఆదేశం







**చెన్నారావుపేట మే 21ప్రజావాణి** :ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం లేకుండా అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె చెన్నారావుపేట మండలం పాపయ్యపేటలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, నెక్కొండలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కేంద్రాల్లోని రైతులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి, వారికి ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైస్ మిల్లర్లపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో పాపయ్యపేట సమీపంలోని రాధాకృష్ణ రైస్ మిల్లును ఆమె స్వయంగా సందర్శించారు. రైతుల నుంచి వచ్చే ధాన్యాన్ని దించడంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని మిల్లు యజమానికి స్పష్టం చేశారు. నెక్కొండలో మొక్కజొన్న దిగుబడి ఎక్కువగా ఉన్నందున, త్వరిత గతిన తరలింపు చేపట్టేందుకు హమాలీల సంఖ్యను పెంచాలని, సరుకును సురక్షితంగా గోదాములకు చేర్చాలని మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు.?ప్రస్తుతం ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు నీడ,తాగునీరు వంటి కనీస మౌలిక వసతులను తప్పనిసరిగా కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం పాపయ్యపేటలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను, ఇందిరమ్మ గృహాల నిర్మాణాలను ఆమె పర్యవేక్షించి, అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ తనిఖీల్లో ఆర్డీవో ఉమారాణి, జెడ్పీ సీఈఓ రామ్‌రెడ్డి, డీసీఓ నీరజ, డీఎం సంధ్యారాణి, డీసీఎస్ఓ కిష్టయ్య, డీఆర్‌డీఓ నాగపద్మజ, స్థానిక మండల అధికారులు, ఎస్ఐ రాజేష్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం :జూపల్లి



**అశ్వారావుపేట,ప్రజావాణి న్యూస్ , మే 21**:మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దేశ యువతకు సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరువ చేసి భారతదేశాన్ని ఆధునిక దిశగా నడిపించిన దూరదృష్టి గల నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. సమాచార సాంకేతిక రంగానికి పునాది వేసి, కంప్యూటర్ మరియు టెలికాం రంగాల అభివృద్ధికి విశేష కృషి చేసిన మహానేతగా ఆయన చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం, యువతకు అవకాశాల కల్పనలో రాజీవ్ గాంధీ చేసిన సేవలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు.అలాగే దేశ సమైక్యత, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం ఆయన చేసిన త్యాగం ప్రతి భారతీయుడికి ఆదర్శమని పేర్కొన్నారు. యువ నాయకత్వానికి ప్రతీకగా నిలిచిన రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిన్నాశెట్టి సత్యనారాయణ, మండల కాంగ్రెస్ నాయకులు తుమ్మ రాంబాబు,నంద్రు రమేష్, తాడేపల్లి రవి, సూరపనేని ఫణి,కౌన్సిలర్ మిండా హరిబాబు,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జల్లిపల్లి దేవరాజు,గుమ్మల్ల గోపి, మందపాటి వెంకన్నబాబు,శ్రీను, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# దత్తాత్రేయస్వామి వారికి విశేషపూజలు



**నంద్యాల జిల్లా శ్రీశైలం మే 21 (ప్రజావాణి )**:లోకకల్యాణంకోసం దేవస్థానం ఈ రోజు (21.05.2026) ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించింది.ప్రతి గురువారం దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది.ఈ పూజాకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజను జరిపించబడింది. ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి.లోకోద్ధరణకోసమై బ్రహ్మ,విష్ణు,మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు. అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు.కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది.ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద దత్తాత్రేయుల వారు తపస్సు చేశారని ప్రతీతి. అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు.కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది.కాగా శ్రీపాద వల్లభుడు తమ శిష్యులకు ఆయా తీర్థక్షేత్రాల మహిమావిశేషాలను పేర్కొనే సందర్భంలో కూడా శ్రీశైలాన్ని పలుసార్లు ప్రస్తావించారు. శ్రీపాదవల్లభుల జన్మ తరువాత మహారాష్ట్రలోని కరంజినగరములో నృసింహసరస్వతి స్వామిగా దత్తాత్రేయస్వామివారు జన్మించారు. వీరు ఒకసారి మహాశివరాత్రి రోజున శ్రీశైలమల్లికార్జునుని సేవించినట్లుగా కూడా గురుచరిత్ర చెబుతోంది.నృసింహసరస్వతి వారు తమ అవతార సమాప్తిని శ్రీశైలంలోని పాతాళగంగలోనే చేశారు.కలియుగ ప్రభావం రోజు రోజుకు ఎక్కువకావడముతో, నృసింహసరస్వతీస్వామి అదృశ్య రూపములో ఉండి తన భక్తులను రక్షించాలని నిర్ణయించారు. దాంతో భౌతికదేహాన్ని త్యజించేందుకు నలుగురు శిష్యులతో కలిసి శ్రీశైలానికి వచ్చారు.శ్రీశైలంలోని కదళీవనం దగ్గర తమ శిష్యులు చూస్తుండగానే నృసింహసరస్వతి స్వామివారు అరటి ఆకులతో చేసిన ఒక ఆసనంపై కూర్చొని, కృష్ణానదిలో ప్రవేశించి, కొంతదూరం ఆ అరటిఆకులపైనే పయనిస్తూ, అదృశ్యమైనట్లు గురుచరిత్ర చెబుతోంది.

# సంక్షేమంతో పాటు... అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

● రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** :ప్రజల సంక్షేమంతో పాటు అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.ఏదులాపురం మున్సిపాలిటీ 14వ వార్డు పరిధిలోని తెల్దారుపల్లి నుంచి ఖమ్మం- కోదాడ రోడ్డు వరకు వయా రాముడు చెరువు మార్గంలో 4 కోట్ల 2 లక్షల వ్యయంతో చేపట్టనున్న 3.6 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులకు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా లిమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి ముందుకు సాగుతోందన్నారు. తెల్దారుపల్లి ప్రాంతంలో ఇప్పటివరకు సుమారు 9 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసినట్లు తెలిపారు.4 కోట్ల 2 లక్షల వ్యయంతో 3.6 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులకు నేడు శ్రీకారం చుట్టినట్లు మంత్రి తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణంతో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. గురుకులాల్లో డైట్ ఛార్జీలను 40 శాతం పెంచడంతో పాటు కాస్మొటిక్ ఛార్జీలను 200 శాతం పెంచినట్లు తెలిపారు.యువతకు 72 వేల ఉద్యోగాలు కల్పించామని, రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ అమలు చేశామని మంత్రి పేర్కొన్నారు. సన్న ధాన్యానికి 500 రూపాయలు బోనస్ అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర కేబినెట్ సమావేశంలో కొత్త ఆసరా పెన్షన్లపై నిర్ణయం తీసుకోనున్నట్లు మంత్రి వెల్లడించారు. అనంతరం లబ్ధిదారులకు ఇంటి స్థలం అప్పగింత పట్టా ధృవీకరణ పత్రాలను మంత్రి, జిల్లా కలెక్టర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, ఎదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఈ పంచాయతీ రాజ్ వెంకట్ రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐటి రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి రాజీవ్ గాంధీ

● మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్

**మేడిపల్లి మే 21( మన ప్రజావాణి)** ఐటి రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు.ఈ మేరకు బోడుప్పల్ సర్కిల్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరై మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ దేశ అభివృద్ధి కోసం రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.యువతకు సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తీసుకురావడంలో రాజీవ్ గాంధీ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. దేశ ఐక్యతకు కృషి చేసిన మహనీయుడు రాజీవ్ గాంధీ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో




బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ యాదవ్, ప్రధాన కార్యదర్శి కొత్త ప్రభాకర్ గౌడ్, విశ్వం గుప్త,సీనియర్ నాయకులు రాపోలు రాములు, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్,బోమ్మక్ కళ్యాణ్ కుమార్,సింగిరెడ్డి పద్మారెడ్డి,సుమన్ నాయక్, నాయకులు హరినాథ్ రెడ్డి, రాపోలు శంకరయ్య, దానగళ్ళ యాదగిరి, పులకల జంగారెడ్డి,జె రాములు,చీరాల జంగయ్య, గుర్రాల వెంకటేష్ యాదవ్, మోదుగు శేఖర్ రెడ్డి,



యూత్ అధ్యక్షుడు బద్దుల శ్రీకాంత్ యాదవ్,మాజీ కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయమే భవిష్యత్‌కు భరోసా

● రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయ అధికారి శివన్నారాయణ సూచన

**మన ప్రజావాణి చౌడేపల్లి, మే 21:**అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండలం కాగతీ పంచాయతీ పరిధిలోని చిన్న ఓబునపల్లి గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి శివన్నారాయణ క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రకృతి వ్యవసాయ విధానాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో సమావేశమై ప్రకృతి వ్యవసాయం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ సిబ్బందికి సూచించారు.ప్రస్తుతం రైతులు అధికంగా రసాయన ఎరువులు, పురుగుమందులు వినియోగించడం వల్ల భూసారం క్రమంగా తగ్గిపోతుండటంతో పాటు సాగు ఖర్చులు గణనీయంగా పెరుగుతున్నాయని తెలిపారు. అదేవిధంగా రసాయనాల వినియోగంతో పండించిన పంటలను వినియోగించడం వల్ల ప్రజలు వివిధ అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులను అధిగమించేందుకు ప్రకృతి వ్యవసాయమే సరైన ప్రత్యామ్నాయ మార్గమని పేర్కొన్నారు.రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతుల వైపు మళ్లేలా గ్రామ స్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు.



ఈ సందర్భంగా ఘన జీవామృతం, ద్రవ జీవామృతం తయారీ విధానాలు, పంటలపై పిచికారీ చేసేందుకు ఉపయోగించే వివిధ కాషాయాల తయారీ, వాటి వినియోగం తదితర అంశాలపై రైతులకు వివరించారు. అలాగే ప్రకృతి వ్యవసాయంలో అనుసరించాల్సిన పద్ధతులు, తక్కువ ఖర్చుతో అధిక నాణ్యత గల దిగుబడులు సాధించే మార్గాలను తెలియజేశారు.అనంతరం



పీఎండీఎస్ మరియు ఏ-వన్ గ్రేడ్ పద్ధతుల్లో సాగుచేసిన పంటలను అధికారులు పరిశీలించి రైతులతో పలు సూచనలు పంచుకున్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా భూమి సారవంతత పెరగడంతో పాటు ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పుంగనూరు వ్యవసాయ సహాయ సంచాలకులు శివ కుమార్, వ్యవసాయ అధికారి మోహన్ కుమార్, ఏపీ సీఎంఎఫ్ సిబ్బంది, ఆర్ఎస్‌కే సిబ్బంది, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# రెండేళ్లలో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పాలనపై మండి పడుతున్న సీనియర్ వైఎస్ఆర్ కాంగ్రెసు పార్టీ నేత దువ్వాడ శ్రీధర్

- ముప్వల నగేశ్ కుటుంబానికి న్యాయం చేయలేని ఎమ్మెల్యే శిరీష..
- గౌతు శిరీష గెలుపు కోసము ఐదు వేల ఓట్ల మెజారిటీ ను ఎమ్మెల్యే కోసము సహాయము చేసిన నువ్వుల రేవు గ్రామము
- రెండేళ్ల అయినా కేవిటి కుటుంబానికి సహాయం చేయలేదు
- నిబంధనలకు విరుద్ధంగా మద్యము అమ్మకాలు జరుగుతున్నాయి..
- బాటిల్ పై అధిక ధరలు వసూలు చేస్తున్నారు..
- రెండేళ్లలో కోట్ల రూపాయలు దోపిడీ చేస్తున్నది ఎవరూ?
- పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష తన భర్త కదా?
- పలాస జిల్లా కోసము అడిగితే అరెస్టలా ?
- న్యాయం చేయాలని అడిగితే కేసులు, సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టీ ఇబ్బంది పెడతారా?

**పలాస ప్రజావాణి ప్రతినిధి :**శ్రీకాకుళం జిల్లా పలాస. ఎమ్మెల్యే గౌతు శిరీష తన రెండేళ్ల పాలనలో సామాన్య మధ్యతరగతి వర్గాలకు మేలు చేయలేదని , పలాస జిల్లా ఇచ్చినట్టే ఇచ్చి ఇవ్వలేదని అడిగితే కేసులు సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టడం చేస్తున్నారు.. ప్రధానంగా పలాస నియిజక వర్గంలోని వజ్రపు



కొత్తూరు మండలం లోని నువ్వలరేవు గ్రామానికి చెందిన ముప్వల నగేశ్ విశాఖ లోని ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతూ అనుమాన స్పదంగా మృతి చెందిన ముప్వల నగేష్ కుటుంబానికి న్యాయం చేయాలని కోరిన సమస్య పరిష్కారము కాలేదని గుర్తు చేశారు.. కూటమి సర్కారు గెలుపుకు సహాయము చేసినా ముప్వల నగేశ్ కుటుంబానికి న్యాయం చేస్తామని ఆనాటి కూటమి అభ్యర్థి గౌతు శిరీష అన్నారు.. నమ్మి నువ్వుల రేవు ఊరంతా కూటమి సర్కారు గెలుపు కోసము ఐదు వేల వరకు ఓట్లు వేసారని గుర్తు చేశారు.యువగలము పేరుతూ పలాస వచ్చిన నారా లోకేష్ కు వినతి పత్రము ఇస్తే..ఈ సమస్య వంద రోజుల్లో పరిష్కారము చేస్తామని హామీ ఇచ్చి ఏడు వందలు రోజులు అయినా ముప్వల నగేశ్ కుటుంబానికి న్యాయం జరగ లేదని దువ్వాడ శ్రీధర్ అన్నారు.పలాస లో ఎన్నడు లేని విధంగా మద్యము అమ్మకాలు నిబంధనలు పాటించకుండా ఇక్కడ మద్యము అమ్మకాలు చేస్తున్నారని దువ్వాడ శ్రీధర్ అన్నారు.. బాటిల్ పై ఇరవై రూపాయలు వరకు అధిక ధరలు వసూలు చేస్తున్నారు..అలాగే గ్రామాల్లో బెల్ట్ షాపులు పెరిగి పోతున్నాయి.అక్కడ బాటిల్ పై ఏబై రూపాయలు వరకు వాసులు చేస్తున్నారు అని మండి పడ్డారు.. పలాస లోని సహకార సంఘం బ్యాంక్ లో భారీ ఎత్తున అవినీతి జరిగింది అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే గౌతు శిరీష పై తీరు పై అసహనం వ్యక్తం చేశారు..ఓ దళిత వర్గానికి చెందిన వ్యక్తి సిర్ల బుజ్జీ పలాస లోని సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు





గా ఉన్నారని దువ్వాడ శ్రీధర్ గుర్తు చేశారు.. తనపై ఆరోపణలు చేసే ముందు నిజాలు తెలుసు కావాలని అన్నారు..ఆనాడు మీ నాన్నఎమ్మెల్యే గా గౌతు శివాజి ఉన్నారని దువ్వాడ శ్రీధర్ ఉన్నారు..అరెస్టులకు బయటపడేది లేదు..అరెస్టులు చేసిన అవమాన పరిచిన నిజాలు వెలుగులోకి తేవాలని తాను కోరుతున్నానని దువ్వాడ శ్రీధర్ అన్నారు..

# బోయకొండ చైర్మన్ పదవి క్షత్రియులకే కేటాయించాలి

● సీఎం చంద్రబాబుకు క్షత్రియ నాయకుల వినతి

**మన ప్రజావాణి చౌడేపల్లి, మే 21:**ప్రముఖ పుణ్యక్షేత్రమైన బోయకొండ గంగమ్మ ఆలయ చైర్మన్ పదవిని క్షత్రియులకు కేటాయించాలని కోరుతూ పుంగనూరు ప్రాంతానికి చెందిన క్షత్రియ వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు, రాజకీయ నాయకులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు వినతి పత్రం అందజేశారు.బెంగళూరులోని ఆర్ట్ ఆఫ్ లివింగ్ కేంద్రానికి సీఎం చంద్రబాబు నాయుడు విచ్చేసిన సందర్భంగా క్షత్రియ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం బోయకొండ గంగమ్మ ఆలయ చైర్మన్ పదవిపై తమ అభ్యర్థనలను వివరిస్తూ వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా పారిశ్రామికవేత్తలు పురుషోత్తం రాజు, సుదర్శన్ రాజు, వెంకటపతి రాజు మాట్లాడుతూ బోయకొండ గంగమ్మ ఆలయంతో క్షత్రియ సమాజానికి దశాబ్దాలుగా సాంప్రదాయ అనుబంధం కొనసాగుతోందన్నారు. ఆలయ ఉత్సవాలు, అన్నదాన కార్యక్రమాలు, భక్తులకు సేవా కార్యక్రమాలు, అభివృద్ధి పనుల్లో



క్షత్రియ సమాజం ఎప్పటికప్పుడు కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ఆలయ సంప్రదాయాలు, భక్తుల విశ్వాసాలను పరిరక్షించాలంటే చైర్మన్ పదవిని క్షత్రియులకు కేటాయించడం సముచితమని సీఎంకు వివరించినట్లు చెప్పారు.అలాగే బోయకొండను రాష్ట్ర స్థాయి పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చేయాలని కోరారు. కొండపై భక్తులకు తాగునీరు, పార్కింగ్,వసతి,రహదారి, పారిశుద్ధ్య సౌకర్యాలు మెరుగుపర్చాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఆదివారం, పౌర్ణమి,అమావాస్య రోజుల్లో వేలాది మంది భక్తులు తరలివస్తుండటంతో అదనపు సదుపాయాలు కల్పించాలని సూచించారు. పుంగనూరు ప్రాంత అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు, పర్యాటక రంగ విస్తరణ, ఆలయ ఆదాయ వనరుల పెంపుపై కూడా సీఎంతో చర్చించినట్లు తెలిపారు. తమ వినతిని సీఎం సానుకూలంగా స్వీకరించి పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో లక్ష్మణ రాజు, శ్రీనివాస్ రాజు తదితర క్షత్రియ నాయకులు, వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ నాయకులు రైతు ల సమస్యలపై మంతని ఎమ్మార్వోకు వినతిపత్రం



**మన ప్రజావాణి. మంతిని ప్రతినిధి.** మంతిని లో ఈరోజు భారతీయ జనతా పార్టీ నాయకులు మంథని తాసిల్దార్ గారికి రైతు సమస్యలపై వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఆరుకాలం కష్టపడి రైతులు ధాన్యాన్ని సేకరిస్తేరాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయకుండా నత్త నడకన ధాన్యం కొనుగోలు చేస్తుంది ఇటీవల కురిసిన వర్షానికి వడ్లు తడిసి భారీ స్థాయిలో తడిస్తే కనీసం టా ర్పరిక్ కవర్లు కూడా వేయలేదు తడిసిన బస్తాలను గరిష్టంగా రెండు కిలోల చొప్పున అదనంగా ధాన్యాన్ని సేకరిస్తున్నారు అన్నం పెట్టే రైతన్న ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు దాని కారణం రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం ధాన్యం తూకం వేయడం లో అవకతవకలు దాని కారణం మిల్లర్లు వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలి వడ్లు కొనుగోలు చేయాలి అని బిజెపి డిమాండ్ చేస్తుంది ఈ కార్యక్రమంలో మండల కిషన్ మోర్చా అధ్యక్షుడు ఎలుక సదానందం కృష్ణ తిరుపతి అశోక్ శంకర్ సదానందం పాల్గొన్నారు

# కాణిపాకంలో వినాయక సదన్ ఆకామిడేషన్ బిల్డింగ్ ను ప్రారంభించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి.



**కాణిపాకం మే 21 ప్రజావాణి:** ఐరాల మండలంలోని శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానము నందు గురువారం ఉదయం 10 గంటలకు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దర్శించుకోవడం జరిగింది. అనంతరం ఆలయ మర్యాదలతో శాసన సభ్యులతో కలిసి స్వామివారిని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ప్రత్యేక దర్శనం చేసుకోవడం జరిగింది. దర్శనానంతరం ఆలయ అర్చకుల నుంచి వేదాస్వీరచనం స్వీకరించడం జరిగింది. అనంతరం భక్తుల సేవార్థం నూతనంగా నిర్మించిన వినాయక సదన్, ఆకామిడేషన్ బిల్డింగ్ ను స్థానిక శాసనసభ్యులతో కలిసి ఆయన ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి మీడియాతో మాట్లాడుతూ రూ.14.74 కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన వసతి గదులను భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చిన దేవాదాయ శాఖ అని తెలిపారు. కొత్తగా నిర్మించిన బ్లాకులో 108 గదులు ఆధునిక సౌకర్యాలతో భక్తులకు మెరుగైన వసతి ఏర్పాటు చేయడం జరిగిందని, రూ. 2.10 కోట్ల వ్యయంతో అత్యాధునిక ఫర్నిచర్, టేక్ వుడ్ పడకలు, సోఫాలు, డైనింగ్ టేబుల్స్, తదితర సదుపాయాలు తోపాటు ప్రతి గదిలో స్వామి వారి ఫోటో ఏర్పాటు చేసి ఆధ్యాత్మిక వాతావరణం లా దేవస్థానం కల్పించడం జరిగిందని భక్తులకు పరిశుభ్రమైన సౌకర్యవంతమైన వసతి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఆనం రామనానే నారాయణరెడ్డి వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 52 ఆలయాల్లో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారని భవిష్యత్తులో ఈ పథకాన్ని 116 ఆలయాలలో విస్తరింప చేయడానికి చర్యలు చేపడుతున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో త్వరలో గోదావరి పుష్కరాలు కృష్ణ పుష్కరాలు నిర్వహించబోతున్నామని తెలిపారు.కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో పురాతనమైన దేవాలయాలను అభివృద్ధి చేయడానికి ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయని, అర్ధగిరి మొగిలి ఆలయము టూరిస్ట్ హాబ్ గా అభివృద్ధి చేయడానికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. కాణిపాకం ఆలయం విస్తృతంగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు అమలు చేస్తున్నామని అరగొండ చౌడేశ్వరి ఆలయం ఆలయాన్ని అభివృద్ధి చేయడానికి అపోలో దాతల సహకారంతో దేవాదాయ ధర్మాదాయ శాఖ సహకారంతో త్వరలో పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అలాగే వివిధ ఆలయాలలో 106 ఈవో పోస్టులు ఏపీపీఎస్ ద్వారా పరీక్షలు నిర్వహించి భర్తీ చేయడానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే ఆలయాలలో పనిచేసే ఉద్యోగస్తులకు వేతనాలు మంజూరు చేయడానికి ప్రభుత్వం త్వరలో ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్, పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్, ఆలయం పాలకమండలి చైర్మన్ ఈవో పెంచల కిషోర్ అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మపేటలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

**ముదిగొండ మే 21 ప్రజావాణి :**ముదిగొండ మండల పరిధిలోని అమ్మపేట గ్రామంలో ఘనంగా భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ వడ్డెల్లి వీర రాఘవులు ఆధ్వర్యంలో అమ్మపేట గ్రామ ప్రధాన కూడలిలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా వర్ధంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు వీర రాఘవులు మాట్లాడుతూ వారి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డేల్లి రామారావు (నాగయ్య), ఊటుకూరి సాదు, ఉప సర్పంచ్ ఊటుకూరి గోపయ్య, ఏసురత్నం,చెంగపొంగు శ్రీను, పుల్లయ్య, సుకాసి వెంకయ్య, వడ్డెల్లి వెంకట్రావు, రేగళ్ల అప్పారావు ఊటుకూరి పాపయ్య , ప్రసాద్ , కోట వెంకటేశ్వర్లు యూత్ నాయకులు మామిడాల అనిల్ కుమార్, రాధాకృష్ణ వీరస్వామి మాజీ సర్పంచులు వడ్డేల్లి భూబేశ్వరి,ఊటుకూరి రాధమ్మ పార్టీ కార్యకర్తలు మహిళలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# పీర్జాదిగూడ ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

● రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి



**మేడిపల్లి మే 21( మన ప్రజావాణి)** బడుగు బలహీన వర్గాల నాయకులు,నవ భారత నిర్మాణ సృష్టికర్త దేశానికి దిశా నిర్దేశం చూపిన మార్గదర్శకుడు రాజీవ్ గాంధీ అని తుంగతుర్తి రవి అన్నారు.మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్‌పరిధిలోని బోడుప్పల్ సర్కిల్, మేడిపల్లి, పీర్జాదిగూడ డివిజన్లలో కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి పాల్గొని మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ భారతదేశాన్ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వైపు నడిపించిన మహోన్నత నాయకుడు రాజీవ్ గాంధీ.నేడు మనం వాడుతున్న టెలికాం,సమాచార సాంకేతిక విప్లవానికి ఆయనే పునాది వేశారని.పంచాయతీ రాజ్ వ్యవస్థ ద్వారా అధికార వికేంద్రీకరణ జరిపి, గ్రామాలకు నేరుగా నిధులు అందేలా చేసిన ఘనత రాజీవ్ గాంధీ గారిదేనని కొనియాడారు. రాజీవ్ గాంధీ ఆశయాలను,ఆయన దేశానికి చేసిన సేవలను స్ఫూర్తిగా తీసుకుని యువత మరియు కాంగ్రెస్ కార్యకర్తలు దేశాభివృద్ధికి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పేద,వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చూపిన బాటలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ నడుస్తుందని స్పష్టం చేశారు.?ఈ కార్యక్రమంలో జంగచారి, భాస్కర్,రంజిత్ కుమార్ రెడ్డి,కవిడె కుమార్,మోహన్ కుమార్,అడ్వకేట్ నాగరాజు,మహ్మద్ మజర్,బర్రె నాగరాజు,సోమయ్య,శరత్ గౌడ్, కపిల్,మహిళా అధ్యక్షురాలు దుర్గా,పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక కార్యక్రమాలు




**నంద్యాల జిల్లా శ్రీశైలం మే 21 (ప్రజావాణి):**దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్య కళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈరోజు (21.05.2026) శ్రీ రఘురామ భజన మండలి, నంద్యాల వారిచే భజన కార్యక్రమం నిర్వహించబడుతోంది.ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ భజన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమములో గణపతి స్తుతి, కనరండి కనరండి శ్రీశైలం, శ్రీశైలం శివమయం, శివ శివ అనరాద, అమ్మ పరమేశ్వరి, పాతాళగంగమ్మ, ఏవరికీ ఎవరయ్యా ఈశ్వరా, పంచభూతలనే భ్రమరాంబాదేవినే నమ్మితి మొదలైన పలు భక్తిగీతాలను, అష్టకాలను మొదలైన వాటిని హరికృష్ణ,తిరుమలేశ్వరరెడ్డి, రాఘవరెడ్డి, శివరామిరెడ్డి, భాస్కరరెడ్డి, శ్రీనివాసరెడ్డి, గోపాల్‌రెడ్డి, రమేష్ రెడ్డి, రమణారెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు ఆలాపించనున్నారు. ఈ కార్యక్రమానికి తబలా సహకారాన్ని శ్రీనివాస్‌రెడ్డి, హార్మోనియం సహకారాన్ని సూర్యచంద్రారెడ్డి, హనుమంతురెడ్డి అందించనున్నారు.కాగా శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ ధర్మపథం కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి

- మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో



**మందమర్రి, (మన ప్రజావాణి) మే 21:**మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని బి వన్ క్యాంపు కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యం లో భారత రత్నా, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద తిరుమల్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరి లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి ఆకారం రమేష్, సీనియర్ నాయకులు సొతుకు సుదర్శన్, పైడిమల్ల నర్సింగ్, సంగి సంతోష్ తో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళు లు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ భారత దేశం కోసం , ప్రజల సంక్షేమం కోసం, పెద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం , యువకులకు ఆదర్శంగా ఆనాడు మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ ఎనలేని సేవలు అందించారని పేర్కొన్నారు.అంతే కాకుండా భారత దేశం ప్రజలకోసం ప్రాణాలు సైతం అర్పించిన ఘనత గాంధీ కుటుంబానికే చెందుతుంది అని గుర్తు చేశారు.ఆనాటి ఇందిరమ్మ రాజ్యం మళ్ళీ భారతదేశంలో రావాలి అంటే యువకులు రాహుల్ గాంధీ ప్రధాని కావాలి. దేశంలో కాంగ్రెస్ పార్టీ జెండా ను ఎగురవేయాలి అని అన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన, ప్రజల సంక్షేమం అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు అని అన్నారు. అలాగే చెన్నూరు నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ నాయకత్వంలో దాదాపుగా 700 ల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరుగుతున్నాయి అని కొనియాడారు .అదేవిధంగా రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలో, రాష్ట్రంలో,దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారం తీసుకొని వచ్చే విధంగా, ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేస్తున సంక్షేమ పథకాలు ప్రజలలో వివరించి ప్రజలను చైతన్య పరచి ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్తలు అందరం కలిసి కట్టుగా నడుం బిగించి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సట్ల రవీందర్,మంకు రమేష్,నేరువట్ల శ్రీనివాస్,ఎర్ర రాజు,అందుగుల లక్ష్మణ్,పారుపల్లి శివరామకృష్ణ, ఆడెపు వేణు, పట్టణ ఉపాధ్యక్షులు రాచర్ల గణేష్, ఎండీ జమీల్, బీర వేణుగోపాల్, గోపిశెట్టి వీరన్న, బండి శంకర్,ప్రధాన కార్యదర్శులు వనం నర్సయ్య,సదానందం, వెంకటాద్రి, కార్యదర్శులు కత్తి రమేష్, వేముల శ్రీనివాస్, బత్తుల సతీష్, కుండే రామకృష్ణ, కార్యవర్గ సభ్యులు మొగిలి రమేష్,మహిళా నాయకురాలు గడ్డం రజిని,బత్తుల సరిత,రాధిక,కవిత యూత్ మండల ఉపాధ్యక్షు లు మాయ తిరుపతి, యూత్ కాంగ్రెస్ నాయకులు రాయబారపు కిరణ్, పానుగంటి లక్ష్మణ్, గట్ల సారంగపాణి,రాజేష్ ,సాత్విక్, అయాన్, మైనార్టీ నాయకులు ఎండీ షరీఫ్, యాకుబ్, మతిన్, జాఫర్, జుబేర్,మీడియా కమ్యూనికేషన్ మరియు సోషల్ మీడియా ఇంచార్జీలు చిప్పకుర్తి శశిధర్, మూడరపు శేఖర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కొందుర్గ్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనకి చేసిన ఫ్యూచర్ సిటీ కమిషనర్ తరుణ్ జోషి ఐ పి .ఎస్,..

- పోలీస్ స్టేషన్లో ప్రజలకు అందుతున్న వివిధ రకాల సేవలపై ఆరా..
- పోలీస్ స్టేషన్ పరిసరాలు మరియు క్వార్టర్స్ ను పరిశీలించిన డీసీపీ శిరీష మేడం, మరియు ఏసిపి లక్ష్మీనారాయణ..



**షాద్ నగర్ ప్రజా వాణి న్యూస్ మే 21:** కొందుర్గ్ మండలములోని స్థానికి పోలీస్ స్టేషను పోలీస్ ఉన్నతాధికారులు ఆకస్మిక తనకీ నిర్వహించారు ఇట్లీవలి కాలంలో పోలీస్ స్టేషన్లో నూతన ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ ఏర్పాటు అయ్యాక ఎలాంటి పోలీస్ సేవలు నిర్వహిస్తున్నారు ప్రజలకు వివిధ రకాల పోలీస్ సేవలు మరియు ఆన్ సైట్ ఎఫ్ఐ ఆర్ విధానం అలాగే వారు పోలీస్ స్టేషన్లో నిర్వహిస్తున్న వివిధ రకాల కేసుల వివరాలు మరియు వాటి అమలుకు స్థానిక పోలీసేవారు తీసుకుంటున్న చర్యలను గురించి ఫ్యూచర్ సిటీ కమిషనర్ గారు ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు.. అంతరం కమిషనర్ గారు పలు సూచనలు చేశారు 100 కాల్ కు వెంటనే రెస్పాండ్ కలవాలని సైబర్ క్రైమ్స్ పై ప్రజలకు అవేర్నెస్ సమావేశాలు నిర్వహించాలని రోడ్ భద్రతపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని తరచుగా గ్రామాలలో సమావేశాలు నిర్వహించి చట్టాలపై ప్రజలకు. అవగాహన సదస్సుకు నిర్వహించాలని మరియు డ్రగ్స్ పోక్స్కో లాంటి కట్టిన చట్టాలను ప్రజల్లోకి వెల్లివివరించాలని తెలిపారన్నారు అనంతరం స్టేషన్ పరిసత్రాలను మరియు పోలీస్ క్వాటర్స్ లను పరిశీలించినట్లు స్థానిక పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎల్ రవీందర్ నాయక్ గారు మీకుయాకు తెలిపారు...ఈ ఆకస్మిక తనకీ కార్యక్రమంలో ఫ్యూచర్ సిటీ కమిషనర్ తరుణ్ జోషి ఐపిఎస్ ,షాద్నగర్ డి సి పి శిరీష్ , ఎ సిపి లక్ష్మీ నారాయణ, రూరల్ సి. ఐ శ్రీనివాస్ మరియు స్థానికి పోలీస్ సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు..

# రైతులను నిలువునా దోచుకుంటున్న బ్రోకర్ కాంగ్రెస్

- మిల్లర్లతో కుమ్మక్కై ఏ గ్రేడ్ ధాన్యాన్ని బి గ్రేడ్ గా మార్చి దోపిడి
- మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో ఇల్లందకుంట ఎమ్మార్వో భాస్కర్ కి వినతి ప్రతం అందజేసిన బిజెపి నాయకులు





**జమ్మికుంట మే 21( ప్రజావాణి):**కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని, 'తాలు' 'తరుగు' మరియు 'బి-కేటగిరి' పేరుతో సాగుతున్న దోపిడీని అరికట్టాలని, వర్ష సూచన ఉన్నందున కొనుగోళ్లను సత్వరమే పూర్తి చేయాలని భారతీయ జనతా పార్టీ ఇల్లందకుంట మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో ఇల్లందకుంట ఎమ్మార్వో భాస్కర్ కి వినతి ప్రతం ఇవ్వడం జరిగింది పురస్కరించుకొని తమరి దృష్టికి తీసుకువచ్చేది ఏమనగా ప్రస్తుతం మండలంలోని కొనుగోలు కేంద్రాలకు ధాన్యం, వడ్ల తీసుకువచ్చి రైతులు నెల రోజులుగా పడిగాపులు కాస్తూ తీవ్ర నరకయాతన అనుభవిస్తున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి, ప్రణాళికా లోపం కారణంగా కొనుగోళ్లు సకాలంలో పూర్తి కాకపోవడంతో విసిగిపోయిన రైతాంగం రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందిముఖ్యంగా క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న కింది సమస్యలను తక్షణమే పరిష్కరించాలని బీజేపీ పక్షాన డిమాండ్ చేస్తున్నాము:బి-కేటగిరి మోసాలను అరికట్టాలి: జిల్లావ్యాప్తంగా సింహభాగం అత్యంత నాణ్యమైన ధాన్యాన్ని సైతం కావాలనే 'బి-కేటగిరి' కింద జమ కడుతున్నారు. తద్వారా క్వింటాలుకు 20 రూపాయల వరకు తక్కువ ధర చెల్లిస్తూ రైతులకు చెందాల్సిన సొమ్ము మిల్లర్లు లక్షలాది రూపాయలు దోచుకుంటున్నారు. అధికారులు ప్రేక్షక పాత్ర వహించకుండా నాణ్యమైన ధాన్యానికి పూర్తి మద్దతు ధర దక్కేలా చూడాలి.

కాటా చిట్టి ప్రకారమే పేమెంట్: కొనుగోలు కేంద్రాల్లో వేసిన కాటా (తూకం) చిట్టి ప్రకారం మాత్రమే రైతులకు పూర్తి పేమెంట్ చెల్లించాలి. రైస్ మిల్లర్లు ' తాలు ' 'తరుగు' పేరుతో అదనంగా కిలోలు తగ్గించుకునే దోపిడీని తక్షణమే నివారించాలినిబంధనలు ఉల్లంఘించే మిల్లర్లు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులపై క్రిమినల్ కేసులునమోదుచేయాలిటార్పాలిన్ల సరఫరా: ప్రస్తుతం ఏ కొనుగోలు కేంద్రంలోనూ సరిపడా టార్పాలిన్లు లేవు. వర్ష సూచన ఉన్నందున తడిసి ధాన్యం రంగు మారకుండా రైతులకు తక్షణమే తార్పాలిన్లను అందుబాటులోకి తీసుకురావాలిరవాణా వేగవంతం చేయాలి: వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ధాన్యం తడిసిపోకుండా ఉండేందుకు తక్షణమే అదనపు లారీలను ఏర్పాటు చేసి, రాబోయే రెండు మూడు రోజుల్లో కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని పూర్తిగా మిల్లులకు తరలించాలి.రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని తాము తక్షణమే స్పందించి, ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు న్యాయం చేయాలని భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాము. లేనిచో రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నాము.ఈకార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గుత్తికొండ రాంబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుల రమేష్,కంకణాల రవీందర్ రెడ్డి,ఇంగ్లే ప్రభాకర్,సర్పంచ్ లు తోడేటి శ్రీనివాస్, రేణికుంట్ల కుమార్, రామంచ సంపత్, సప్పి రాజేష్,ఎండీ షఫీ,రావుల విజయ్ బాబు,సామ కర్ణాకర్ రెడ్డి, చింతల ఐలయ్య, గుడికందుల పావని, కొక్కుల దేవేందర్, జిల్లెల్ల శ్రీపాల్ రెడ్డి,దేవునూరి లచ్చన్న,మద్దూరి మల్లేష్,ఇంగ్లే రమేష్, ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి,మేకల మురళి తదితరులు పాల్గొన్నారు

# భారత దేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

- పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి అర్పించారు







**జమ్మికుంట మే 21( ప్రజావాణి):**జమ్మికుంట పట్టణంలోని భారత దేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమం జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో గాంధీచౌరస్తాలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దేశిని కోటి ఢ జిల్లా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ములుగురి సదయ్య మాట్లాడుతూ భారత దేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమం జమ్మికుంట పట్టణంలో ఘనంగా నిర్వహించాము రాజీవ్ గాంధీ అతిపిన్నవయసులో ప్రధానమంత్రి పదవి చేపట్టి సాంకేతిక టెక్నాలజీని రంగంలో సంస్కరణలు తీసుకురావడం వల్లనే మనం టెలిఫోన్ సెల్ ఫోన్స్ ఇంటర్నెట్ వాడుతున్నాం అంటే అప్పుడు రాజీవ్ గాంధీ తీసుకొచ్చిన సంస్కరణలు అని చెప్పక తప్పదు 21 సంవత్సరాల ఓటు హక్కు ఉంటే దాన్ని 18 సంవత్సరాలకే కుదించిన ఘనత కూడా రాజీవ్ గాంధీ అని చెప్పక తప్పదు అనేకమైన అభివృద్ధి పనులతో పాటు యువత రాజకీయాల్లోకి రావాలని ఈ దేశానికి యువతే వెన్నుముక అని యువతను ప్రోత్సహించినారు రాజీవ్ గాంధీ ఆశయ ల కోసం ఈరోజు రాహుల్ గాంధీ అనేకమైన కార్యక్రమాలు చేస్తున్నారు కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ ఒక సైనికుల పనిచేసి రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రి చేయాలని పిలుపు నిచ్చారు కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి దుబ్బ మల్లన్న చైర్మన్ ముద్దమల్ల రవీందర్ మార్కెట్ డైరెక్టర్ రాజేశ్వరరావు కౌన్సిలర్ చందా రాజు కుడాడి తిరుపతి మాచర్ల రాజు ఉగ్గు రమేష్ పాతకాల అనిల్ కాంగ్రెస్ నాయకులు పొన్నగంటి రవీందర్ బొంగోని వీరన్న రామ్ రెడ్డి పంజాల అజయ్ దొడ్డ శ్రీకాంత్ పొన్నగంటి మధు మైనార్టీ సెల్ అధ్యక్షులు సలీం యూత్ కాంగ్రెస్ నాయకులు గంగారపు మహేష్ ఎలగందల శ్రీహరి దేవనూరు వినయ్ లింగారావు పోతుల శ్రీనివాస్ చిన్నింటి నాగేందర్ పవన్ ప్రవీణ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# 3 నెలల్లో నర్సింహులగూడెం నుంచి గోప తండా బీటీ రోడ్డు పూర్తి చేయాలి

- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి






**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**3 నెలల్లో నర్సింహులగూడెం నుంచి గోప తండా వరకు బీటీ రోడ్డు పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. కూసుమంచి మండలం ఎర్రగడ్డ తండా వద్ద నర్సింహులగూడెం నుంచి గోప తండా వరకు 7 కోట్ల 15 లక్షల వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌తో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఎంపీగా ఉన్న సమయంలో ఈ రహదారి సమస్యల కారణంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఎన్నోసార్లు ప్రత్యక్షంగా చూశానని తెలిపారు. ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదంతో నేడు మంత్రి స్థాయికి ఎదిగానని, మంత్రి హోదాలో ఈ రహదారి నిర్మాణానికి అవసరమైన అన్ని నిధులను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు.7 కోట్ల 15 లక్షల వ్యయంతో చేపట్టిన ఈ బీటీ రోడ్డు నిర్మాణంతో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ప్రస్తుతం చేపట్టిన రహదారి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభోత్సవం నిర్వహిస్తామని వెల్లడించారు.నర్సింహులగూడెం గ్రామ అభివృద్ధికి ఇప్పటి వరకు మొత్తం 17 కోట్ల నిధులనుమంజూరు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థికపరిస్థితులు అనుకూలంగా లేకపోయినా ప్రజల సంక్షేమాన్ని ప్రభుత్వం నిరంతరం కొనసాగిస్తోందని మంత్రి స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి పథకాలను ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు.గురుకులాల్లో డైట్ ఛార్జీలను 40 శాతం పెంచడంతో పాటు కాస్మొటిక్ ఛార్జీలను 200 శాతం పెంచినట్లు తెలిపారు. యువతకు 72 వేల ఉద్యోగాలు కల్పించామని, రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ అమలు చేశామని మంత్రి పేర్కొన్నారు. సన్న ధాన్యానికి 500 రూపాయలు బోనస్ అందిస్తున్నామని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనల మేరకు ఎర్రగడ్డ తండా బీటీ రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పనుల అమలులో అధికారులు సమన్వయంతో పనిచేసి నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈ పంచాయతీ రాజ్ వెంకట్ రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, సర్పంచులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగి అవినీతి ఆరోపణలపై కమిషనర్‌కు ఫిర్యాదు

- తెలంగాణ జన సమితి టీజేఎస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు అరికిల్ల భానుచందర్






**జమ్మికుంటమే 21 (ప్రజావాణి):**జమ్మికుంట నూతన మున్సిపల్ కమిషనర్ గా వచ్చిన మల్లికార్జున్ ని కాంగ్రెస్ పార్టీ,టీజేఎస్ నాయకులు యగ్గని శ్రీనివాస్,అరికిల్ల భానుచందర్ లు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జమ్మికుంట మున్సిపాలిటీలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగి బోల్ల సదానందంపై వస్తున్న అవినీతి ఆరోపణలపై తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం మున్సిపల్ కమిషనర్‌కు లిఖితపూర్వక ఫిర్యాదు అందించడం జరిగింది.గత కొద్దిరోజులుగా చెత్త సేకరణ వాహనాల డ్రైవర్లు సదానందంపై తీవ్ర అవినీతి ఆరోపణలు చేస్తున్నారని,గతంలో జరిగిన ఏసీబీ అధికారుల విచారణలో కూడా లక్షల రూపాయల అవినీతికి సంబంధించి ఇతని పేరే ప్రముఖంగా వినిపించిందని నాయకులు ఫిర్యాదులో పేర్కొన్నారు. అయినప్పటికీ గత మున్సిపల్ అధికారులు ఇతనిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా విధుల్లో కొనసాగించడంపై స్థానిక ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.ఇటీవల ఓ మున్సిపల్ కౌన్సిలర్ పేరుతో,ఒక మున్సిపల్ డ్రైవర్‌తో మాట్లాడినట్లు చెబుతున్న ఆడియో రికార్డింగ్ సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోందని వారు గుర్తుచేశారు ఒక కౌన్సిలర్ బహిరంగంగానే సదానందంపై ఆరోపణలు చేస్తున్నా అధికారులు స్పందించకపోవడం వల్ల మున్సిపల్ శాఖపై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ వ్యవహారంపై మున్సిపల్ కమిషనర్ స్పందించి తగిన చర్యలు తీసుకోకపోతే, ఈ అవినీతి అంశాన్ని మున్సిపల్ రీజినల్ డైరెక్టర్ ఆర్ డి ఎం ఏ, జిల్లా కలెక్టర్, అలాగే మున్సిపల్ శాఖ రాష్ట్ర కమిషనర్ దృష్టికి తీసుకెళ్తామని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి యగ్గని శ్రీనివాస్, తెలంగాణ జన సమితి టీజేఎస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు అరికిల్ల భానుచందర్ స్పష్టం చేశారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# కాంగ్రెస్ సర్కార్ పాలలో రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది

- మొక్కజొన్న రైతులపై కాంగ్రెస్ సర్కార్ కక్ష సాధింపుకొనుగోళ్లలో విఫలం
- ట్రేడర్లకు మేలు చేసే రైతులకు అన్యాయం నిలువు దోపిడీ చేస్తారా
- మొక్కలకు కనీస మద్దతు ధర (ఎమ్ ఎస్ పి )ధర రూ.2400/
- అధికారులు, ట్రేడర్లతో కుమ్మక్కై కొనుగోలు చేస్తుంది రూ.1600/- లకే
- రైతులను దోచుకుంటున్న ట్రేడర్లు, అధికారులపై చర్యలు తీసుకోవాలి
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి







**జమ్మికుంట మే 21 (ప్రజావాణి):** అహోరాత్రులు శ్రమించి చెమటోడ్చి పండించిన పంటను అమ్ముకోవడానికి అన్నదాతలు అష్ట కష్టాలు పడుతున్నారని కాంగ్రెస్ సర్కార్ పాలనలో రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు . గురువారం రోజున జమ్మికుంట మార్కెట్ యార్డ్ లో మక్క కొనుగోలు కేంద్రాల ను స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ 20 రోజులైనా మక్కలు కొనుగోలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు కొనుగోలు కేంద్రాల్లో కాంగ్రెస్ ఉదాసీనత వైఖరి స్పష్టంగా కనిపిస్తుందన్నారు. గన్నీ బ్యాగులు సరఫరా చేయలేక ధాన్యాన్ని తరలించడానికి వాహనాలు ఏర్పాటు చేయలేక , తూకం వేయడానికి కేంద్రాలలో కనీసం కూలీలను కూడా ఏర్పాటు చేయలేని దౌర్భాగ్యస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నందుకు సిగ్గుతో తలదించుకోవాలన్నారు. మొక్కజొన్న రైతులపై కాంగ్రెస్ సర్కార్ కక్ష సాధింపుచర్యలకుపాల్పడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మక్కల కొనుగోలు ప్రారంభించకపోవడంతో రైతులు మార్కెట్ యార్డులోనే పడిగాపులు కాస్తున్నారని , ఇదే అదునుగా భావించిన కొంతమంది దళారులు, ట్రేడర్లు రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. మక్కలకు కనీస మద్దతు ధర (ఎమ్ ఎస్ పి )ధర రూ. 2400/-ఉంటే , కొంతమంది అధికారులు, ట్రేడర్లతో కుమ్మక్కై రైతులనుండి రూ. 1600/- రూ. 1800లకే మొక్కజొన్న పంటను కొనుగోలు చేస్తూ రైతాంగాన్ని తీవ్రంగా మోసం చేస్తున్నారన్నారు. పంటలను సకాలంలో కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తూ దళారులను పెంచి ప్రోత్సహిస్తూ రైతులను నిలువు దోపిడి చేయిస్తుందని ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి రైతాంగ సంక్షేమం అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి లేదనే విషయం ఇలాంటి సంఘటనలతో స్పష్టంగా అర్థమవుతుందన్నారు రైతులకు అన్యాయం చేయకుండా ఇప్పటికైనా న్యాయం జరిగే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని యార్డులో ఉన్న మొక్కజొన్న పంటను ఎమ్మెస్పీ దర చెల్లించి పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే అధికారులు ట్రేడర్లు కుమ్మక్కై రైతాంగాన్ని నిలుదోపిడి చేస్తున్న వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి తో పాటు బిజెపి మండలాధ్యక్షుడు రమేష్ యాదవ్, పట్టణాధ్యక్షుడు కొలకాని రాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పుప్పాల రఘు, మాజీ జిల్లా కార్యదర్శి కనుమల్ల గణపతి, బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు సంపత్ రావు, మాజీ మండలాధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు, సర్పంచి పుప్పాల రాజారం , శీలం శ్రీనివాస్ , రాజేష్ ఠాగూర్ , మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ టంగుటూరి రాజ్ కుమార్, ఆవుల తిరుపతి, జీడి మల్లేష్, మెరుగు శ్రీనివాస్, తూర్పాటి శంకర్, కైలాసకోటి గణేష్, రాచేపల్లి ప్రశాంత్, శ్రీవర్తి ప్రవీణ్ కొమ్ము అశోక్ ఆడవాళ్ళ శ్రీధర్, ఆకుల పోశయ్య, తిరుపతి, కొండ్ల నగేష్, సమ్మిరెడ్డి గట్టు వీరన్న చంద్రమౌళి వెంగళరావు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు

# నిత్యవసర వస్తువుల పంపిణీ

- ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో





**మందమర్రి, (మన ప్రజావాణి) మే 21:** ఆకునూరి సరిత 5వ వర్ధంతి సందర్భంగా,మందమర్రి 3వ జోన్ లో నివసిస్తున్న నిరుపేద కుటుంబమైన ఎడ్ల రాజు, యాపిల్ ప్రాంతాల్లో నివసిస్తున్న సుబ్బారావు కుటుంబానికి నిత్యవసర వస్తువుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు నంది పాట రాజ్ కుమార్ మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న ఎడ్ల రాజు, వృద్ధాప్యంతో పాటు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారి కుటుంబ పరిస్థితిని గమనించిన స్థానికులు ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీని సంప్రదించారు. సమాచారం అందుకున్న వెంటనే స్పందించిన సొసైటీ, గురువారం రోజున ఎడ్ల రాజు, సుబ్బారావుల రెండు కుటుంబాలకి నిత్యవసర వస్తువులను అందజేసింది. ఇంతకుముందు కూడా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ తరఫున ఈ కుటుంబానికి సహాయం అందించబడిందని, భవిష్యత్తులో కూడా తమ సొసైటీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ఆకునూరి నందు వారికి, వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎండి జావిద్ పాషా, శ్రీనివాస్, దిలీప్, నంది పాట రవి , శ్రీనివాస్ ,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి ఘన నివాళి..

- ఫరూక్ నగర్ మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద నివాళులు..
- కార్యక్రమంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు







**షాద్ నగర్ ప్రజా వాణి మే 21:** ప్రధానమంత్రిగా దేశాన్ని సాంకేతికంగా ఎంతో ముందుకు నడిపి ప్రజలలో తనదైన ముద్ర వేసిన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ తోపాటు కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లి ఫరూక్ నగర్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల వద్దగల రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేశానికి ఆయన అందించిన సేవలు, దేశం కోసం చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వాం, వైస్ చైర్మన్ అందే మోహన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, పట్టణ అధ్యక్షుడు నలమోని శ్రీధర్ సీనియర్ నేతలు ఆగిర్యాల కృష్ణారెడ్డి, గంగన్న గూడ దామోదర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాయికల్ శ్రీనివాస్, పురుషోత్తం రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, కౌన్సిలర్ల రాజు నాయక్, మురళి మోహన్ అప్పి , పెంటయ్య, దిలీప్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నేతలు దంగు శ్రీనివాస్ యాదవ్, ఇబ్రహీం, జితేందర్ రెడ్డి, ఆగిర్ రవి కుమార్ గుప్తా, శ్రీను నాయక్, జాంగారి రవి, మధవులు యాదవ్, జమాల్ పూర్ చందూలాల్, ముభరక్ ,జెపి జయప్రకాష్, డాకం మనీష్,సర్పంచులు శ్రీనివాస్, ఆర్ బాబు నాయక్ , రమేష్, సింగిల్ విండో చైర్మెన్ లు అశోక్, పద్మరావు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, నేతలు సయ్యద్ ఖదీర్, లింగారెడ్డి గూడ అశోక్, నడి కూడ యాదగిరి యాదవ్, మధుర పూర్ శ్రీనివాస్, చేగురు శ్రీశైలం, సీతారాం, మంగ మధు, బుడ్డ నర్సింహులు, ఎలికట్ల శ్రీశైలము, మోహన్ నాయక్, వినయ్ గౌడ్, సుమన్ నాయక్, మార్గం రాజేష్ రోమియో రమేష్, మహబూబ్, శ్రీనాథ్, మహేందర్, విర్లపల్లి అన్వర్, ఆర్ల యాదయ్య, జుట్టు అనిల్, కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు..

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి.

- పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు..



**కోదాడ, మే 21/ ప్రజావాణి :** భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను కోదాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ శాస్త్ర, సాంకేతిక రంగాల ప్రగతికి, యువతకు ఓటు హక్కు కల్పనలో రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.. దేశం కోసం ఆయన చేసిన త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి, సీనియర్ రాష్ట్ర నాయకులు ఎర్నేని బాబు, కౌన్సిలర్లు కందుల కోటేశ్వరరావు, కొల్లా కోటిరెడ్డి, కాంపాటి శ్రీను, తూణం కృష్ణ, పాశం శ్రీను, గుండపునేని నాగేశ్వరరావు, కట్టెబోయిన శ్రీను, షాబుద్దీన్,సుందరి వెంకటేశ్వర్లు, వంగూరి గోపి,ధన మూర్తి,సైదిబాబు, గంధం పాండు, ఉప్ప గండ్ల శ్రీను, సుశీల రాజు, రామిశెట్టి హరి ప్రసాద్, పిడతల శ్రీను, గుండపంగు రమేష్, లచ్చిమల్ల రామ్మోహన్,రహీం, శోభన్, రహీం, బాజాన్,నజీర్, అలీ భాయ్, ముస్తఫా, ఖాజా గౌడ్, పత్తిపాక జనార్ధన్, బండారు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# మామిడిపండ్ల సీజన్ అని జ్యూస్ లు తెగ తాగేస్తున్నారా? ఇది మీ కోసమే!

వేసవి సీజన్లో అందరూ బాగా ఇష్టంగా తినే పండ్లు మామిడి పండ్లు. అటువంటి మామిడి పండ్లలో ఫుల్ పోషకాలు ఉంటాయి. మామిడి పండ్లు కేవలం రుచి మాత్రమే కాదు ఎన్నో మంచి చేసే గుణాలు, ఎన్నో పోషకాలతో నిండి ఉంటాయి. అటువంటి మామిడి పండ్లను తినే విషయంలో కాస్త జాగ్రత్తలు పాటించాలి. బాగా పోషకాలు ఉన్నాయని ఎక్కువగా తింటే కష్టం మీకే.. ఎక్కువ జ్యూసులు తాగినా నష్టం మీకే.ఆరోగ్యం పై మామిడి పండ్ల ప్రభావం మామిడిపండ్ల లో విటమిన్ ఏ, విటమిన్ సి, ఫైబర్ తోపాటు అనేక రకాల పోషకాలు ఉంటాయి. మామిడి పండు మన శరీరంలో రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. మామిడిపండు మన జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మామిడి పండు చర్మ సౌందర్యాన్ని పెంచుతుంది.మామిడి జ్యూస్ వీరికి చాలా డేంజర్ మామిడిపండును చాలామంది జ్యూస్ గా చేసుకుని తాగుతూ ఉంటారు. మామిడి పండుతో మిల్క్ షేక్ తయారు చేసుకుని తాగేవారు కూడా లేకపోలేదు. వేసవిలో చాలామంది మామిడిపండు జ్యూస్ ను ఇష్టంగా తాగుతారు. అయితే కొన్నిరకాల అనారోగ్య సమస్యలతో బాధపడేవారు మామిడిపండు జ్యూస్ తాగకూడదు. ఎందుకంటే మామిడిపండ్లలో సహజ చక్కెర ఉంటుంది. ఇక జ్యూస్ గా చేసుకున్నప్పుడు అందులో మరింత చక్కెరను కలుపుతారు. ఇది మధుమేహం బాధితులకు తీవ్ర అనారోగ్యానికి కారణమవుతుంది.

మ్యాంగో జ్యూస్ తాగితే ఈ సమస్యలు ఇబ్బంది పెడతాయి చాలామంది బరువు తగ్గాలి అనుకునేవారు మ్యాంగో జ్యూస్ తాగకుండా ఉంటేనే మంచిది. మ్యాంగో జ్యూస్ లో అధిక క్యాలరీలు ఉండడం వల్ల బరువు పెరిగే ప్రమాదం ఉంటుంది. కాబట్టి బరువు తగ్గాలని భావించేవారు మ్యాంగో జ్యూస్ తాగకూడదు. ఇదే సమయంలో ఎవరైతే జీర్ణ సంబంధమైన సమస్యలతో బాధపడుతున్నారో వారు మ్యాంగో జ్యూస్ తాగకుండా ఉంటేనే మంచిది. ఎసిడిటీ, గ్యాస్ సమస్యలతో బాధపడేవారు మ్యాంగో జ్యూస్ తీసుకోవద్దు. ఈ వ్యాధులు ఉన్నవారికి మ్యాంగో జ్యూస్ మంచిది కాదు కాలేయ సంబంధిత సమస్యల విషయంలో కూడా మ్యాంగో జ్యూస్ తాగకుండా ఉంటేనే మంచిది. కొంతమందికి మామిడిపండ్ల అలర్జీ ఉంటుంది. ఇక వారు కూడా మామిడి పండు జ్యూస్ జోలికి పోకుండా ఉంటే మంచిది. అటువంటి వారు కూడా మామిడిపండ్ల జ్యూస్ తాగితే అలర్జీలు వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి వారు కూడా తాగకుండా ఉంటేనే మంచిది.మామిడి పండ్ల జ్యూస్ విషయంలో రిస్ట్రిక్షన్ మామిడి పండ్లను తినడానికి, మామిడి జ్యూస్ ను మిల్క్ షేక్ లను తాగడానికి ఒక పద్ధతి ఉంటుంది. ఇక రోగాలతో ఉన్నవారు తాగకుండా కొంత రిస్ట్రిక్షన్ కూడా ఉంటుంది. కనుక మామిడి జ్యూస్ ను పైన పేర్కొన్న అనారోగ్య సమస్యలు ఉన్నవారు తాగకుండా ఉంటేనే మంచిది.

# ఒక సీఎం రాయిని పాతారు.. ఒక సీఎం మొక్కలు నాటారు..

- అంతకుమించి పాలమూరు ప్రాజెక్టుకు కాంగ్రెస్ చేసింది ఏమిటి..
- కేంద్రంలో, రాష్ట్రంలో ఉన్నది మీ ప్రభుత్వమే కదా..
- కెసిఆర్ వచ్చాకే ఐదు జలాశయాలు పూర్తి చేశారు..
- ఒక్క లక్ష్మీదేవిపల్లి మాత్రమే పెండింగ్..
- మమ్మల్ని విమర్శించడం కాదు.. దమ్ముంటే లక్ష్మీదేవి పల్లి పూర్తి చేయండి..
- కాంగ్రెస్ కు షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ సవాల్




**షాద్ నగర్ ప్రజా వాణి మే 21:** దేశంలో 80 ఏళ్ల పాలన వ్యవస్థలో అత్యధిక శాతం కాంగ్రెస్ పార్టీ ఉంది.. తెలుగుదేశం పార్టీ కూడా ఇక్కడ అధికారం చలాయించింది.. కానీ ఏ ప్రభుత్వ హయాంలో కూడా పాలమూరు ప్రాజెక్టు ముందడుగు వేయలేదు.. కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాకే ఆ ప్రాజెక్టుకు రూపాన్ని ఇచ్చారు.. ఐదు జలాశయాలను పూర్తి చేశారు.. విమర్శలు మాని మీకు దమ్ముంటే లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ను వెంటనే పూర్తి చేయండి.. అని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ధ్వజమెత్తారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తో కలిసి తెలంగాణ భవన్లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ కరువు కోరల్లో చిక్కుకున్న పాలమూరు జిల్లాలో వర్షాలు లేక, వ్యవసాయం సక్రమంగా సాగక రైతులు రాష్ట్రాన్ని దాటి వలస కూలీలుగా వెళ్ళిపోతుంటే చూడలేక అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలమూరు ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా ఐదు లిఫ్టులను విజయవంతంగా పూర్తి చేశారని, ఒక లక్ష్మీదేవి పల్లి మాత్రమే మిగిలిపోయిందని, బీఆర్ఎస్ అధికారంలో ఉండి ఉంటే అది కూడా పూర్తయ్యేదని అన్నారు. అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి శిలాఫలకం వేస్తే, తర్వాత వచ్చిన ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి మొక్కలు నాటి వెళ్లారు తప్ప ప్రాజెక్టు ఘోష పట్టించుకోలేదని అన్నారు. బిజెపికి ముందు కేంద్రంలో , బీఆర్ఎస్ కు ముందు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీయే అధికారంలో ఉందని, మరి ఆ సమయంలో పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎందుకు ఇప్పించలేదని ప్రశ్నించారు. ప్రస్తుతం మంత్రిగా ఉన్న జూపల్లి కృష్ణారావు తమ ప్రభుత్వ హయాంలో కూడా మంత్రిగా ఉన్నారని, అప్పటి పరిస్థితులు అన్నీ దగ్గరుండి చూసి కూడా ఇప్పుడు ఇలా మాట్లాడడం హాస్యాస్పదమని అన్నారు. ఇప్పుడు జిల్లా మంత్రి, జిల్లా సీఎం కూడా ఉన్నందున పాలమూరు ప్రాజెక్టును తేలికగా పూర్తి చేసేందుకు అవకాశం ఉంటుందని వివాదాలు, విమర్శించడానికి ఎత్తైన ప్రాంతంలో ఉండి అందరికీ ప్రయోజనకరంగా మారే లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ను పూర్తి చేయాలని హితువు పలికారు..

# హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ భారీ డేటా సెంటర్ ఈ ఏడాదిలోనే ప్రారంభం!

**హైదరాబాద్ :**అంతర్జాతీయ ఐటీ దిగ్గజ సంస్థ మైక్రోసాఫ్ట్, హైదరబాద్‌లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న అతిపెద్ద డేటా సెంటర్‌ను కొన్ని నెలల్లోనే అందుబాటులోకి తెచ్చేందుకు సన్నాహక ఏర్పాట్లు చేస్తోంది. దక్షిణ భారత ఐటీ హబ్ అయిన హైదరాబాద్‌లో ఈ భారీ డేటా సెంటర్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని మైక్రోసాఫ్ట్ ఇండియా, దక్షిణాసియా అధ్యక్షుడు పునీత్ చందోక్ ఓ ఈవెంట్?లో వెల్లడించారు. దేశీయంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్లౌడ్ కంప్యూటింగ్ సేవలకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో ఈ ప్రాజెక్టును అత్యంత వేగంగా పూర్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. భారత్‌లో మైక్రోసాఫ్ట్ అందిస్తున్న అజూర్ క్లౌడ్ సర్వీసెస్ తోపాటు, కోపైలెట్ 365 ఏఐ అసిస్టెంట్లకు మార్కెట్లో మంచి ఆదరణ లభిస్తోందని పేర్కొన్నారు.ప్రపంచంలో నే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఐటీ మార్కెట్లలో ఇండియా ముందంజలో ఉంది. ఇక్కడ 100 కోట్ల మందికి పైగా ఇంటర్నెట్ సేవల వినియోగదా రులున్నారు. స్కిల్స్ ఉన్నవా



రి లభ్యతా కూడా అధికంగా ఉంది. ఈ నేపథ్యంలోనే గతేడాది చివరిలో మైక్రోసాఫ్ట్ రూ.1.45 లక్షల కోట్ల భారీ పెట్టుబడి ప్లాన్‌ను ప్రకటించింది. ఇందులో అధిక మొత్తం హైదరాబాద్‌లోని డేటా సెంటర్ల విస్తరణకే పెట్టనుంది. ఇప్పటికే సంస్థకు పుణె, చెన్నై, ముంబయిలలో డేటా సెంటర్లు ఉన్నా, హైదరాబాద్‌లో నిర్మిస్తున్న డేటా సెంటర్ల సముదాయం అన్నింటికన్నా అతి పెద్ద దానిగా నిలవనుంది.మేం ఎంతో ముందున్నాం : దేశంలో కొత్తగా అమల్లోకి వచ్చిన డిజిటల్ వ్యక్తిగత డేటా రక్షణ చట్టం నిబంధనల ప్రకారం వినియోగదారుల డేటాను స్థానిక సర్వర్లలోనే భద్రపరచడం అనివార్యం. ఈ నేపథ్యంలోనే మైక్రోసాఫ్ట్ హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్న అతి పెద్ద భారీ డేటా సెంటర్ నిబంధనల అమలుకు ఎంతో కీలకం కానుంది. గూగుల్, అమెజాన్ వంటి సంస్థల నుంచి గట్టి పోటీ ఉన్నప్పటికీ, మౌలిక వసతుల కల్పనలో తాము ఎంతో ముందున్నామని పునీత్ చందోక్ ధీమా వ్యక్తం చేశారు.మైక్రోసాఫ్ట్ ప్రపంచవ్యా ప్తంగా విడుదల చేస్తున్న పలు కీలక ఏఐ ఫీచర్ల రూపకల్పనలో ఇండియన్ ఇంజినీర్ల పాత్ర ఎంతో ఉందని చందోక్ వెల్లడించారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా మైక్రోసాఫ్ట్‌లో 22,000 మందికి పైగా ఎంప్లాయిస్ పనిచేస్తున్నారని, ప్రస్తుతం మార్కెట్లో ఆర్టిఫిషియల్ నిపుణులకు డిమాండ్ విపరీతంగా పెరిగిందని చెప్పారు. సరైన ప్రతిభావంతులను ఎంచుకోవడం ఐటీకీ సవాలుగా మారిందని ఆయన అభిప్రాయపడ్డా రు. ఈ సవాళ్లను అధిగమిస్తూనే భారత్‌లో ఏఐ విప్లవానికి మైక్రోసాఫ్ట్ సారథ్యం వహిస్తుందని పునీత్ ఆశాభావం వ్యక్తం చేశారు.

షాద్‌నగర్ పరిసరాల్లో : హైదరాబాద్ సమీపంలోని షాద్‌నగర్ (41 ఎకరాలు), మేకగూడ (22 ఎకరాలు) చందన్‌వెల్లిలో 53 ఎకరాల స్థలంలో మైక్రోసాఫ్ట్? సంస్థ తమ డేటా సెంటర్ల సముదాయాన్ని నిర్మిస్తోంది. సమీపంలోని కొత్తూర్, నందిగామ ప్రాంతాల్లో కూడా పలు స్థలాలు కొనుగోలు చేసినట్లు విశ్వసనీయ సమాచారం.ఐటీ దిగ్గజాల అండ : దేశీయ ఐటీ సంస్థలైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), ఇన్ఫోసిస్‌తో పాటు కాగ్నిజెంట్ వంటి సంస్థలు మైక్రోసాఫ్ట్ ఏఐ సేవలను భారీ స్థాయిలో ఇప్పటికే వినియోగిస్తున్నాయి. ఈ సంస్థలు ఒక్కోటి దాదాపు 50,000 కు పైగా కోపైలెట్ లైసెన్సులను కొనుగోలు చేశాయి. దీంతో మౌలిక వసతుల అవసరం మరింతగా పెరిగింది.

# మందుబాబులకు బిగ్ షాక్.. జూన్ 2 తర్వాత మద్యం ధరల పెంపు.. కమిటీ సిఫార్సులు

**హైదరాబాద్ :**తెలంగాణలో మద్యం ప్రియులకు షాక్ ఇచ్చే ందుకు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రెడీ అయినట్లు తెలుస్తోంది. త్వర లోనే రాష్ట్రంలో మందు, బీర్ల ధరలు పెరగనున్నాయని సమాచారం. రాష్ట్రంలో మద్యం ధరల పెరుగుదలకు సంబంధించి.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ ఇప్పటికే సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2వ తేదీ తర్వాత.. అన్ని రకాల మద్యం ధరలను పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు సమాచారం. మద్యం ధరలను పెంచాలని ఇప్పటికే తయారీ కంపెనీల నుంచి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతోంది.అదే సమయంలో గతంలో పశ్చిమాసియా యుద్ధం ప్రారంభమైన సమయంలోనే మద్యం ధరలను పెంచాలని మద్యం తయారీ కంపెనీలు డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. అయితే యుద్ధం ఎఫెక్ట్ సీసాల తయారీపైనా పడటంతో.. వాటి ధరలు పెరిగాయి. ఇక మద్యం ధరలో సీసాల



తయారీ ఖర్చు ఎక్కువగా ఉంటుందని తెలుస్తోంది. ఇప్పటికే కమర్షియల్ గ్యాస్ ధరలు దాదాపు రెట్టింపు కావడంతో సీసాల తయారీ ఖర్చు 15 శాతం నుంచి 20 శాతం వరకు పెరిగినట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. దీంతో వాటికి అనుగుణంగా ధరలను పెంచాలని కంపెనీలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. ఇక అన్ని మద్యం బ్రాండ్లపై కనీసం 10 శాతం నుంచి 15 శాతం వరకు ధరలు పెంచేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ చర్యలు చేపడుతోంది. దీంతో సాధారణ, మీడియంధరలు కూడా భారీగా పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి.

# కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్‌ను కలిసిన మంత్రి తుమ్మల

**హైదరాబాద్, మే 21:**

కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహన్‌తో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భేటీ అయ్యారు. (గురువారం) రాజేం ద్రనగర్‌లోని ఐసీఏఆర్ ఐఐఎంఆర్‌లో కేంద్ర మంత్రిని కలిసిన తుమ్మల.. మొక్కజొన్న, జొన్న పంటలను పీఎస్ఎస్ స్కీంలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి పీఎంఆర్‌కే వీవై-పీడీఎంసీ ఎంఐడీహెచ్‌పథకాల కింద ఉద్యానశాఖకు నిధుల కేటాయింపులు పెంచాలని వినతి చేశారు. ఈ రబీ సీజన్‌కు సంబంధించిన పొద్దుతిరుగుడు కొనుగోలు పరి మితిని 3,690 మెట్రిక్ టన్నుల నుంచి 15, 262 మెట్రిక్ టన్నులకు పెంచాలని కేంద్ర మంత్రిని మంత్రి తుమ్మల కోరారు. పామా యిల్‌పై ఉన్న దిగుమతి సుంకాన్ని పెంచేలా సంబంధిత మంత్రిత్వ



శాఖతో మాట్లాడాలని మంత్రి తుమ్మల కోరారు. మంత్రి చేసిన విన తులపై కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ సానుకూలంగా స్పందించారు. త్వరలోనే సమగ్ర సమీక్ష నిర్వహించి అన్ని సమస్యలను పరిష్కరిస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు.

# మహిళల అణచివేతకు కుల-పితృస్వామ్య వ్యవస్థే కారణం: మీనాక్షి నటరాజన్

**హైదరాబాద్, మే 21 :** కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ కేసుపై కాంగ్రెస్ తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ స్పందించారు. ఈ కేసుపై వస్తున్న వ్యాఖ్యలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగబద్ధ సమానత్వానికి సమాజం ఇంకా చాలా దూరంలో ఉందని వ్యాఖ్యానించా రు. తెలంగాణలో పోక్సో కేసు తీవ్ర ఆందోళన కలిగించిందని పేర్కొన్నారు.(గురువారం) గాంధీభవన్‌లో మీడియాతో మీనాక్షి నటరాజన్ మాట్లాడారు. ఈ కేసులో బాధితురాలిని నిందించడం కాదని.. నేరస్తుల పెంపకాన్ని ప్రశ్నించాలని అన్నారు.కుల సమూహంలో నష్టపోయేది మహిళలే..నిర్భయ ఘటన నుంచి ఇప్పటి వరకు బాధితురాలినే నిందించే ధోరణి మారలేదని మీనాక్షి నటరాజన్ విమర్శించారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడిపై ఫిర్యాదు నమోదవడంతో పలు ప్రశ్నలు



ఎదురవుతున్నాయని తెలిపారు. కులాల ప్రకారం మహిళలను అణగదొక్కే పితృస్వామ్య వ్యవస్థ మరోసారి వెలుగులోకి వచ్చిందని ప్రస్తావించారు. కుల సమూహంలో నష్టపోయేది మహిళలేనని పెరియార్ వ్యాఖ్యలను గుర్తు చేశారు. బాలికల దుస్తులు, పెంపకంపై విమర్శలు చేయడం దారుణమని ధ్వజమెత్తారు. పితృస్వామ్య సమాజంలో అబ్బాయిల హింసాత్మక ప్రవర్తనను సాధారణంగా చూస్తున్నారని అన్నారు.కాంగ్రెస్‌లో తిరోగమన ఆలోచనలకు స్థానం లేదు..కాంగ్రెస్‌లో తిరోగమన ఆలోచనలకు స్థానం లేదని మీనాక్షి నటరాజన్ స్పష్టం చేశారు. నీతి సూత్రాలు మాట్లాడేవారు ఇలాంటి వ్యాఖ్యలు మానుకోవాలని హితవు పలికారు. వ్యక్తులపై నిందలు కాదని.. పితృస్వామ్యంపై పోరాటమే అవసరమని వ్యాఖ్యానించారు. రాజకీయ పార్టీల్లో ఏర్పాటు చేయాలని సూచించారు. సామాజిక న్యాయం తర్వాత ఇప్పుడు లింగ న్యాయం కోసం కూడా పోరాడాలని చెప్పుకొచ్చారు. లింగ న్యాయం వర్ధిల్లాలని మీనాక్షి నటరాజన్ ఆకాంక్షించారు.

# మైనర్ బాలికను అడ్డుపెట్టుకుని రాజకీయం చేస్తున్నారు

**హైదరాబాద్ :**తెలంగాణలోనే కాకుండా యావత్ దేశవ్యాప్తం గా తీవ్ర దుమారం రేపిన బండి భగీరథ్ కేసు.. ఇప్పుడు తెలంగాణ రాజకీయ పార్టీల మధ్య తీవ్ర మాటల యుద్ధానికి కారణం అవుతోంది. ఈ కేసులో బండి భగీరథ్‌ను బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కాపాడుతున్నాయంటూ. బీఆర్ఎస్ పార్టీ నేతలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఇటీవలె బండి భగీరథ్ కేసుపై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి .. తాజాగా మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీపై తీవ్రంగా మండిపడ్డారు. ఈ కేసులో మైనర్ బాలికను అడ్డుపెట్టుకుని కేటీఆర్ రాజకీయాలు చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు.ఈ కేసులో తన కుమారుడిని తానే పోలీసులకు అప్పగించానని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చెబుతుండగా.. తామే అరెస్ట్ చేశామంటూ పోలీసులు ప్రకటించారు. దీంతో అసలు బండి భగీరథ్ అరెస్ట్‌కు సంబంధించి గత కొన్ని రోజులుగా తీవ్ర గందరగోళం నెలకొంది. ఈ క్రమంలోనే స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి.. పోక్సో కేసులో



బండి భగీరథ్‌ను బండి సంజయ్ అప్పగించలేదని.. పోలీసులే అరెస్ట్ చేశారని.. క్లారిటీ ఇచ్చారు. పోక్సో కేసులో చట్ట ప్రకారమే బండి భగీరథ్ అరెస్ట్ జరిగిందని స్పష్టం చేశారు.బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసులో పోలీసులు పద్ధతి ప్రకారం దర్యాప్తు చేస్తున్నారని ఫిర్యాదు వచ్చిన వెంటనే భగీరథ్ కేసులో చర్యలు తీసుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. భగీరథ్ లొంగిపోలేదని పోలీసులు అతడిని అరెస్టు చేశారని స్పష్టం చేశారు. తనిఖీల్లో బండి భగీరథ్ దొరికాడని పోలీసులు చెప్పారని నేను పోలీసుల మాటలనే నమ్ముతున్నానని చెప్పారు. గురువారం సచివాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన..బండి భగీరథ్?పై నమోదైన పోక్సో కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌లు.. జడ్జిలుగా మారిపోయి.. తీర్పులు వెలువరిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పోక్సో కేసులో బాధితుల పేర్లు, ఫోటోలు, వీడియోలు, ఇతర వివరాలు, కుటుంబ విషయాలు బయటికి చెప్పొద్దని, విడుదల చేయవద్దని.. కానీ బీఆర్ఎస్ నేతలు మాత్రం ఆ బాలికను అడ్డం పెట్టుకుని రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. అలా అవుతుందని ప్రశ్నించారు.ఇక ఈ కేసులో కేటీఆర్ తీరుపైనా సీఎం తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బండి భగీరథ్ విషయంలో కేటీఆర్ ఒక మనిషిలా ప్రవర్తించడం లేదంటూ ఫైర్ అయ్యారు. రాజకీ యాలు కావాలంటే రాజకీయంగా కొట్లాడాలని కేటీఆర్‌కు రేవంత్ రెడ్డి హితవు పలికారు. అంతే కానీ ఒక మైనర్‌ను అడ్డం పెట్టుకుని రాజకీ యంగా ఏదో సాధించామనే శాడిజం ఏంటని మండిపడ్డారు. కేటీఆర్ బావమరిది డ్రగ్స్ తీసుకున్నప్పుడు దొరికితే.. అతడ్ని అరెస్ట్ చేయాలని ఎందుకు డిమాండ్ చేయలేదని నిలదీశారు. ఆ పార్టీకి చెందిన ఓ ఎమ్మెల్సీ కోడిపందేలు నిర్వహిస్తూ దొరికిపోయాడని.. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్ పార్టీ నిర్వహించి.. అక్కడికి వెళ్లిన పోలీసులపై కాల్పులు జరిపారని.. అప్పుడు కేటీఆర్ ఏం చేశారని ప్రశ్నించారు. చట్టానికి గౌరవం ఇస్తామని చెప్తున్న కేటీఆర్.. వారిని ఎందుకు నిలదీశారు.ప్రభుత్వం నడుచుకు ంటుందని సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. బండి భగీరథ్ కేసు చాలా సెన్సిటివ్ కేసని చెప్పి న రేవంత్ రెడ్డి.. ఈ కేసులోని సెక్షన్లు, అరెస్ట్, రిమాండ్, కోర్టులో ప్రభుత్వం తరఫున చేసిన వాదనల్లో ఎక్కడైనా లోపం ఉందా అని ప్రశ్నించారు. కేటీఆర్‌కు బండి సంజయ్‌కి మధ్య ఏదో పంచాయతీ ఉందని.. దాన్ని పిల్లల మీద పెట్టి..సాధించాలనుకుంటే ా అని ప్రశ్నించారు.

# ముఖ్యమంత్రిని నమ్మాలా..? కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిని నమ్మాలా..

**హైదరాబాద్ :**పోక్సో కేసు నిందితుడు బండి సాయి భగీరథ్‌ను పోలీసులే అరెస్ట్ చేశారు.. రోడ్డు మధ్యలో అతన్ని కస్టడీలోకి తీసుకుని మేం అరెస్ట్ చేసినమని పోలీసులు చెప్తుంటే నేను పోలీసుల మాట నమ్మాలా..? రాజకీయ నాయకులా మాట నమ్మాలా అంటూ సీఎం రేవంత్ రెడ్డి కామెంట్స్ చేయడంపై బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పందించా రు.తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలోఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మేం బండి సాయి భగీరథ్‌ను మేం అరెస్ట్ చేశామని అంటు న్నారు. మరోవైపు నేనొక బాధ్యతాయుతమైన మంత్రిగా, రాజకీయ నాయకుడిగా నా కొడుకును నేనే నా లాయర్ల ద్వారా పోలీసులకు సరెండర్ చేశానని చాలా స్పష్టంగా బండి సంజయ్ ట్వీట్ల మీద ట్వీట్లు పెడుతున్నారు. తర్వాత నిన్న కూడా బండి సంజయ్ బీజేపీ పార్టీ ఆఫీసుకు పోయి అదే మాట చెప్పారు. కానీ సీఎం మాత్రం ఇవాళ లతీసుకొస్తుండు.. మేం బండి సాయి భగీరథ్‌ను అరెస్ట్ చేశాం. అతడు లొంగిపోలేదు



అంటున్నారు. మరి ఇప్పుడు ముఖ్యమంత్రిని నమ్మలా..? కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిని నమ్మాలా..? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఒక ప్రెస్ నోట్ విడుదల చేశారు. బండి సాయి భగీరథ్ మీద మే 8న కేసు నమోదైంది. దాని తర్వాత పోక్సో సెక్షన్ల కింద కేసు నమోదు చేశాం. ఆ తర్వాత బండి సాయి భగీరథ్‌ను పట్టుకునేందుకు రకరకాల పోలీస్ బృందాలను ఢిల్లీకి, హైదరాబాద్‌కు, కరీంనగర్‌కు పంపించాం. అరెస్ట్ చేశామం టున్నరు. ఒక వ్యక్తిని అరెస్ట్ చేస్తే ఆయన చుట్టూ ఉండేవాళ్లు ఎస్‌వోటీ పోలీసులుండాలి.


# మెదక్ జిల్లాలో భారీ అగ్నిప్రమాదం.. ఎనిమిది కార్లు దగ్ధం



**మెదక్, మే 21 :** మెదక్ జిల్లాలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. తూప్రాన్ సమీపంలో జాతీయ రహదారి ఎన్‌హెచ్-44పై ప్రయాణిస్తున్న కంటైనర్ లారీలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మహారాష్ట్ర వైపు నుంచి హైదరాబాద్‌కు వస్తున్నఈ కంటైనర్ లారీ అగ్నికి ఆహుతైంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఎనిమిది కార్లు దగ్ధం..పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లారీలో కొత్తగా తరలిస్తున్న ఎనిమిది మారుతీ కార్లు ఉన్నాయి. మంటలు ఒక్కసారిగా వ్యాపించి కంటైనర్‌తో పాటు అన్ని కార్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. మంటలు ఎగిసిపడటంతో జాతీయ రహదారిపై భయాందోళన వాతావరణం నెలకొంది. స్థానికులు వెంటనే పోలీసులకు, అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అగ్నిప్రమాదం కారణంగా ఎన్‌హెచ్-44పై కాసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. భద్రతా చర్యల్లో భాగంగా హైదరా బాద్ వైపు వెళ్లే వాహనాలను పోలీసులు తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం ఊరటనిచ్చే విషయం. అయితే కోట్ల రూపాయల ఆస్తినష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. షార్ట్ సర్క్యూట్ లేదా సాంకేతిక లోపం వల్లే ఈ మంటలు చెలరేగి ఉండొచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ ఘటనతో జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడగా, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులోకి వచ్చినట్లు అధికారులు తెలిపారు.

# ఎండ దెబ్బకు అట్టుడుకుతున్న తెలంగాణ - 19 జిల్లాల్లో 46 డిగ్రీలకుపైగా టెంపరేచర్స్

**హైదరాబాద్ :**భానుడి సెగతో తెలంగాణ అట్టుడుకుతోంది. అధిక వేడితో కూడిన వడగాలులకు ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. బుధవారం రాష్ట్రంలో అత్యధికంగా నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్‌లో 46.5, హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలో 46.4, కరీంనగర్ జిల్లా చొప్పదండిలో 46.4 డిగ్రీల రికార్డు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 19 జిల్లాల్లో 46 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవ్వడం కలవరపాటు పెడుతోంది. మొత్తం 33 జిల్లాల్లోనూ 40.5 డిగ్రీలకన్నా ఎక్కువగా ఉష్ణోగ్రతలు ఉన్నాయి. అత్యల్పంగా వనపర్తి జిల్లాలోని చిన్నంబావి గ్రామంలో 40.5 డిగ్రీలు ఉంది. అత్యవసర పనుల కోసం బయటకు వెళ్లిన వారు వడదెబ్బ బారిన పడుతున్నారు. బుధవారం ఒక్కరోజే ఇలా వడదెబ్బ బారిన పడి ఏకంగా 11 మంది మృతిచెందారు. వీరిలో రైతులు, ఉపాధి హామీ కూలీలే ఉండటం గమనార్హం.పలుచోట్ల పదేళ్ల రికార్డులు దాటేసి : సూర్యుడి ఉగ్రరూపంతో పలుచోట్ల గత పదేళ్ల మే నెల రికార్డులు బద్దలు అయ్యాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పదేళ్ల మే నెలలో అత్యధిక



ఉష్ణోగ్రత రికార్డు 2019 మే 24, 29, 30 తేదీల్లో 46.3 డిగ్రీలుండగా బుధవారం దానిని అధిగమించి దిలావర్‌పూ ర్‌లో 46.5 డిగ్రీలు నమోదైంది. అలాగే హనుమకొండలో గత పదేళ్ల రికార్డు 2017 మే 22, 23 తేదీల్లో 45 డిగ్రీలుంటే తాజాగా 46.4 డిగ్రీలతో ఊహించని కొత్త రికార్డు నమోదైంది. కుమురం భీం ఆసిఫాబాద్, జనగామ జిల్లాల్లో తీవ్ర వడగాలులు, ఇతర జిల్లాల్లో వడగాలులు వీచినట్లు హైదరాబాద్? వాతావరణశాఖ తెలిపింది.సాధారణంకన్నా 6.5 డిగ్రీలకు మించి అదనంగా ఉష్ణోగ్రత నమోదైతే తీవ్ర వడగాలులు, 4.5 డిగ్రీలకు మించి అదనంగా ఉంటే వడగాలులు వీస్తున్నట్లు వాతావరణశాఖ చెబుతోంది. గురువారం నుంచి 25వ తేదీ వరకు రాష్ట్రంలో పలుచోట్ల వడగాలులు వీస్తాయని వాతావరణశాఖ హెచ్చరికలు జారీచేసింది. పగలు ఎండవేడి సమయంలో బయట తిరగద్దొని ప్రజలకు సూచించింది. అలాగే ఆంధ్రప్రదేశ్?లోని పల్నాడు(గుంటూరు) జిల్లా పిడుగురాళ్లలో అత్యధికంగా 47.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.మరింత ముందుకు నైరుతి రుతుపవనాలు : ఎండల వేడి పెరిగినా నైరుతి రుతుపవనాల రాక ఆశాజనకంగా ఉందని వాతావరణశాఖ పేర్కొంది. రాబోయే 3, 4 రోజుల్లో తూర్పు, మధ్య బంగాళాఖాతం పేర్కొంది. మరోవైపు భూమికి 900 మీటర్ల ఎత్తులో ఉత్తర్‌ప్రదేశ్ నుంచి ఉత్తర తెలంగాణ వరకూ ఉపరితల ద్రోణి ఏర్పడినట్లు తెలిపింది. దీనికారణంగా తెలంగాణలో అక్కడక్కడ గురువారం ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు కురిసే అవకాశాలు సైతం ఉన్నట్లు వివరించింది.ఎండల ధాటికి విగతజీవులై : ఎండల ధాటికి పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నర్సింగాపురానికి చెందిన రైతు సామ లచ్చిరెడ్డి(58), కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌కు చెందిన దివ్యాంగుడు గాజర్ల సతీష్(45), సూర్యాపేట జిల్లా ఆత్మకూర్(ఎస్) మండలం ముక్కుడుదేవులపల్లికి చెందిన బోడ లింగరాజు (34), ఓదెల మండలం గుంపుల గ్రామానికి చెందిన ఉపాధిహామీ కూలీ శ్రీపతి లక్ష్మీ(60), కనుకుంట్ల కనకయ్య(77) మృతిచెందారు. లింగాలఘనపురం మండలం నేలపోగుల గ్రామానికి చెందిన పల్లాటి భిక్షపతి(65), ములుగులో మున్సిపాలిటీ కార్మికుడిగా పనిచేస్తున్న బోడ సాంబయ్య(43), మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం అర్పనపల్లికి చెందిన ఉపాధిహామీ కూలీ నేరళ్ల ), రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం వట్టిమల్ల గొల్లపల్లికి చెందిన రైతు లచ్చవ్వ(58), వేములవాడ మండలం ఆరెపల్లికి చెందిన రాజిరెడ్డి(60), ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం దేవాపూర్ గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ నాయిని పొచ్చన్న(30)లు ప్రాణాలు కోల్పోయారు.

# జాన్వీతో కలిసి సరదాగా ప్యాట్ కమిన్స్



క్రికెట్, సినిమా.. ఈ రెండు రంగాలకు ఇండియాలో ఉండే క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. తాజాగా ఈ రెండు రంగాలకు చెందిన ఇద్దరు స్టార్స్ ఒకే వేదికపై సందడి చేశారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్, బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హైదరాబాద్‌లో జరిగిన ఓ ఫ్యాన్ ఈవెంట్‌లో కలుసుకున్నారు. ఎప్పుడూ మైదానంలో తన ఫాస్ట్ బౌలింగ్‌తో బ్యాటర్లను భయపెట్టే కమిన్స్.. ఇక్కడ మాత్రం తన సీరియస్‌నెస్‌ను పక్కనపెట్టి జాన్వీతో కలిసి సరదాగా క్రికెట్ ఆడుతూ ఫ్యాన్స్‌ను ఫుల్ ఎంటర్‌టైన్ చేశాడు. హైదరాబాద్‌లో ఈవెంట్‌లో ఓ ఆసక్తికర ఘట్టం చోటు చేసుకుంది. ఫ్యాన్స్‌తో ఇంటరాక్ట్ అయ్యేందుకు స్టేజ్‌పై ఏర్పాటు చేసిన చిన్న క్రికెట్ సెటప్‌లో 'పెద్ది' మూవీ స్టార్ జాన్వీ కపూర్ బ్యాట్ పట్టుకోగా, కమిన్స్ బౌలింగ్ చేశాడు. ఆస్ట్రేలియా స్పీడ్‌స్టర్ సరదాగా వేసిన బంతిని జాన్వీ కాస్త ముందుకు వచ్చి బలంగా షాట్ ఆడింది. అయితే ఎవరూ ఊహించని విధంగా ఆ బంతి నేరుగా వెళ్లి అక్కడే ఉన్న ప్రేక్షకుల్లోకి దూసుకెళ్లింది. సరిగ్గా అదే సమయంలో స్టేజ్ కింద ఓ అభిమాని తన మొబైల్‌లో ఈ ఫన్నీ దృశ్యాలను రికార్డ్ చేస్తున్నాడు. జాన్వీ కొట్టిన బంతి నేరుగా వెళ్లి ఆ ఫ్యాన్ ఫోన్‌కి తగలడంతో ఒక్కసారిగా అంతా షాక్ అయ్యారు. ఈ అనుకోని సంఘటనతో స్టేజ్ మీద ఉన్న జాన్వీ కూడా కంగుతింది. ఆ తర్వాత క్షణాల్లోనే అక్కడి వాతావరణం అంతా నవ్వులు, కేకలతో నిండిపోయింది. ఈ యాక్సిడెంటల్ షాట్, ఆ వెంటనే జాన్వీ ఇచ్చిన రియాక్షన్‌కు సంబంధించిన వీడియోలు ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్‌గా మారాయి. ఈ క్యూట్ అండ్ షాకింగ్ ఇన్సిడెంట్ తర్వాత జాన్వీ కపూర్ తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా స్పందించింది. బంతి తగిలిన అభిమానికి క్షమాపణలు చెబుతూ ఓ పోస్ట్ పెట్టింది. "నేను కొట్టిన బంతి ఎవరి కంటికైతే తగిలిందో వాళ్ళకి సారీ.. క్రికెట్ ఆడేటప్పుడు నా బ్యాలెన్స్ ఇంకా పూర్తిగా సెట్ కాలేదు, కానీ ఎప్పటికీ నేను చలవషఝశ్రీ-ఖఅఎవ బేబీనే" అంటూ సరదాగా రాసుకొచ్చింది. ఈ పోస్ట్ నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటోంది. గతంలో 'మిస్టర్ అండ్ మిసెస్ మహి' సినిమా కోసం సుమారు 150 రోజుల పాటు కఠినమైన క్రికెట్ శిక్షణ తీసుకుంది జాన్వీ కపూర్. అందుకే ఈమెకు క్రికెట్‌లో మంచి టాలెంట్ ఉ:ది. కోచ్ అభిషేక్ నాయర్ పర్యవేక్షణలో ప్రొఫెషనల్ క్రికెటర్‌లా బ్యాటింగ్, బౌలింగ్ నైపుణ్యాలు నేర్చుకుంది ఈ బ్యూటీ. ఈ ప్రాక్టీస్ సమయంలో జాన్వీకీ చాలా దెబ్బలు కూడా తగిలాయి. ఆ ప్రాక్టీస్ ఇప్పుడిలా పనికొచ్చింది. కమిన్స్, జాన్వీ కలిసిన ఈ అరుదైన క్రికెట్-సినిమా క్రాస్‌ఓవర్ మూమెంట్ ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. సినిమా వాళ్లను చూడటానికి వచ్చిన అభిమానులకు స్టార్ క్రికెటర్ కూడా తోడవడంతో ఈవెంట్‌కు విపరీతమైన క్రేజ్ వచ్చింది. జాన్వీ ఆడిన పవర్‌ఫుల్ షాట్‌పై, పాపం వీడియో తీసుకుంటూ బంతి బారిన పడ్డ ఆ అభిమానిపై నెటిజన్లు రకరకాల మీమ్స్, జోక్స్ క్రియేట్ చేస్తున్నారు. ఏదేమైనా.. రీసెంట్ టైమ్స్‌లో జరిగిన అత్యంత ఫన్నీ అండ్ ఎంటర్‌టైనింగ్ సెలబ్రిటీ ఈవెంట్‌గా ఇది నిలిచిపోయింది అనడంలో ఎలాంటి సందేహం లేదు. పెద్ది సినిమాలో కూడా క్రికెట్ నేపథ్యం ఉంది. మే 22న ఉప్పల్ స్టేడియంలో జరగబోయే మ్యాచ్‌లో పెద్ది సినిమా ప్రమోషనల్ యాక్టివిటీ కూడా ఉంది.

# సారా టెండూల్కర్‌కు అవమానం



సెలబ్రిటీలను కొందరు ప్రశాంతంగా ఉంచడం లేదు. నిత్యం ఏదో ఒక వివాదం సృష్టిస్తున్నారు. తాజాగా క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఆమెను బాడీ షేమింగ్ చేస్తూ ఫొటోలు, వీడియోలు పోస్టు చేయడం తీవ్ర దుమారం రేపింది. అంతేకాకుండా ఆమె వదినపై కూడా తీవ్ర వ్యాఖ్యలు చేయడంతో అతడిపై సారాతోపాటు నెటిజన్లు విరుచుకుపడుతున్నారు. ఈ వ్యవహారంపై సారా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసహ్యంగా మాట్లాడుతున్నారని మండిపడుతూ వెంటనే డిలీట్ చేయాలని కోరారు. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్ ముంబైలో నివసిస్తున్నారు. సచిన్ కుమార్తె కావడంతోపాటు ఆమె నిత్యం సోషల్ మీడియాలో తన ఫొటోలు, తనకు సంబంధించిన విశేషాలు పంచుకుంటుండడంతో ఆమెకు అభిమానులు పెరుగుతున్నారు. ఆమె సెలబ్రిటీ స్థాయి గుర్తింపు పొందడంతో ఎక్కడకు వెళ్లినా సారా టెండూల్కర్‌ను చుట్టుముడుతున్నారు. ఈ క్రమంలో ముంబై ఎయిర్‌పోర్టుకు తన వదినతో కలిసి సారా టెండూల్కర్ వెళ్లిన సమయంలో అక్కడ ఉన్న కొందరు జర్నలిస్టులు ఫొటోలు, వీడియోలు తీశారు. అవి తీసిన వ్యక్తి సోషల్ మీడియాలో పంచుకుంటూ సారా టెండూల్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఆమెపై బాడీ షేమింగ్‌కు పాల్పడ్డారు. 'మీరు చాలా అసహ్యంగా ప్రవర్తిస్తున్నారు. ఇది జర్నలిజం కాదు. మమ్మల్ని ప్రశాంతంగా వదిలేయాలి' అని సారా టెండూల్కర్ విజ్ఞప్తి చేశారు. సారా టెండూల్కర్ స్పందించడంతో వెంటనే ఆ వ్యక్తి వీడియోను సోషల్ మీడియా నుంచి తొలగించారు. పోస్టును తొలగించిన వ్యక్తిని సారా టెండూల్కర్ అంతటితో వదిలేయకుండా.. 'మీ పోస్ట్‌ను డిలీట్ చేసి ఉండొచ్చు. కానీ మీలోని అసహ్యకరమైన ఆలోచనా విధానాన్ని ఏమాత్రం మారదు' అని బుద్ధి చెప్పారు. సచిన్ కుమారుడు అర్జున్ టెండూల్కర్‌కు మార్చి 5వ తేదీన సానియా చంధోక్‌తో వివాహమైన విషయం తెలిసిందే. ఎయిర్‌పోర్టులో వదన సానియాతో కలిసి వెళ్తుండగా సదరు జర్నలిస్టు (పాపరాజీ) వీడియో తీసి పోస్టు చేయడం దుమారం రేపింది. ఇది ఇంతటితో ఆగే అంశం కాదని.. ఆ జర్నలిస్టుపై సారా టెండూల్కర్ కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. అతడి నుంచి క్షమాపణ అడగడమే కాకుండా అతడిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తారని సమాచారం. ఇది ఇలా ఉంటే 28 ఏళ్ల సారా టెండూల్కర్ ఇంకా వివాహం చేసుకోలేదు. ప్రస్తుతానికి తండ్రి స్థాపించిన ఫౌండేషన్‌తోపాటు పలు వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. ఇటీవల ఓ కొత్త వ్యాపారం ప్రారంభించిన విషయం తెలిసిందే.

# హార్దిక్ పాండ్యాకు షాక్ ఇచ్చిన బీసీసీఐ..



ఐపీఎల్ 2026 సీజన్‌లో ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యాకు గట్టి షాక్ తగిలింది. కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో నిబంధనలను ఉల్లంఘించినందుకు గానూ భారత క్రికెట్ నియంత్రణ మండలి ఆయనపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంది. ఈ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ 4 వికెట్ల తేడాతో ఓటమి చవిచూడటమే కాకుండా, కెప్టెన్ కూడా జరిమానా బారిన పడటంతో ముంబై జట్టుకు కోలుకోలేని దెబ్బ తగిలింది. బుధవారం రాత్రి కోల్‌కతాలోని ప్రసిద్ధ ఈడెన్ గార్డెన్స్ మైదానంలో కోల్‌కతా నైట్ రైడర్స్ , ముంబై ఇండియన్స్ జట్ల మధ్య ఉత్కంఠభరిత పోరు జరిగింది. ఈ మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా మైదానంలో ప్రవర్తించిన తీరుపై బీసీసీఐ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆటగాళ్లు, సిబ్బంది కోసం రూపొందించిన ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని పాండ్యా ఉల్లంఘించినట్లు మ్యాచ్ రెఫరీ నిర్ధారించారు. వెన్నునొప్పి కారణంగా గత మూడు మ్యాచ్‌లకు దూరమైన హార్దిక్ పాండ్యా, ఈ మ్యాచ్‌తోనే మళ్లీ మైదానంలోకి అడుగుపెట్టాడు. అయితే, పునరాగమనం చేసిన మొదటి మ్యాచ్‌లోనే ఆయన వివాదంలో చిక్కుకున్నాడు. ఐపీఎల్ కోడ్ ఆఫ్ కాండక్ట్‌లోని ఆర్టికల్ 2.2 ప్రకారం.. "మ్యాచ్ జరుగుతున్న సమయంలో క్రికెట్ కిట్ లేదా దుస్తులు, మైదానంలోని పరికరాలు (వికెట్లు, బెయిల్స్ మొదలైనవి) లేదా స్టేడియంకు సంబంధించిన వస్తువులను దుర్వినియోగం చేయడం లేదా వాటిపై కోపం ప్రదర్శించడం" తీవ్రమైన నేరం. హార్దిక్ పాండ్యా ఈ నిబంధననే ఉల్లంఘించినట్లు తేలింది. కోల్‌కతా నైట్ రైడర్స్ ఇన్నింగ్స్ జరుగుతున్న సమయంలో, 10వ ఓవర్ నాల్గవ బంతి వేసిన తర్వాత ఈ ఘటన చోటుచేసుకుంది. ఆ సమయంలో బౌలింగ్ చేస్తున్న హార్దిక్ పాండ్యా, బంతి వేసి తిరిగి తన రన్-అప్ మార్క్ వైపు వెళ్తున్న క్రమంలో తీవ్ర అసహనానికి గురయ్యాడు. కోపంతో గట్టిగా వికెట్లపై ఉన్న బెయిల్స్‌ను చేత్తో కిందకు పడేసాడు. ఆయన ప్రదర్శించిన ఈ దూకుడు ప్రవర్తన అటు అంపైర్లతో పాటు మ్యాచ్ అధికారుల దృష్టికి వెళ్లింది. మైదానంలో హార్దిక్ పాండ్యా అంతలా అసహనానికి లోనవడానికి ముంబై ఫీల్డర్ల నిర్లక్ష్యమే కారణమని స్పష్టమవుతోంది. ఆ ఓవర్‌కు ముందే.. పాండ్యా వేసిన బంతికి కేకేఆర్ బ్యాటర్ రోవ్‌మన్ పావెల్ ఇచ్చిన సులువైన క్యాచ్‌ను ముంబై ఫీల్డర్లు దీపక్ చాహర్, రాబిన్ మింజ్ వదిలేశారు. పావెల్ ఇచ్చిన టాప్-ఎడ్జ్ క్యాచ్‌ను అందుకోవడానికి వీరిద్దరిలో ఎవరూ చొరవ చూపకపోవడంతో, బంతి వారిద్దరి మధ్యలో బౌండరీ లైన్ దగ్గర పడింది. అప్పటికి పావెల్ కేవలం 14 పరుగుల (8 బంతుల్లో) వద్ద మాత్రమే ఉన్నాడు. ఈ సులువైన క్యాచ్ మిస్ అవ్వడం పాండ్యాకు తీవ్ర నిరాశను మిగిల్చింది. ఈ క్యాచ్ డ్రాప్ అయిన వెంటనే, మనీష్ పాండే వరుసగా రెండు ఫోర్లు కొట్టి హార్దిక్ పాండ్యా బౌలింగ్‌ను చీల్చిచెండాడాడు. అటు క్యాచ్ మిస్ అవ్వడం, ఇటు వరుసగా ఫోర్లు పడటంతో పాండ్యా తన నిరాశను, కోపాన్ని అణచుకోలేక వికెట్లపై చూపించాడు.



# మహమ్మద్ షమీకి కోర్టులో భారీ ఊరట

ఐపీఎల్ 2026లో బిజీగా ఉన్న టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ షమీకి కోర్టులో భారీ ఊరట లభించింది. ఆయన భార్య హసీన్ జహాన్ దాఖలు చేసిన ఓ వివాదాస్పదన కేసులో న్యాయస్థానం షమీని నిర్దోషిగా ప్రకటిస్తూ సంచలన తీర్పునిచ్చింది. భార్య హసీన్ జహాన్ గతంలో మహమ్మద్ షమీపై చెక్ బౌన్స్ కేసు దాఖలు చేసింది. షమీ తనకు ఇచ్చిన లక్ష రూపాయల విలువైన చెక్ బ్యాంకులో బౌన్స్ అయిందంటూ ఆమె న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. ఈ కేసు గత నాలుగేళ్ళుగా కోల్‌కతాలోని అలీపూర్ కోర్టులో విచారణలో ఉంది. ఇరుపక్షాల వాదనలను విన్న అలీపూర్ కోర్టు.. తుది తీర్పును వెల్లడిస్తూ మహమ్మద్ షమీపై ఉన్న చెక్ బౌన్స్ ఆరోపణలను కొట్టివేసింది. ఆయనను ఈ కేసు నుంచి పూర్తిగా విముక్తుడిని చేసింది. ఈ కేసు విచారణ సందర్భంగా జస్టిస్ అజయ్ కుమార్ ముఖర్జీ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ వివాదం పూర్తిగా పరిష్కారం అయ్యేంతవరకు హసీన్ జహాన్ ఖర్చుల నిమిత్తం నెలకు రూ. 1.5 లక్షలు, అలాగే వారి కుమార్తెకు రూ. 2.5 లక్షల చొప్పున చెల్లించాలని న్యాయస్థానం పేర్కొంది. ఒకవేళ మహమ్మద్ షమీ తన కూతురు అదనపు అవసరాల కోసం తన స్వచ్ఛంద నిర్ణయంతో ఇంకా ఎక్కువ మొత్తాన్ని ఇవ్వాలనుకుంటే.. దానికి ఆయనకు పూర్తి స్వేచ్ఛ ఉంటుందని న్యాయస్థానం స్పష్టం చేసింది. కాగా గతేడాది జస్టిస్ అజయ్ కుమార్ ముఖర్జీ భార్య, కుమార్తె భృతి కోసం షమీ నెలకు రూ. 4 లక్షలు ఇవ్వాలని ఆదేశించిన సంగతి తెలిసిందే.

# ఐపీఎల్ రికార్డులను బద్దలు కొట్టిన వైభవ్ సూర్యవంశీ



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ లో రాజస్థాన్ రాయల్స్ టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ తన రికార్డుల పరంపరను కొనసాగిస్తున్నాడు. జైపూర్‌లో లక్నో సూపర్ జెయింట్స్ విధించిన 221 పరుగుల భారీ టార్గెట్‌ను ఛేదించే క్రమంలో సూర్యవంశీ కేవలం 38 బంతుల్లోనే 93 పరుగులతో విరుచుకుపడ్డాడు. ఈ క్రమంలోనే ఒక ఐపీఎల్ సీజన్ లో 500 పరుగుల మార్కును అందుకున్న అత్యంత పిన్న వయస్కుడిగా రికార్డు సృష్టించాడు. ఇంతకుముందు 2018 లో ఢిల్లీ డెర్‌డెవిల్స్ తరపున 20 ఏళ్ల వయసులో ఈ ఘనత సాధించిన రిషభ్ పంత్ రికార్డును ఈ యువ ఆటగాడు అధిగమించాడు. ప్రస్తుత ఎడిషన్‌లో కనీసం 500 కంటే ఎక్కువ పరుగులు చేసిన బ్యాటర్లలో 236.3 అత్యధిక స్ట్రైక్ రేట్‌తో సూర్యవంశీ మొదటి స్థానంలో నిలిచాడు. ఈ ఇన్నింగ్స్ ద్వారా ఒకే ఐపీఎల్ సీజన్ లో 50 సిక్సర్లు బాదిన మొట్టమొదటి భారతీయ బ్యాటర్‌గా వైభవ్ సూర్యవంశీ సరికొత్త చరిత్ర సృష్టించాడు. ప్రస్తుతం ఈ 2026 సీజన్ లో ఆయన ఖాతాలో మొత్తం 53 సిక్సర్లు ఉన్నాయి. ఒకే ఇన్నింగ్స్‌లో 10 లేదా అంతకంటే ఎక్కువ సిక్సర్లు రెండుసార్లు కొట్టిన రేర్ రికార్డును కూడా ఆయన దక్కించుకున్నాడు. తాజా డేటా ప్రకారం, పవర్‌ప్లేలో అత్యధిక సిక్సర్లు (60 సిక్సర్లు) కొట్టిన జట్టుగా రాజస్థాన్ రాయల్స్ సరికొత్త ఐపీఎల్ రికార్డు నెలకొల్పింది. ఇందులో సూర్యవంశీ ఒక్కడే 37 సిక్సర్లు బాదగా, యశస్వి జైస్వాల్ 12, మిగిలిన టీమ్ సభ్యులు 11 సిక్సర్లు కాంట్రిబ్యూట్ చేశారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన రాజస్థాన్ రాయల్స్ జట్టుకు వైభవ్ సూర్యవంశీ (93 పరుగులు, 10 సిక్సర్లు, 7 ఫోర్లు) బ్లిస్టరింగ్ స్టార్ట్ ఇచ్చాడు. ఆయనతో పాటు ధ్రువ్ జురెల్ కూడా 38 బంతుల్లో 53 పరుగులతో రాణించడంతో రాయల్స్ జట్టు కేవలం 3 వికెట్లు కోల్పోయి సులువుగా విజయాన్ని అందుకుంది.

# ప్లేఆఫ్స్ రేసులో రాజస్థాన్ రాయల్స్



ఐపీఎల్ 2026 ప్లేఆఫ్స్ రేసు రసవత్తరంగా సాగుతున్న సమయంలో రాజస్థాన్ రాయల్స్ ముందడుగు వేసింది. రేసులో కొనసాగాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో రాజస్థాన్ అద్భుతంగా ఆడి లక్నో సూపర్ జియాంట్స్‌ను చిత్తు చేసింది. ఈ విజయంతో ప్లేఆఫ్స్ రేసులో ఇంకా తానున్నానని రాజస్థాన్ ప్రకటించగా.. 9వ ఓటమితో లక్నో పాయింట్ల పట్టికలో తన అట్టడుగు స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంది. వైభవ్ సూర్యవంశీ భారీ ఇన్నింగ్స్‌తో రాజస్థాన్ మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. లక్నో విధించిన 221 లక్ష్యాన్ని 7 వికెట్ల తేడాతో రాజస్థాన్ రాయల్స్ ఛేదించింది. బాల క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ మరోసారి భారీ స్కోర్ నమోదు చేశాడు. అర్ధ సెంచరీ వరకు నిలకడగా ఆడి అనంతరం రెచ్చిపోయాడు. బ్యాట్‌తో బీభత్సం సృష్టించి 38 బంతుల్లో 93 పరుగులు చేశాడు. ఏడు ఫోర్లు కొట్టగా.. పది సిక్సర్లతో గ్రౌండ్‌లో ప్రేక్షకులకు పసందైన విందు అందించాడు. ఎక్కడా కూడా తగ్గకుండా ఆడుతూ జట్టు విజయానికి మార్గం వేశాడు. సెంచరీ పూర్తి చేసి ఆటను ముగిస్తాడనుకుంటే కుదరలేదు. కెప్టెన్ యశస్వి జైస్వాల్ 23 బంతుల్లో 43 పరుగులు చేసి సత్తా చాటగా.. ధ్రువ్ జురేల్ మరో అద్భుత ప్రదర్శన చేసి అర్ధ సెంచరీ పూర్తి చేశాడు. 38 బంతుల్లో 53 పరుగులు చేసి మూడు ఫోర్లు, మూడు సిక్సర్లు బాదాడు. ప్రిటోరియస్ (7), డొనవన్ ఫెరెరా (16) విజయానికి కావాల్సిన పరుగులు చేశారు. ప్రత్యర్థి ప్లేఆఫ్స్ కలను దెబ్బతీసేందుకు లక్నో సూపర్ జియాంట్స్ బౌలర్లు ఏమాత్రం శ్రమించలేదు. ఆకాశ్ సింగ్, మొహిసిన్ ఖాన్ ఒక్కో వికెట్ పరిమితమవగా.. మిగతా బౌలర్లు దారుణంగా విఫలమయ్యారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జియాంట్స్ నిర్ణీత 20 ఓవర్లకు ఐదు వికెట్లు కోల్పోయి 220 పరుగులు చేసింది. ప్లేఆఫ్స్ రేసులో నిలవాలనే కసితో మిచెల్ మార్ష్ అద్భుతంగా ఆడి విధ్వంసం సృష్టించాడు. 57 బంతుల్లో 96 పరుగులు చేసి కొద్దిలో సెంచరీని మిస్సయ్యాడు. 11 ఫోర్లు, ఐదు సిక్సర్లతో దుమ్మురేపాడు. ఏమాత్రం బెరుకు లేకుండా పవర్‌ప్లే నుంచే దూకుడు ప్రారంభించగా.. అతడికి జోష్ ఇంగ్లిష్ జత కలిశాడు. 29 బంతుల్లో ఇంగ్లిష్ 60 పరుగులు చేసి సత్తా చాటాడు. ఏడు ఫోర్లు, మూడు సిక్సర్లతో దూకుడుగా ఆడి భారీ స్కోర్‌కు బాటలు వేశారు. నికోలస్ పూరన్ (16) తక్కువ స్కోర్ చేయగా.. కెప్టెన్ రిషబ్ పంత్ 32 బంతుల్లో 35 పరుగులతో రాణించాడు. రాజస్థాన్ బౌలింగ్ మెరుగవ్వాలని బౌలర్ల ప్రదర్శన చూస్తే చెప్పవచ్చు. యశ్ పూజా రెండు వికెట్లు తీయగా.. జోఫ్రా ఆర్చర్ ఒక వికెట్ పడగొట్టాడు.

# రఘువంశీపై వరుణ్ చక్రవర్తి తీవ్ర ఆగ్రహం



ఐపీఎల్ 2026లో భాగంగా ముంబై ఇండియన్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ తీవ్ర ఉత్కంఠతో పాటు స్టేడియంలో హైవోల్టేజ్ డ్రామాకు వేదికైంది. ముంబై ఇన్నింగ్స్ సమయంలో కేకేఆర్ ప్లేయర్ల మధ్య జరిగిన ఓ పొరపాటు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఫామ్‌లో ఉన్న ముంబై బ్యాటర్ తిలక్ వర్మ ఇచ్చిన ఓ సులువైన క్యాచ్‌ను కేకేఆర్ ఫీల్డర్లు నేలపాలు చేశారు. మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఆ క్యాచ్‌ను రెండు చేతులతో సురక్షితంగా అందుకునే సమయానికి వికెట్ కీపర్ అంగ్క్రిష్ రఘువంశీ చేసిన అత్యుత్సాహం వల్ల ఆ క్యాచ్ చేజారింది. ఫీల్డింగ్ సమయంలో వరుణ్ చక్రవర్తి క్యాచ్ కోసం ముందే కాల్ ఇచ్చినప్పటికీ.. అంగ్క్రిష్ రఘువంశీ బంతిని క్యాచ్ పట్టుకోవడానికి వరుణ్ వైపు దూకాడు. ఈ క్రమంలో ఇద్దరు గట్టిగా ఢీకొనడంతో వరుణ్ చక్రవర్తి చేతుల్లో పడిన బంతి కాస్తా కిందపడిపోయింది. తాను పట్టుకున్న క్యాచ్ ను కీపర్ నిర్లక్ష్యం వల్ల చేజార్చుకోవాల్సి రావడంతో వరుణ్ చక్రవర్తి స్టేడియంలోనే రఘువంశీపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఈ ఊహించని ఘర్షణ, డ్రామాను చూసి స్టేడియంలోని అభిమానులతో పాటు టీవీ ప్రేక్షకులు సైతం షాక్‌కు గురయ్యారు. అయితే ఈ క్యాచ్ డ్రాప్ వల్ల కేకేఆర్ జట్టుకు పెద్దగా నష్టం జరగలేదు. లభించిన లైఫ్ లైన్‌ను ముంబై బ్యాటర్ తిలక్ వర్మ అస్సలు ఉపయోగించుకోలేకపోయాడు. ఈ సీజన్‌లో ఇప్పటికే ఓ అద్భుతమైన సెంచరీతో ఫామ్‌లో ఉన్న తిలక్.. ఈ మ్యాచ్‌లో మాత్రం తీవ్రంగా నిరాశపరిచాడు. కేవలం 20 పరుగులు మాత్రమే చేసి ఔటయ్యాడు. తిలక్ వర్మ తక్కువ పరుగులు చేయడం ఒకెత్తయితే.. టీ20 మ్యాచ్‌లో వన్డే కంటే ఘోరంగా అత్యంత నిదానంగా బ్యాటింగ్ చేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది.

# మెగాస్టార్ హీరోగా 158వ చిత్రం

## క్లాప్ కొట్టిన తమ్ముడు పవన్ కళ్యాణ్






మెగాస్టార్ చిరంజీవి హీరోగా 158వ చిత్రం గురువారం మొదలైంది. కె.ఎస్.రవీంద్ర (బాబీ కొల్లి) దర్శకత్వంలో కె.వి.ఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై కె. నారాయణ నిర్మిస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోలో పూజా కార్యక్రమాలతో ఈ చిత్రం ప్రారంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ క్లాప్ కొట్టారు. చిరంజీవి కుమార్తె సుస్మిత కెమెరా స్విచ్చాన్ చేశారు. దర్శకుడు వి.వి.వినాయక్ గౌరవ దర్శకత్వం వహించారు. అయితే ఈ సినిమా ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆసక్తికర విషయాలు చోటు చేసుకున్నాయి. అన్నపూర్ణ స్టూడియోకు చిరంజీవి, తన సోదరుడు పవన్‌కల్యాణ్ ఒకే కారులో వచ్చారు. తదుపరి నాగబాబు జాయిన్ అయ్యారు. ముగ్గురు కలిసి ఒకే సోఫాలో కూర్చుని చక్కగా ముచ్చటించుకున్నారు. చిరంజీవి పక్కన ఉన్నంత సేపు పవన్ ఎంతో వినయంగా ఉన్నారు. ఈ దృశ్యాన్ని చూసి అభిమానులు సంబరపడిపోయారు. చాలాకాలం తర్వాత ముగ్గురు సోదరులను ఒకే వేదికపై చూడటం కనుల విందుగా ఉందంటూ కామెంట్స్ చేస్తున్నారు. అలాగే చిరంజీవి, పవన్ కల్యాణ్, రామ్‌చరణ్ ఫొటోలను చిత్రించిన పట్టు శాలువాతో చిరంజీవిని సన్మానించింది చిత్ర బృందం. మరో ఆసక్తికర విషయం ఏంటంటే.. పవన్‌కల్యాణ్‌కి భక్తుడైన బండ్ల గణేశ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బండ్లను చూడగానే పవన్ దగ్గరకు తీసుకుని భుజంపై చేయి వేసి మాట్లాడుతూ లోపలికి తీసుకెళ్లారు. ఆ కాసేపు బండ్ల మొహం హై వోల్టేజ్ బల్బ్‌లా వెలిగిపోయింది. ఎప్పటిలాగే వినయంగా చేతులు కట్టుకుని మాట్లాడారు బండ్ల గణేశ్. చిరంజీవి సైతం బండ్లను హత్తుకున్నారు. అభిమానులు మాత్రం 'బండ్లన్నకు ఇవాళ పండగే.. ఆయన అభిమానించే హీరోలతో సరదాగా కాసేపు ముచ్చటించారు. ఈ రోజు ఆయనకు నిద్ర పట్టదేమో' అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి అనశ్వర రాజన్ కూడా హాజరయ్యారు. ఈ చిత్రంలో ఆమె చిరుకు కుమార్తెగా కనిపించనున్నట్లు టాక్ నడుస్తోంది.




## డ్రాగన్‌కు 64 మిలియన్ల వ్యూస్

పొరపాటున కూడా నా కలలోకి రావొద్దు' అంటూ రికార్డును తన ఖాతాలో వేసుకున్నారు అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్. ఆయన ప్రధాన పాత్రలో ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న చిత్రం 'డ్రాగన్' తారక్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా నుంచి మొదటి అప్‌డేట్‌గా గ్లింప్స్‌ను విడుదల చేశారు. 4 నిమిషాలు ఉన్న ఈ వీడియో సోషల్ మీడియాను షేక్ చేసింది. ఇప్పుడు రికార్డును కూడా నమోదు చేసింది. 24 గంటల్లో 'డ్రాగన్' గ్లింప్స్ 64 మిలియన్లకు పైగా వ్యూస్‌ను సొంతం చేసుకున్నట్లు టీమ్ తెలిపింది. ఇప్పటివరకూ ఇండియాలో ఏ సినిమా గ్లింప్స్‌నకు ఇన్ని వ్యూస్ రాలేదని వెల్లడించింది. ఇది ఆల్‌టైం రికార్డు అంటూ పోస్టర్ విడుదల చేసింది. ఇది కేవలం ఆరంభం మాత్రమేనని భవిష్యత్తులో మరిన్ని రికార్డులు రావడం ఖాయమంటూ ఫ్యాన్స్ భావిస్తున్నారు. తాజాగా విడుదల చేసిన గ్లింప్స్‌లో ఎన్టీఆర్ 'డ్రాగన్'గా రక్తపాతం సృష్టించే శక్తిమంతమైన పాత్రలో కనిపించారు. విజువల్స్ ప్రత్యేకమైన కథా ప్రపంచాన్ని ఆవిష్కరించాయి. 'కె.జి.ఎఫ్' చిత్రాలతో పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల్ని అలరించిన దర్శకుడు ప్రశాంత్‌నీల్ 'సలార్' తర్వాత తెరకెక్కిస్తున్న సినిమా ఇది. ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్న ఈ చిత్రం వచ్చే ఏడాది జూన్ 11న ప్రేక్షకుల ముందుకురానుంది.

-------



## అభిమానికి క్షమాపణ చెప్పిన వరుణ్ ధావన్.. నెట్టింట ప్రశంసల వర్షం

బాలీవుడ్ యంగ్ హీరో వరుణ్ ధావన్ తన అభిమాని పట్ల చూపిన చొరవ, చెప్పిన క్షమాపణ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. లక్నోలో జరిగిన ఓ ప్రమోషనల్ ఈవెంట్‌లో తనను కలవడానికి గంటల తరబడి ఎదురుచూసిన ఓ అభిమానిని కలవలేకపోయినందుకు ఆయన బహిరంగంగా విచారం వ్యక్తం చేశారు. హీరో స్పందించిన తీరుపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.వరుణ్ ధావన్, ఆయన తండ్రి డేవిడ్ ధావన్ కాంబినేషన్‌లో వస్తున్న 'హై జవాని తో ఇష్క్ హోనా హై' సినిమా ప్రమోషన్ల కోసం చిత్రబృందం ఇటీవల లక్నోలో పర్యటించింది. ఈ కార్యక్రమంలో వరుణ్‌తో పాటు నటి మృణాల్ ఠాకూర్ కూడా పాల్గొన్నారు. తమ అభిమాన హీరోను చూసేందుకు ఫ్యాన్స్ భారీగా తరలివచ్చారు. అయితే, ఓ మహిళా అభిమాని.. తాము 5 గంటల పాటు ఎదురుచూస్తే, వరుణ్ కేవలం 5 నిమిషాల్లోనే వెళ్లిపోయారంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ వీడియో పోస్ట్ చేసి తన నిరాశను వ్యక్తం చేసింది.ఈ పోస్ట్ వైరల్ అవ్వడంతో వరుణ్ ధావన్ వెంటనే స్పందించారు. అదే పోస్ట్‌కు బదులిస్తూ.. "క్షమించండి, నేను మీకు ఆటోగ్రాఫ్ ఇవ్వలేకపోయాను. పోలీసులు మమ్మల్ని కాస్త ముందుగానే అక్కడినుంచి పంపించేశారు" అని వివరణ ఇచ్చారు. దీంతో పాటు, ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో మరో వీడియో పోస్ట్ చేసి లక్నో అభిమానులందరికీ క్షమాపణలు తెలిపారు. భవిష్యత్తులో మరింత మెరుగైన ఏర్పాట్లతో పెద్ద వేదికపై కార్యక్రమం నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. స్టార్ హీరో అయి ఉండి కూడా ఒక సాధారణ అభిమాని పోస్ట్‌కు స్పందించి, క్షమాపణ చెప్పడం పట్ల నెటిజన్లు వరుణ్‌ను అభినందిస్తున్నారు. ఈ చిత్రంలో పూజా హెగ్డే మరో కథానాయికగా నటిస్తోంది.

## చిరుకు కూతురుగా అనస్వర

చిత్రపరిశ్రమలో ఎప్పుడు ఎవరిని అదృష్టం వరిస్తుందో చెప్పడం చాలా కష్టం. కొంతమందికివరుస విజయాలు అందుకున్నా కొన్నిసార్లు ఛాన్స్ లు రావు. మరికొంతమందికి ఒక్క సినిమా చేసినా మెగా ఛాన్స్ వచ్చేస్తోంది. తాజాగా మలయాళ బ్యూటీ అనస్వర రాజన్ రెండో కేటగిరిలో ఉందని చెప్పొచ్చు. చిన్న చిన్న పాత్రలు చేస్తూ కెరీర్ ను ప్రారంభించిన ఈ బ్యూటీ ప్రస్తుతం స్టార్ హీరోయిన్ గా కొనసాగుతోంది.ఛాంపియన్ సినిమాతో అనస్వర తెలుగు ఇండస్ట్రీకి పరిచయమైంది. రోషన్ హీరోగా ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహించిన ఈ సినిమా గతేడాది రిలీజ్ అయ్యి మిక్స్డ్ టాక్ ను అందుకుంది. సినిమా ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయినా అనస్వర న్యాచురల్ యాక్టింగ్ కి తెలుగు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. అమ్మడికి టాలీవుడ్ లో మంచి భవిష్యత్ ఉంటుందని జోస్యం కూడా చెప్పారు. ఇప్పుడు ఆ జోస్యం నిజమైంది. ఈ చిన్నది తన రెండో సినిమానే మెగాస్టార్ చిరంజీవితో చేస్తోంది. మెగాస్టార్ చిరంజీవి- బాబీ కొల్లి కాంబోలో వస్తోన్న చిత్రం మెగా 158. కెవిఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తోన్న ఈ చిత్రం తాజాగా పూజా కార్యక్రమాలను పూర్తిచేసుకుంది. ఈ ప్రారంభోత్సవంలో పవన్ కళ్యాణ్ ముఖ్యఅతిథిగా పాల్గొనడం విశేషం. చిరంజీవిపై చిత్రీకరించిన ప్రారంభ సన్నివేశానికి పవన్ కళ్యాణ్ క్లాప్ కొట్టారు. ఇక ఈ చిత్రంలో అనస్వర ఒక కీలక పాత్రలో నటించబోతోంది. చిరుకు కూతురిగా ఆమె నటిస్తోందని తెలుస్తోంది. మెగాస్టార్ సినిమాలో ఒక చిన్న పాత్ర చేసినా అది ఈ తరం నటీనటులకు అచీవ్ మెంట్ అని చెప్పొచ్చు. ఎన్నోఏళ్లుగా ఇండస్ట్రీలో ఉన్న హీరోయిన్లకు రాని మెగా ఛాన్స్ రెండో సినిమాకే ఈ మలయాళ బ్యూటీకి దక్కడం నిజంగా ఆమె అదృష్టమని నెటిజన్స్ అంటున్నారు. ఏది ఏమైనా అనస్వర నక్కతోక తొక్కింది అని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

-------------------



## బాబీ డియోల్ బందర్ మూవీ




బాలీవుడ్ స్టార్ నటుడు బాబీ డియోల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న యాక్షన్ క్రైమ్ థ్రిల్లర్ బందర్ . 'యానిమల్' సినిమాతో గ్లోబల్ స్థాయిలో తన పవర్‌ఫుల్ నటనతో ఆకట్టుకున్న బాబీ డియోల్, మరోసారి అంతకు మించిన ఇంటెన్స్ రోల్‌లో ఈ చిత్రం ద్వారా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ట్రైలర్ చూస్తుంటే.. బాబీ డియోల్ ఈ సినిమాలో ఓ రాక్ స్టార్‌గా, విలాసవంతమైన జీవితాన్ని గడిపే 'ప్లేబాయ్' పాత్రలో కనిపిస్తున్నాడని తెలుస్తుంది. అయితే, అంతా సాఫీగా సాగిపోతున్న సమయంలో అతను అనుకోకుండా జైలు పాలు కావాల్సి వస్తుంది. అసలు బాబీ జైలుకు ఎందుకు వెళ్లాడు? అతనిపై కేసు పెట్టిన ఆ యువతి ఎవరు? అనే ఆసక్తికర అంశాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందే. ఇక ఈ చిత్రంలో బాబీ డియోల్‌తో పాటు సన్యా మల్హోత్రా, సబా ఆజాద్ మరియు సప్నా పబ్బి కీలక పాత్రల్లో మెరుస్తున్నారు. ఈ సినిమాకు అనురాగ్ కశ్యప్ దర్శకత్వం వహిస్తుండగా.. నిఖిల్ ద్వివేది మరియు అనురాగ్ కశ్యప్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అన్ని హంగులతో, హై వోల్టేజ్ డ్రామాతో రూపొందుతున్న ఈ చిత్రం 2026, జూన్ 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేయనుంది. బాబీ డియోల్ కొత్త మేకోవర్ చూస్తుంటే ఈ సినిమా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచడం ఖాయంగా కనిపిస్తోంది.

## ఉప్పెనను మించిన ట్విస్ట్ ఉంటుంది

రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రానున్న చిత్రం 'పెద్ది'. జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రచారంలో భాగంగా బుచ్చిబాబు, రామ్ చరణ్ కార్ డ్రైవ్ చేస్తూ ఇంటర్వ్యూ నిర్వహించారు. 'మీకు ఇష్టమైన ఎపిసోడ్ ఏది?' అని దర్శకుడు అడగ్గా.. 'దిల్లీ ఎపిసోడ్ చాలా బాగుంటుంది. సినిమాలో నాకు ఇష్టమైన పార్ట్ అది. 'పెద్ది' మొత్తంలో ఎక్కువ మలుపులు ఉండేది ఆ ఎపిసోడ్‌లోనే కదా.. ఉప్పెనలో ట్విస్ట్ కంటే 100రెట్లు ఎక్కువ ఉంటుంది ఆ ఎపిసోడ్ అని చెప్పారు

----





Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com